ఆదివారం
27•10•2019
కరీంనగర్
• వెల. రూ. 8
• సంపుటి 9 • సంచిక 122
• పేజీలు : 14 + 16 + 32 పేజీల ఆదివారం అనుబంధం

# నమస్తే తెలంగాణ

మన రాష్ట్రం • మన పత్రిక

నేడు దీపావళి

PUBLISHED FROM KARIMNAGAR I HYDERABAD I WARANGAL I KHAMMAM I NALGONDA I MAHABUBNAGAR I NIZAMABAD

WWW. NTNEWS.COM
/NTDAILYONLINE





### శుభాకాంక్షలు


పాఠకులకు, ప్రకటనకర్తలకు, ఏజెంట్లకు, శ్రేయోభిలాషులకు దీపావళి పండుగ శుభాకాంక్షలు.

- దీవకొండ దామోదర్‌రావు,
సీఎండీ, నమస్తే తెలంగాణ

### సెలవు

దీపావళి పండుగ సందర్భంగా ఆదివారం (27-10-2019) మా కార్యాలయానికి సెలవు. కావున సోమవారం (28-10-2019) సంచిక వెలువడదు. పునర్దర్శనం మంగళవారం (29-10-2019)

- ఎడిటర్




| చికెన్ ధరలు (వెన్‌కాబ్) (రూ.) | | | |
|---|---|---|---|
| ఫారం ధర | 79.00 | రిటైల్ లైవ్ | 101.00 |
| డ్రెస్‌డ్ | 146.00 | స్కిన్‌లెస్ | 167.00 |

| గుడ్ల ధరలు (వందకు) (రూ.) | | | |
|---|---|---|---|
| హైదరాబాద్ | 389.00 | రంగారెడ్డి | 389.00 |
| మెదక్ | 389.00 | కరీంనగర్ | 392.00 |
| వరంగల్ | 392.00 | చిల్లర ధర | 4.50 |



శనివారం సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్‌లో జరిగిన ప్రజాకృతజ్ఞతసభకు హాజరైన జనం. (ఇన్‌సెట్) ప్రజలనుద్దేశించి మాట్లాడుతున్న ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు

# ప్రతి ఎకరాకు సాగునీరు

## సాగర్ ఆయకట్టులో చివరి ఇంచువరకూ నీళ్లు పారిస్తాం • గోదావరి నీళ్లు సాగర్ ఎడమకాల్వలో పడాలి

## ఏటా రెండు పంటలు పండేలా ప్రణాళిక • నేనే స్వయంగా వస్తా.. రైతులతో మాట్లాడి పరిష్కారంచేస్తా

- లిఫ్టుల నిర్వహణ సర్కారుదే
- ప్రభుత్వంలోకి లిఫ్టుల సిబ్బంది
- హుజూర్‌నగర్ ప్రజాకృతజ్ఞతసభలో ముఖ్యమంత్రి కేసీఆర్
- హైదరాబాద్ నుంచి భారీ కాన్వాయ్
- దారిపొడవునా ఘనస్వాగతం

- హుజూర్‌నగర్‌కు సీఎం వరాలు
- గ్రామానికి రూ.25 లక్షలు
- మండలానికి రూ.30లక్షలు
- రెవెన్యూ డివిజన్‌గా హుజూర్‌నగర్
- హుజూర్‌నగర్‌లో కోర్టుకు కృషి
- గిరిజన గురుకులం ఏర్పాటుకు హామీ

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:**

'తెలంగాణలో ఏ ఇంచైనా.. ఏ మూలైనా నాదే.. ఎక్కడ నీళ్లు రాకపోయినా ఆ దు:ఖం నాదే.. ఆ బాధ నాకుంటది. తెలంగాణ యావత్తు 1.25 కోట్ల ఎకరాలకు నీళ్లు రావాలె. తెలంగాణ పచ్చబడాలె.. ఎవరు ఎన్ని ఇబ్బందులు పెట్టినా మొండి పట్టుదలతో ముందుకు పోతున్న' అని ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు అన్నారు. మూడేండ్లపాటు అహోరాత్రులు కష్టపడి కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తిచేశామని, ఇక నల్లగొండ, ఖమ్మం జిల్లాల్లోని నాగార్జునసాగర్ ఆయకట్టును కాపాడుకోవాలని తెలిపారు. సాగర్ ఎడమకాల్వలోకి గోదావరి నీళ్లు పారినప్పుడే.. సాగునీటి సమస్యకు శాశ్వత

మిగతా 2వ పేజీలో

# ఆర్టీసీ చర్చల్లో ప్రతిష్టంభన


## అర్ధంతరంగా వెళ్లిపోయిన ఆర్టీసీ జేఏసీ నేతలు

- రెండున్నర గంటలపాటు ఎదురుచూసిన అధికారులు
- అన్ని డిమాండ్లపై చర్చ జరుగాలని జేఏసీ మొండిపట్టు
- హైకోర్టు సూచన ప్రకారం చర్చిద్దామన్న అధికారులు
- ఆర్టీసీ విలీనం అంశాన్నే ముందు పెట్టిన నేతలు
- మళ్లీ వస్తామని చెప్పి.. తిరిగి రాలేదన్న అధికారులు

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** ఆర్టీసీ జేఏసీ నేతలతో శనివారం యాజమాన్యం జరిపిన చర్చల్లో ప్రతిష్టంభన నెలకొన్నది. చర్చలకు ఆహ్వానించాలని ఇంతకాలం డిమాండ్‌చేసిన ఆర్టీసీ జేఏసీ నేతలు.. ఆ చర్చలకు వచ్చి అర్ధంతరంగా వెళ్లిపోయారు. హైకోర్టు ఆదేశాల మేరకు 21 డిమాండ్లపై చర్చలకు యాజమాన్యం సిద్ధపడినా.. మొత్తం డిమాండ్లపై చర్చ జరగాల్సిందేనని మొండిపట్టు పట్టారు. చర్చలు ప్రారంభమైన కొద్దినిమిషాల్లోనే విలీనం అంశాన్ని ముందుకు తెచ్చి.. చర్చలు ముందుకు సాగకుండా అడ్డుపడ్డారు. చివరకు తమ సభ్యులతో మాట్లాడి మళ్లీ వస్తామంటూ వెళ్లిపోయిన నేతలు.. తిరిగిరాలేదు. హైకోర్టు సూచన మేరకు కార్మికుల సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం ముందడుగువేసి ఆర్టీసీ సంఘాల ప్రతినిధులను ఆహ్వానించింది. కార్మికుల 21 డిమాండ్లపై ఈడీల కమిటీ రూపొందించిన నివేదికను ఆధారంచేసుకొని జేఏసీ నేతలతో చర్చించాలని నిర్ణయించింది. ఈ మేరకు చర్చలకు రావాల్సిందిగా ఆర్టీసీ యాజమాన్యం జేఏసీ నేతలను ఆహ్వానించింది. శనివారం ఎర్రమంజిల్‌లోని ఈఎన్సీ కార్యాలయంలో

మిగతా 3వ పేజీలో

# హర్యానా సీఎంగా నేడు ఖట్టర్ ప్రమాణం



మనోహర్‌లాల్ ఖట్టర్

- డిప్యూటీ సీఎం పదవి చేపట్టనున్న దుష్యంత్
- కండాను పక్కనబెట్టిన బీజేపీ
- 50-50 'రాసివ్వండి'!
- అధికారం పంచుకోవడంపై బీజేపీకి శివసేన డిమాండ్

5






epaper.ntnews.com




# ఆనందజ్యోతుల దీపావళి కావాలి

**గవర్నర్ తమిళిసై, సీఎం కేసీఆర్ ఆకాంక్ష**

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** రాష్ట్ర ప్రజలకు గవర్నర్ తమిళిసై సౌందర్‌రాజన్, ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. దీపావళి పండుగను ప్రజలు సుఖసంతోషాలతో జరుపుకోవాలని గవర్నర్ కోరారు. ఈ దీపావళి ప్రజలకు ఆనందాన్ని, ఆరోగ్యాన్ని ప్రసాదించాలని సీఎం కేసీఆర్ పేర్కొన్నారు. ప్రజలు సుఖశాంతులతో వర్ధిల్లి అభివృద్ధి బాటలో నడవాలని, దీపావళి పర్వదినం ప్రజల జీవితాల్లో కొత్త వెలుగులను ప్రసరించాలని ఆకాంక్షించారు. చీకటిని పారదోలి వెలుగులనిచ్చే దీపావళి పర్వదినం సందర్భంగా ప్రజల జీవితాల్లో కొత్త వెలుగులు నిండాలని ఆర్థికశాఖ మంత్రి హరీశ్‌రావు ఆకాంక్షించారు. ప్రజలంతా దీపావళి వేడుకలను సంతోషంగా జరుపుకోవాలని, ప్రజల జీవితాల్లో కొత్త వెలుగులు నిండాలని వ్యవసాయశాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి ఆకాంక్షించారు.

### నేడు గవర్నర్ దర్బార్

దీపావళి పండుగ సందర్భంగా రాజ్‌భవన్ దర్బార్‌హాల్‌లో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఆదివారం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పురప్రముఖులు, సాధారణ ప్రజలను గవర్నర్ కలుసుకొంటారని రాజ్‌భవన్ అధికారులు తెలిపారు.





పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ కోలేటి దామోదర్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని క్యాంపు కార్యాలయంలో ఐటీశాఖ మంత్రి కేటీఆర్‌ను కలిసి హుజూర్‌నగర్‌లో టీఆర్‌ఎస్ ఘనవిజయం సాధించినందుకు అభినందనలు తెలిపి జ్ఞాపికను అందజేస్తున్న మహేశ్ కో-ఆపరేటివ్ బ్యాంక్ పాలకమండలి





శనివారం సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ ప్రజాకృతజ్ఞతసభకు అశేషంగా తరలివచ్చిన ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తున్న ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు



హుజూర్‌నగర్‌లో ప్రజాకృతజ్ఞతసభ వేదికపై నుంచి ప్రజలకు అభివాదం చేస్తున్న సీఎం కే చంద్రశేఖర్‌రావు

# ప్రతి ఎకరాకు సాగునీరు

మొదటిపేజీ తరువాయి...

పరిష్కారం లభిస్తుందని, ఇందుకోసం ప్రణాళిక తయారుచేస్తున్నామని వెల్లడించారు. 'ఆశలు కోల్పోయి, అన్నిరకాల ఆగమైపోయి, అనేక ఇబ్బందుల పాలై, వలసలు, కరెంటు షాకులు, భరించలేని కరెంటు బిల్లులు రైతులు కూడా ఆత్మహత్యల పాలైనరు. అనేకరకమైన ఇబ్బందులు పడినం. ఆ సమయంలో గుండె దిటవు చేసుకొని.. పదిమందిమి ఉద్యమాన్ని ప్రారంభించినం. మీ మంత్రి జగదీశ్‌రెడ్డి కూడా ఉద్యమ ప్రారంభంలో ఉన్న మిత్రుల్లో ఒకరు. అనేక అవమానాలు, ఛీత్కారాలు, నిందలు భరిస్తూ.. పక్షుల్లాగ తెలంగాణ అంతా తిరిగి, జాగృతం చేసి చివరకు తెలంగాణ సాధించినం. సాధించిన తెలంగాణను మీరు మా చేతుల్లో పెడితే.. కడుపు, నోరు కట్టుకొని అవినీతిరహితంగా కచ్చితంగా కొన్ని లక్ష్యాలు పెట్టుకొని పనిచేస్తున్నం' అని సీఎం చెప్పారు. టీఆర్‌ఎస్ అభ్యర్థి సైదిరెడ్డి భారీ మెజార్టీతో గెలుపొందిన సందర్భంగా శనివారం హుజూర్‌నగర్‌లో ఏర్పాటుచేసిన ప్రజాకృతజ్ఞత సభకు సీఎం హాజరయ్యారు. హైదరాబాద్ నుంచి భారీ కాన్వాయ్‌తో హుజూర్‌నగర్ బయలుదేరిన సీఎంకు దారిపొడవునా టీఆర్‌ఎస్ శ్రేణులు, అభిమానులు ఘనస్వాగతం పలికారు. జాతీయ రహదారిపై చిట్యాల, నార్కట్‌పల్లి, సూర్యాపేట, కోదాడ, మునగాల వద్ద పూల వర్షం కురిపించారు. మార్గమధ్యంలో సూర్యాపేట జిల్లా దురాజ్‌పల్లి మీదుగా 50 వ కిలోమీటర్ దగ్గర కాళేశ్వరం జలాలు పారుతున్న కాల్వ దగ్గర ఆగి పూలు చల్లి పూజలుచేశారు. చివ్వెంల వద్ద డబుల్ బెడ్‌రూం ఇండ్ల నిర్మాణాన్ని పరిశీలించారు. అనంతరం హుజూర్‌నగర్ సభాస్థలికి చేరుకొని అశేష జనసందోహానికి అభివాదం చేశారు. సైదిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. 'గతంలో కోదాడ నుంచి హాలియా వరకు పాదయాత్ర చేసిన. ఇదే హుజూర్‌నగర్‌లో ప్రభాకర్‌రెడ్డి ఇంట్లో బసచేసిన. ఇదే పట్టణంగుండా పాదయాత్రచేసినపుడు ఇక్కడి బాధలు చూసిన. కృష్ణానదిపై ఎగువన మహారాష్ట్ర, కర్ణాటక ఎక్కువ ప్రాజెక్టులు కట్టినందున చాలా సంవత్సరాలుగా రావాల్సినంత నీళ్లు రావడంలేదు. ఈ ఏడాది దేవుడు కరుణించి కడుపునిండా వస్తున్నప్పటికీ.. దీనికి శాశ్వత పరిష్కారం కావాలి' అన్నారు. సీతారామ ప్రాజెక్టు ద్వారా ఖమ్మం జిల్లా ఆయకట్టు బాధలు తొలిగిపోతాయని, నల్లగొండ జిల్లాలోని ఆయకట్టు బాధలు శాశ్వతంగా పోవాలంటే గోదావరి నీళ్లు సాగర్ ఎడమకాల్వలో పడాలన్నారు. కృష్ణా నీళ్లకోసం ఎదురుచూడకుండా రెండుపంటలు ప్రతి ఏడాది పండేలా ప్రణాళిక తయారుచేస్తున్నామని పేర్కొన్నారు. దేవాదుల, పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పూర్తయితే తెలంగాణ మొత్తం సస్యశ్యామలమవుతుందని సీఎం చెప్పారు.

### ప్రతి ఇంచు కూడా నీళ్లు పారాలి

సూర్యాపేట, కోదాడ నడిగూడెం, తుంగతుర్తిలో ఈరోజు కాళేశ్వరం నీళ్లు రావడానికి కారణం మూడేండ్లుగా అహోరాత్రులు పనిచేసి కాళేశ్వరం ప్రారంభించుకోవటమేనని సీఎం కేసీఆర్ పేర్కొన్నారు. 'ఇప్పుడు నేను కొంత ఫ్రీ అయిన. ఇంగ కేసీఆర్ దెబ్బ నాగార్జునసాగర్ ఆయకట్టు మీద పడుతుందని మీ బిడ్డగా హామీ ఇస్తున్న' అని అన్నారు. స్థానిక ఎమ్మెల్యేలను తీసుకొని రాబోయే పదిహేను రోజుల్లో కోదాడ, హుజూర్‌నగర్ నుంచి సాగర్ వరకు పర్యటించి రైతులతో మాట్లాడి నీటి సమస్యను పరిష్కరిస్తానని చెప్పారు. ముందుగా హెలికాప్టర్ ద్వారా నల్లగొండ జిల్లా ఎమ్మెల్యేలు, ఇంజినీరింగ్ నిపుణులతో కలిసి మంత్రి జగదీశ్‌రెడ్డి మొత్తంతిరిగి ఐడియాకు రావాలని, ఆ తర్వాత తానువచ్చి ఎక్కడ ఏ లిఫ్ట్ కావాలో తెలుసుకొని మంజూరుచేస్తానన్నారు. త్వరలోనే కాల్వలైనింగ్, మరమ్మతులను పూర్తి చేస్తామని చెప్పారు. 'ఇంచుకూడా వదలకుండా ప్రతి ఎకరం పారేలాచేద్దాం. ఎట్ల పారదో చూద్దాం. అవసరమైతే కుర్చీవేసుకొని కూర్చొని పనిచేయిస్తా' అని సీఎం తెలిపారు.



శనివారం హుజూర్‌నగర్‌లో ప్రజాకృతజ్ఞతసభ వేదికపై సీఎం కేసీఆర్, మండలి వైస్ చైర్మన్ విద్యాసాగర్, మంత్రులు జగదీశ్‌రెడ్డి, మహమూద్‌అలీ, సత్యవతి రాథోడ్, మల్లారెడ్డి, ఎంపీలు సంతోష్‌కుమార్, మాలోతు కవిత, బండా ప్రకాశ్, బడుగుల లింగయ్యయాదవ్, ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్, తేరా చిన్నపురెడ్డి, శేరి సుభాష్‌రెడ్డి, ఎమ్మెల్యేలు సైదిరెడ్డి, కంచర్ల, గాదరి , బొల్లం, శంకర్‌నాయక్, హరిప్రియ, భేతి, నన్నపునేని నరేందర్ తదితరులు



సభావేదిక వద్ద సీఎం కేసీఆర్‌కు స్వాగతం పలుకుతున్న ఎమ్మెల్యే సైదిరెడ్డి

### లిఫ్టుల నిర్వహణ ఇక సర్కారుదే

సమైక్య పాలనలో ఎడమకాల్వ మీద లిఫ్టుల నిర్వహణ, కరంట్ బిల్లులు అన్నీ రైతుల నెత్తిన వేశారని, 2001లో గులాబీ జెండా ఎగిరిన తర్వాతతే అప్పటి సమైక్యపాలకులు కుడికాల్వ మాదిరిగానే ఎడమకాల్వ కింద కరంట్ బిల్లులు చెల్లిస్తున్నారని సీఎం గుర్తుచేశారు. కొంత ఉపశమనం లభించినా, లిఫ్టుల నిర్వహణ బాధ్యత ఇంకా రైతులమీదనే ఉన్నదన్నారు. 'అందుకే ఇకపై లిఫ్టులన్నింటినీ రైతుల మీద ఎలాంటి భారంలేకుండా ప్రభుత్వమే ఆధీనంలోకి తీసుకుంటది. సిబ్బందిని కూడా ప్రభుత్వంలో కలుపుకొని జీతభత్యాలిస్తది. రాష్ట్రంలోని 500-600 లిఫ్టులకు ఇదే ఉపశమనం వస్తది. రైతులు సంతోషంగా ఉంటరు. తెలంగాణ ప్రజలందరికీ ఈ సభ ద్వారా ఈ శుభవార్తను తెలియజేస్తున్న' అని సీఎం తెలిపారు.

### హుజూర్‌నగర్‌కు వరాలు

హుజూర్‌నగర్‌లోని ఏడు మండలాలు, 134 గ్రామపంచాయతీల ప్రజలు టీఆర్‌ఎస్‌కు అందించిన ప్రేమకు, విజయానికి ప్రతిఫలం రావాలన్న సీఎం కేసీఆర్.. ప్రతి గ్రామపంచాయతీకి రూ.25 లక్షలు, మండల కేంద్రానికి రూ.30 లక్షల చొప్పున మంజూరుచేస్తున్నట్లు ప్రకటించారు. హుజూర్‌నగర్ పట్టణాభివృద్ధికి సీఎం నిధుల నుంచి రూ.25 కోట్లు మంజూరు చేస్తున్నానని తెలిపారు. నియోజకవర్గంలోని నేరేడుచర్ల అభివృద్ధికి మరో రూ.15కోట్లు ఇస్తున్నట్లు వెల్లడించారు. ఉవ్వెత్తున ఉత్సాహపరిచే ఫలితాన్ని ఇచ్చినందుకు దానికి సరిసమానంగా హుజూర్‌నగర్ అద్భుతమైన, నిజమైన హుజూర్ అనే పరిస్థితి రావాలన్నారు. ఇక్కడి గిరిజన బిడ్డలకోసం రెసిడెన్షియల్ స్కూల్ మంజూరు చేస్తున్నట్లు చెప్పారు. బంజారాభవన్‌ను కూడా నిర్మిస్తామన్నారు. హుజూర్‌నగర్, మిర్యాలగూడ, నాగార్జునసాగర్‌తోపాటు అన్ని జిల్లాల్లో మంత్రివర్గంతోసహా తానే స్వయంగా వచ్చి.. ప్రజాదర్బారులు పెట్టి పోడుభూముల సమస్య పరిష్కరిస్తామని చెప్పారు. హుజూర్‌నగర్‌ను రెవెన్యూ డివిజన్‌గా చేస్తున్నట్లు ప్రకటించారు. చాలా సిమెంట్ ఫ్యాక్టరీలున్న నేపథ్యంలో, కేంద్రంతో మాట్లాడి ఈఎస్‌ఐ దవాఖాన మంజూరుచేయిస్తామని చెప్పారు. పాలిటెక్నిక్ కళాశాలను ఏర్పాటుచేస్తామని తెలిపారు. మేళ్లచెరువువంటి ప్రాంతాలను కలిపి ఇక్కడే కోర్టును ఏర్పాటుచేసేందుకు హైకోర్టు చీఫ్ జస్టిస్‌తో మాట్లాడుతానని తెలిపారు. వీలైనంత త్వరలో ఎక్కువమొత్తంలో డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను మంజూరుచేస్తామన్నారు. పాత నల్లగొండ జిల్లాలో ఇరిగేషన్ సమస్య పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారిస్తానని హామీ ఇచ్చారు.

### జగదీశ్‌రెడ్డిపై దుర్మార్గపు ప్రచారం

క్యాబినెట్‌మంత్రి అయిన జగదీశ్‌రెడ్డిని పట్టుకుని మూడు ఫీట్లు లేరని కొందరు దుర్మార్గపూరితమైన మాటలు మాట్లాడుతున్నారని సీఎం ఆగ్రహం వ్యక్తంచేశారు. దేవుని దయ, దేవుడిచ్చిన హైట్ ఉన్నాడని.. జగదీశ్‌రెడ్డి ఏడు ఫీట్లు హైట్ ఉన్నాడని తామెప్పుడూ చెప్పలేదని అన్నారు. ఇక్కడ ఏడు ఫీట్లున్న మాజీ మంత్రులు చేసిన ఘోరం చెప్తే తెల్లారేదాక నవ్వి నవ్వి చావాలన్నారు. 'ఇయ్యాల మూడు ఫీట్లున్న మంత్రి 300 కిలోమీటర్ల నుంచి కాళేశ్వరం నీళ్లు తెచ్చి పెన్‌పహాడ్, తుంగతుర్తి, నడిగూడెం, కోదాడ వరకూ భూములను పునీతం చేస్తున్నాడు. రూ.30 వేల కోట్లతో యాదాద్రి అల్ట్రా మెగాపవర్ ప్లాంటును ఈ జిల్లాకు తెచ్చినాడు' అని ప్రశంసించారు. యాదాద్రి ప్లాంటు పూర్తయితే ఉమ్మడి నల్లగొండ జిల్లా ఆర్థిక ముఖచిత్రమే మారుతుందని అన్నారు.

### సైదిరెడ్డి హుషారుగున్నడు

'సైదిరెడ్డి బాగా హుషారుగ ఉన్నడు. మంచి హుషారనుకున్నగానీ ఇంత హుషారనుకోలేదు. ఇప్పుడు నేను చెప్పినవన్నీ నేను చెప్పలె. సైదిరెడ్డి చెప్పిచ్చిండు. ఏం కావాలంటే ఇవన్నీ కావాలి సార్ అంటే దాదాపు వందకోట్ల రూపాయలు మంజూరుచేసిన. అవి తీసుకున్నడు. ఇప్పుడు మళ్లీ కొత్త దుకాణం పెట్టిండు. హుజూర్‌నగర్ రింగురోడ్డుతోపాటు ట్యాంక్‌బండ్‌లాగ మా చెరువుకట్ట బాగుపడాలని కోరుతున్నడు. ఈ రెండింటినీ కూడా మంజూరుచేసి వెంటనే పనులు చేయిస్తనని హామీఇస్తున్న. సైదిరెడ్డి మంచి యువకుడు, మంచి ఎమ్మెల్యే కావడం మీ అదృష్టం. సైదిరెడ్డిని 45 వేల మెజార్టీ ఇచ్చి గెలిపించినరు. కానీ దుర్మార్గులు వచ్చి ఆయనది గుంటూరు జిల్లా అని చెప్పినరు. నిజమేనా? కాదు కదా. అందుకే మీరు కర్రు కాల్చి వాత పెట్టినరు' అని సీఎం కేసీఆర్ అన్నారు.

### చిన్న చిన్న లిఫ్టులతో సమస్యలు

నిజాం కాలంలో మనకోసం తలపెట్టిన ప్రాజెక్టు నందికొండ అని.. ప్రస్తుతం మనం పిలిచే నాగార్జునసాగర్ ఒరిజినల్ కాదని సీఎం తెలిపారు. మనకు ముందుగా 180 టీఎంసీలు ఇచ్చే లక్ష్యంతో ప్రాజెక్టు ప్రారంభమైనా.. తర్వాత రకరకాలుగా మారి 105 టీఎంసీలకు కోతపెట్టారని.. చివరకు ఆ మేర నీళ్లు కూడా ఎన్నడూ రాలేదన్నారు. నల్లగొండ జిల్లాలో ఐదు లక్షల ఎకరాలకు నీరు పారాల్సి ఉన్నా.. ఏరోజూ 3.75 లక్షల ఎకరాలకు కూడా పారలేదన్నారు. 'రాజవరం, ముది మాణిక్యం, వజీరాబాద్, జాన్‌పహాడ్.. ఇలా అనేక మేజర్‌లున్నాయి. వీటికింద ఇంకా డిస్ట్రిబ్యూటరీ మేజర్‌లున్నాయి. వాటికింద లిఫ్టులు పెట్టారు. అందులో కొన్నే పనిచేస్తున్నాయి. సమగ్ర విధానం పాటించకపోవడం, చిన్నచిన్న లిఫ్టులు పెట్టడం వల్లే ఈ సమస్యలు' అని చెప్పారు. వాటి మెయింటనెన్స్ లేకపోవడం, ఆ భారం రైతులపై వేయడంవల్ల సమస్యలు వస్తున్నాయని చెప్పారు. మిర్యాలగూడ ఎమ్మెల్యే హైదరాబాద్ వచ్చినప్పుడు తాను కనిపిస్తే చాలు.. దున్నలపోతులగండి లిఫ్టు, బొట్టలపాలెం వాడపల్లి స్కీము, తుంగపాడు బంధం ఏమైంది? కేశవాపురం లిఫ్టు ఏమైందని ప్రశ్నిస్తారని చెప్పారు. ఈ మూడు కలిస్తే వజీరాబాద్ మేజర్‌లో ఉండే టెయిల్‌ఎండ్‌లో 14వేల ఎకరాలకు నీరు వస్తుందని.. కొత్తగూడ ద్వారా 11 వేల ఎకరాలకు వస్తాయని మిర్యాలగూడ ఎమ్మెల్యే చెప్తుంటారని పేర్కొన్నారు. హుజూర్‌నగర్ మీదుగా పోయే లింగగిరి మేజర్ మీద, హాలియాలోని పేరూరు కాల్వమీద పేదవాళ్లు ఇండ్లు కట్టుకున్నారని, ఇటువంటి సమస్యల నివారణకు ప్రత్యేక నిధులు మంజూరుచేస్తామని చెప్పారు.

### 'కేసీఆర్ రైట్, కేసీఆర్ గోహెడ్'

ఇప్పుడు రాష్ట్రంలో కరంట్ బాధలు పోయాయని, మిషన్‌భగీరథ ద్వారా 56 లక్షల ఇండ్లకు నీళ్లిచ్చే కార్యక్రమం చిట్టచివరకు వచ్చిందని సీఎం కేసీఆర్ తెలిపారు. రైతుబంధు, రైతుబీమా, కల్యాణలక్ష్మి, కేసీఆర్ కిట్, గురుకుల పాఠశాలలు వంటి అనేక కార్యక్రమాలు దేశానికే ఆదర్శంగా మారాయన్నారు. 'మీ అందరి దీవెన ఇదేవిధంగా ఉంటే ఎవరు ఎన్ని నిందలు పెట్టినా భయపడకుండా మీ సేవలో ముందుకు పోతాం. మరోసారి వచ్చినపుడు జాన్‌పాడ్ దర్గా, మట్టపల్లి నర్సింహస్వామి ఆలయాల్ని దర్శించుకుంటా. వాటినీ అభివృద్ధి చేయాల్సిన అవసరమున్నది. కులాలు, మతాలు లేకుండా అందరినీ సమానంగా గౌరవిస్తూ ముందుకు తీసుకుపోతున్న ఈ రాష్ర్టాన్ని చూసి కొందరు అవాకులు, చెవాకులు పేలుతున్నరు. కొన్ని అవాంఛనీయ ప్రకటనలు చేస్తున్నరు. ఓర్వలేక అసంబద్ధ ప్రేలాపనలు చేస్తున్నరు. వారందరికీ దీటైన సమాధానం చెప్పి అద్భుతమైన మెజార్టీతో అభ్యర్థి సైదిరెడ్డికి విజయాన్ని చేకూర్చి.. 'కేసీఆర్ రైట్, కేసీఆర్ గోహెడ్' అని చెప్పి తెలంగాణకు హుజూరునగర్ నుంచి మీరేదైతే సందేశాన్ని ఇచ్చినారో దాన్ని తు.చ. తప్పకుండా పాటిస్తామని, రాష్ట్ర ప్రజల సేవలో తరిస్తామని హామీ ఇస్తున్నా' అని చెప్పారు. ఈ సభలో మంత్రులు మహమూద్ అలీ, సత్యవతి రాథోడ్, సీహెచ్ మల్లారెడ్డి, ఎంపీ మాలోతు కవిత, రాజ్యసభ సభ్యులు సంతోష్‌కుమార్, బండా ప్రకాశ్, బడుగుల లింగయ్యయాదవ్, మండలి చీఫ్ విప్ బోడకుంటి వెంకటేశ్వర్లు, విప్ కర్నె ప్రభాకర్, ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధి వేణుగోపాలాచారి, ఎమ్మెల్యేలు నల్లమోతు భాస్కర్‌రావు, చిరుమర్తి లింగయ్య, నోముల నర్సింహయ్య, బొల్లం మల్లయ్యయాదవ్, గాదరి కిశోర్, కంచర్ల భూపాల్‌రెడ్డి, నన్నపనేని నరేందర్, హరిప్రియ, పైలా శేఖర్‌రెడ్డి, రవీంద్రకుమార్, మాజీ ఎమ్మెల్యేలు వేనేపల్లి చందర్‌రావు, తిప్పన విజయసింహారెడ్డి, టీఆర్‌ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు తక్కళ్లపల్లి రవీందర్‌రావు, తాతా మధుసూదన్, సోమ భరత్, రాష్ట్ర కార్యదర్శి వై వెంకటేశ్వర్లు, మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ అక్బర్ హుస్సేన్, జనగామ, ములుగు జెడ్పీ చైర్మన్లు పాగా సంపత్‌రెడ్డి, కుసుమ జగదీశ్ తదితరులు పాల్గొన్నారు.

### కిక్కిరిసిన సభా ప్రాంగణం

**నల్లగొండ ప్రధాన ప్రతినిధి, నమస్తే తెలంగాణ:** జనంతో హుజూర్‌నగర్ పట్టణం కిక్కిరిసిపోయింది. ప్రజా కృతజ్ఞతసభకు ముందు భారీ వర్షం కురిసి.. సభా ప్రాంగణం బురదమయంగా మారినా.. జనం వెరువలేదు. ముఖ్యమంత్రి కేసీఆర్ వస్తున్న సభకు తండోపతండాలుగా తరలివచ్చారు. సీఎం ప్రసంగంతో సభికుల్లో ఉత్సాహం రెట్టింపయింది. ఇప్పటికే ఘన విజయంతో సంబురాలు జరుగుతుండగా.. కేసీఆర్ సభతో టీఆర్‌ఎస్ శ్రేణుల్లో జోష్ మరింత పెరిగింది.


### ముహూర్తం

సూర్యోదయం: 6.13 గంటలకు

సూర్యాస్తమయం: 5.43 గంటలకు

వికారినామ సంవత్సరం, దక్షిణాయనం, శరదృతువు, ఆశ్వయుజమాసం, కృష్ణపక్షం, చతుర్దశి మధ్యాహ్నం 12.22 వరకు, తదుపరి అమావాస్య, నక్షత్రం: చిత్త తె.జా 3.16 వరకు. అమృతఘడియలు: రాత్రి 9.32 నుంచి 10.58 వరకు, రాహుకాలం: సాయంత్రం 4.17 నుంచి 5.43 వరకు, దుర్ముహూర్తం: సాయంత్రం 4.11 నుంచి 4.57 వరకు, వర్జ్యం: మధ్యాహ్నం 12.57 నుంచి 2.23 వరకు.

### లోకం పోకడ




# కాళేశ్వరం నీళ్లుచూసిన సీఎం కండ్లలో మెరుపు

**మీడియాకు వివరించిన మంత్రి జగదీశ్‌రెడ్డి**

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ, సూర్యాపేట టౌన్/చివ్వెంల:** కన్నబిడ్డను తొలిసారి చూసిన తల్లి ఎంతగా పరవశం పొందుతుందో.. 300 కిలోమీటర్లు దాటి వచ్చిన కాళేశ్వరం జలాలను చూసిన సీఎం కేసీఆర్ కండ్లలో అంతటి ఆనందం కనిపించిందని విద్యుత్‌శాఖ మంత్రి జీ జగదీశ్‌రెడ్డి మీడియాకు చెప్పారు. హుజూర్‌నగర్ సభకు హాజరయ్యేందుకు హైదరాబాద్-విజయవాడ జాతీయరహదారిపై వస్తున్న ముఖ్యమంత్రి కారులోనే జగదీశ్‌రెడ్డి కూడా ప్రయాణించారు. మార్గమధ్యంలో పెన్‌పహాడ్ మండలానికి పరుగులు పెడుతున్న నీటిని సీఎం కేసీఆర్‌కు చూపించిన మంత్రి.. 'అన్నా.. ఇవి కాళేశ్వరం నీళ్లు' అని చెప్పారు. చెప్పిందే తడవుగా అక్కడికక్కడే ఆగి కారు దిగిన కేసీఆర్.. పెన్‌పహాడ్ మండలానికి తరలివెళుతున్న నీటిని పరిశీలించారు. 300 కిలోమీటర్ల దూరం నుంచి సూర్యాపేట జిల్లా చివరి అంచువరకు పరుగులు పెడుతున్న గోదావరి జలాల్లో పూలు చల్లి.. పూజలు నిర్వహించారు. అక్కడ ఉన్న రైతులతో ముఖ్యమంత్రి ఫొటోలు దిగి.. తన ఆనందాన్ని వారితో పంచుకున్నారు. తమ జీవితంలో మొట్టమొదటిసారి నదీజలాలను చూస్తున్నామని, ఇదంతా సీఎం కృషి ఫలితమేనని రైతులు జేజేలు పలికారు. తమకు మూడు నెలలపాటు నీళ్లు వదలాలని రైతులు అభ్యర్థించగా.. 'మూడు నెలలు కాదు.. వద్దు అనేదాకా నీళ్లిస్తాం' అంటూ హామీ ఇచ్చారని జగదీశ్‌రెడ్డి తెలిపారు. కాళేశ్వరం జలాలు ఇంతదూరం తరలివచ్చిన అపురూప ఘట్టంపై ముఖ్యమంత్రి కేసీఆర్ పొందిన అనుభూతిని వర్ణిస్తూ.. ఇంజినీర్ అవతారమెత్తి నాలుగేండ్లు శ్రమపడిన కేసీఆర్ కండ్లలో ఇక్కడి నీరు చూశాక అనిర్వచనీయమైన ప్రస్ఫుటమైందన్నారు. జన్మనిచ్చిన బిడ్డను మొదటిసారి చూసుకున్న తల్లి పరవశించి పోయినట్లుగా.. నీటితో సస్యశ్యామలమైన పంటపొలాలను చూసి తరించిపోయే రైతన్న మాదిరిగా.. కాళేశ్వరం నీళ్లు పెన్‌పహాడ్‌కు పరుగులు పెడుతుంటే కేసీఆర్ కండ్లలో అంతకుమించి ఆనందం ఓ మెరుపు (స్పార్క్)లాగా కనిపించిందని జగదీశ్‌రెడ్డి వివరించారు. ఇదిలా ఉంటే.. మార్గమధ్యంలో చివ్వెంల మండలం గుంపుల తిరుమలగిరి వద్ద నిర్మించిన డబుల్ బెడ్‌రూం ఇండ్లను సీఎం పరిశీలించారు.



సూర్యాపేట జిల్లా చివ్వెంల మండలం వల్లభాపురంలోని ఎస్సారెస్పీ కాల్వలో గోదావరి జలాలను పరిశీలిస్తున్న సీఎం కేసీఆర్. చిత్రంలో మంత్రి జగదీశ్‌రెడ్డి, ఎంపీ సంతోష్‌కుమార్ తదితరులు



చివ్వెంల మండలం గుంపుల తిరుమలగిరిలో డబుల్ బెడ్‌రూం ఇండ్లను పరిశీలించి ప్రజలకు అభివాదం చేస్తున్న సీఎం కేసీఆర్. చిత్రంలో మంత్రి జగదీశ్‌రెడ్డి తదితరులు

### అభివృద్ధి ఘనత సీఎం కేసీఆర్‌దే: మంత్రి జగదీశ్‌రెడ్డి



**హుజూర్‌నగర్, నమస్తే తెలంగాణ:** ఉమ్మడి నల్లగొండ జిల్లాలో గత ప్రభుత్వాలు 60 ఏండ్లలో చేయలేని అభివృద్ధిని తెలంగాణ సర్కారు ఐదేండ్లలో చేసిందని విద్యుత్‌శాఖ మంత్రి జీ జగదీశ్‌రెడ్డి అన్నారు. జిల్లా వెనుకబాటును గుర్తించిన సీఎం కేసీఆర్ నాలుగున్నరేండ్లలో రూ.50 వేల కోట్లను కేటాయించి అభివృద్ధి చేశారని చెప్పారు. రెవెన్యూ ప్రక్షాళన విషయంలో సీఎం కేసీఆర్ తీసుకున్న నిర్ణయం సరైనదేనని హుజూర్‌నగర్ ప్రజలు టీఆర్‌ఎస్‌ను గెలిపించి నిరూపించారని పేర్కొన్నారు.

### ఇది చరిత్రాత్మకమైన తీర్పు: ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి



**హుజూర్‌నగర్, నమస్తే తెలంగాణ:** ఉప ఎన్నికల్లో టీఆర్‌ఎస్ అభ్యర్థి సైదిరెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించి ప్రజలు చరిత్రాత్మకమైన తీర్పునిచ్చారని హుజూర్‌నగర్ ఉప ఎన్నిక ఇంచార్జి, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. ఎన్నికల్లో టీఆర్‌ఎస్ రాష్ట్ర, జిల్లా నాయకులు ప్రణాళికబద్ధంగా పనిచేశారని, వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి గత మూడు శాసనసభ ఎన్నికల్లో వచ్చిన మెజారిటీని.. ఒక్క ఉప ఎన్నికలోనే సైదిరెడ్డికి ప్రజలు ఇచ్చారని సంతోషం వ్యక్తంచేశారు.

### ప్రజలకు రుణపడి ఉంటా: ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి



**హుజూర్‌నగర్, నమస్తే తెలంగాణ:** ప్రతిపక్షాల మాయమాటలు నమ్మకుండా తనను ఎమ్మెల్యేగా గెలిపించి సేవచేసేందుకు అవకాశం కల్పించిన హుజూర్‌నగర్ ప్రజలకు రుణపడి ఉంటానని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలన్నీ సీఎం కేసీఆర్, మంత్రి జగదీశ్‌రెడ్డి సహకారంతో నెరవేర్చుతానని చెప్పారు. నియోజకవర్గంలోని ప్రజలకు ఏ సమస్యలు వచ్చినా వాటిని పరిష్కరించి అండగా ఉంటానని హామీ ఇచ్చారు.



స్పీకర్ పోచారంను కలిసిన అరుణాచల్‌ప్రదేశ్ అసెంబ్లీ ఎస్టిమేట్స్ కమిటీ చైర్మన్ లైసమ్ సిమాయి, సభ్యులు. చిత్రంలో అసెంబ్లీ కార్యదర్శి నరసింహాచార్యులు ఉన్నారు.

## స్పీకర్ పోచారంతో అరుణాచల్‌ప్రదేశ్ బృందం భేటీ

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** అరుణాచల్‌ప్రదేశ్ అసెంబ్లీ అంచనాల కమిటీ శనివారం తెలంగాణ అసెంబ్లీని సందర్శించింది. కమిటీ చైర్మన్ లైసమ్ సిమాయి సహా నలుగురు సభ్యుల బృందం హైదరాబాద్‌కు వచ్చిన సందర్భంగా అసెంబ్లీ స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డితో భేటీ అయింది. అసెంబ్లీ సమావేశాలు జరిగిన తీరు, సీఎం కేసీఆర్ నాయకత్వంలో చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల గురించి బృందానికి పోచారం వివరించారు. అసెంబ్లీలో ప్రతి పద్దుపై చర్చ జరిగిందని తెలిపారు. ఈ సమావేశంలో అసెంబ్లీ కార్యదర్శి డాక్టర్ వీ నరసింహాచార్యులు పాల్గొన్నారు.



మంత్రి కేటీఆర్ చేస్తున్న సేవా కార్యక్రమాలతో స్ఫూర్తిపొంది సీఎం సహాయనిధికి రూ. 25 లక్షల విరాళం చెక్కును అందజేస్తున్న గగన్‌దీప్‌సింగ్ కోహ్లీ

## మంత్రి కేటీఆర్‌తో వక్ఫ్‌బోర్డు చైర్మన్ సలీం భేటీ

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కే తారక రామారావుతో వక్ఫ్ బోర్డు చైర్మన్ మహ్మద్ సలీం శనివారం ప్రగతి భవన్‌లో భేటీ అయ్యారు. వక్ఫ్‌బోర్డు చైర్మన్‌గా కొనసాగేందుకు హైకోర్టు అనుమతిచ్చిన సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిశారు. వక్ఫ్‌బోర్డులో ల్యాండ్ మాఫియా జరుగుతున్నదని పేర్కొంటూ దురుద్దేశపూర్వకంగా తనపై కేసు వేశారని కేటీఆర్‌కు వివరించారు. వక్ఫ్‌బోర్డు చైర్మన్‌గా హైకోర్టు అనుమతిచ్చిన సందర్భంగా సలీంకు కేటీఆర్ శుభాకాంక్షలు తెలిపారు.



శనివారం ప్రగతిభవన్‌లో మంత్రి కేటీఆర్‌ను కలిసిన వక్ఫ్‌బోర్డు చైర్మన్ సలీం






# ఆర్టీసీ జేఏసీ నేతలది తలోదారి!

- యూనియన్ల మధ్య మనస్పర్థలు
- సమ్మె ఎలా ముగించాలన్నదానిపై అయోమయం
- పునరాలోచనలో కార్మికులు
- నాయకులపై పెరుగుతున్న ఒత్తిడి

**హైదరాబాద్ సిటీబ్యూరో, నమస్తే తెలంగాణ:** సమ్మెకు పిలుపునిచ్చిన ఆర్టీసీ యూనియన్లు రోజులు గడుస్తున్నకొద్దీ తలోదారి పడుతున్నాయి. ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటున్నారు. మనస్పర్థలు బహిర్గతమైతే కార్మికులు అసహ్యించుకుంటారనే ఉద్దేశంతో ఆవేదనను వెళ్లగక్కడం లేదు. సమ్మె 22 రోజులకు చేరుకున్నప్పటికీ ప్రజల నుంచి పెద్దగా స్పందన రాకపోవడం పునరాలోచనలో పడుతున్నారు. యూనియన్ నేతలపై కార్మికులు గుర్రుగా ఉన్నారు. ఈ విషయాన్ని గుర్తించిన జేఏసీ నేతలు సమ్మె విషయంలో వెనక్కి తగ్గాలని నిర్ణయించుకున్నట్టు తెలుస్తున్నది. ముఖ్యంగా ప్రధాన యూనియన్లుగా ఉన్న టీఎంయూ, ఈయూకు పెద్ద తలనొప్పి వచ్చిపడింది. అయితే సమ్మెకు ముందే కార్మిక సంఘాల్లో చీలిక ఏర్పడింది. మూడు సంఘాలు, ఒక అసోసియేషన్ కలిపి టీఎస్‌ఆర్టీసీ జేఏసీగా ఏర్పడగా, మరో ఏడు సంఘాలు టీఎస్‌ఆర్టీసీ జేఏసీ-1గా ఏర్పడ్డాయి. సమ్మెకు ముందు టీఎంయూ, ఎంప్లాయీస్ యూనియన్, ఎస్‌డబ్ల్యూఎఫ్, సూపర్‌వైజర్ అసోసియేషన్లు కలిపి జేఏసీగా జతకట్టగా, టీజేఎంయూ, బీఎంఎస్, సామాజిక తెలంగాణ మజ్దూర్ యూనియన్ (ఎస్టీఎంయూ), కార్మిక పరిషత్, బహుజన వర్కర్స్ యూనియన్, బహుజన కార్మిక యూనియన్, నేషనల్ మజ్దూర్ యూనియన్ కలిసి జేఏసీ-1గా ఏర్పడ్డాయి. మొత్తం 11 సంఘాలుండగా ఇందులో తొమ్మిది సమ్మె నోటీసు ఇచ్చాయి. సమ్మెకు ముందు అన్ని సంఘాలను కలుపుకుపోకుండా కేవలం నాలుగు సంఘాలు మాత్రమే జతకట్టడంపై మిగతా సంఘాలు జీర్ణించుకోలేకపోయాయి. తప్పనిసరి పరిస్థితుల్లో మిగతా సంఘాలు కూడా సమ్మెకు మద్దతు పలికాయి. టీఎంయూ ఏకపక్షంగా సమ్మె ప్రకటన చేయడాన్ని కూడా మిగతా సంఘాలు తప్పుపట్టినప్పటికీ కలిసి వచ్చాయి. ప్రస్తుతం ఒక్క డిమాండ్ కూడా సాధించుకోలేని స్థితిలోకి సమ్మె చేరుకోవడంతో నేతలు ఒకరిపై మరొకరు అంతర్గతంగా విమర్శలకు దిగుతున్నారు.

# నిజమైన పేదలకే 'డబుల్' ఇండ్లు

- లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకంగా వ్యవహరించాలి
- డబుల్ బెడ్‌రూం ఇండ్లపై మంత్రులు కేటీఆర్, ప్రశాంత్‌రెడ్డి, తలసాని సమీక్ష



డబుల్ బెడ్‌రూం ఇండ్లపై ప్రగతిభవన్‌లో సమీక్ష సమావేశం నిర్వహిస్తున్న మంత్రులు కేటీఆర్, వేముల ప్రశాంత్‌రెడ్డి, తలసాని శ్రీనివాస్‌యాదవ్. చిత్రంలో హైదరాబాద్ నగర మేయర్ బొంతు రామ్మోహన్, చిత్రా రామచంద్రన్, అరవింద్‌కుమార్, లోకేశ్‌కుమార్, దానకిశోర్ ఉన్నారు.

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** నిజమైన పేదవారికే డబుల్ బెడ్‌రూం ఇండ్లు మంజూరు చేయాలనేదే ప్రభుత్వ లక్ష్యమని ఐటీ, మున్సిపల్ పరిపాలనశాఖ మంత్రి కే తారకరామారావు చెప్పారు. డబుల్ బెడ్‌రూం ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకంగా వ్యవహరించాలని అధికారులను ఆదేశించారు. పూర్తికావచ్చిన ప్రాజెక్టుల్లో మిగిలిపోయిన చిన్న చిన్న పనులను యుద్ధప్రాతిపదికన పూర్తిచేయాలని సూచించారు. శనివారం ప్రగతిభవన్‌లో డబుల్ బెడ్‌రూం ఇండ్ల నిర్మాణ పథకంపై మంత్రి కేటీఆర్, గృహనిర్మాణశాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి, పశుసంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాసయాదవ్ సమీక్షించారు. డబుల్ బెడ్‌రూం ఇండ్లకు అవసరమైన తాగునీరు, ఇతర కనీస అవసరాలు, మౌలిక సదుపాయాల పనులను వెంటనే ప్రారంభించాలన్నారు. అలాగే హైదరాబాద్‌లో నిర్మిస్తున్న ఇండ్లను వెంటనే పూర్తిచేసి పేదలకు అప్పగించాలని సూచించారు. హైదరాబాద్ నగరం పరిధిలోని జేఎన్‌ఎన్‌యూఆర్‌ఎం, వాంబే ఇండ్ల నిర్మాణాలు పూర్తయినందున.. లబ్ధిదారుల ఎంపికను నెలరోజుల్లో పూర్తిచేయాలన్నారు. జీహెచ్‌ఎంసీ నిర్మిస్తున్న లక్ష డబుల్ బెడ్‌రూం ఇండ్లు హైదరాబాద్, రంగారెడ్డి, సంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల పరిధిలో ఉన్నాయని, వీటికి అవసరమైన మౌలిక వసతుల కల్పనకు క్షేత్రస్థాయిలో పర్యటించి నివేదిక తయారుచేయాలని చెప్పారు. ఇండ్ల కేటాయింపు అత్యంత పారదర్శకంగా చేపట్టాలని, ఇందుకు ప్రభుత్వం ప్రకటించిన మార్గదర్శకాల మేరకు నిర్దిష్టమైన ప్రక్రియను వెంటనే తయారుచేయాలని గృహనిర్మాణశాఖ అధికారులకు, జిల్లా కలెక్టర్లను మంత్రు లు ఆదేశించారు. డబుల్ ఇండ్లు పొందిన లబ్ధిదారుడు మరోచోట దరఖాస్తు చేయకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమీక్షా సమావేశంలో గ్రేటర్ హైదరాబాద్ మేయర్ బొంతు రామ్మోహన్, గృహనిర్మాణ శాఖ ప్రత్యేక ప్రభుత్వ ప్రధానకార్యదర్శి చిత్రారామచంద్రన్, పురపాలకశాఖ ముఖ్య కార్యదర్శి అరవింద్‌కుమార్, జీహెచ్‌ఎంసీ కమిషనర్ లోకేశ్‌కుమార్, జలమండలి ఎండీ దానకిశోర్‌తోపాటు జీహెచ్‌ఎంసీ పరిధిలోని హైదరాబాద్, రంగారెడ్డి, సంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల కలెక్టర్లు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫీజు చెల్లింపునకు 4 వరకు గడువు

ఇంటర్‌బోర్డు సెక్రటరీ సయ్యద్ ఒమర్ జలీల్

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** మార్చిలో నిర్వహించనున్న ఇంటర్మీడియట్ పరీక్షల ఫీజు చెల్లింపునకు నవంబర్ 4 వరకు గడువు పొడిగిస్తూ ఇంటర్ బోర్డు నిర్ణయం తీసుకున్నది. ఈ మేరకు శనివారం ఇంటర్‌బోర్డు సెక్రటరీ సయ్యద్ ఒమర్ జలీల్ ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలోని జూనియర్ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఇది వర్తిస్తుందని చెప్పారు. విద్యార్థులు, తల్లిదండ్రులతోపాటు కొన్ని జూనియర్ కాలేజీ యాజమాన్యాల నుంచి వచ్చిన విజ్ఞప్తుల మేరకు ఇంటర్ పరీక్ష ఫీజు చెల్లింపు గడువు పొడిగించామని బోర్డు అధికారులు తెలిపారు.

## 30 మంది ఎఫ్‌బీవోల ఎంపిక

టీఎస్‌పీఎస్సీ వెబ్‌సైట్‌లో అభ్యర్థుల వివరాలు

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** జిల్లా కలెక్టర్లు నిర్ధారించిన అనంతరం ఎస్టీ లోకల్ ఏజెన్సీ కోటాలో ఎంపికైన 30 మంది ఫారెస్ట్ బీట్ ఆఫీసర్స్ అభ్యర్థుల వివరాలను వెబ్‌సైట్‌లో ఉంచినట్లు టీఎస్‌పీఎస్సీ శనివారం తెలిపింది. నియామకపత్రాల కోసం అటవీశాఖకు పంపినట్లు పేర్కొన్నది.

# సర్వీస్‌లోనే డ్రైవర్ రాజు

సస్పెండ్ కాలేదని డీఎం స్పష్టీకరణ

**బాలానగర్:** కూకట్‌పల్లి డిపోకు చెందిన ఆర్టీసీ డ్రైవర్ కోరెపాటి రాజు (సర్వీస్ బ్యాడ్జ నంబరు 236236) సస్పెండ్ కాలేదని, సర్వీస్‌లోనే ఉన్నారని డిపో మేనేజర్ నామా నర్సింహ స్పష్టంచేశారు. డిపోల్లో దరఖాస్తు పెట్టుకొని విధుల్లో చేరాలని గురువారం సీఎం కేసీఆర్ సూచించిన నేపథ్యంలో రాజు తాను సిద్ధమని శుక్రవారం డీఎం నామా నర్సింహకు దరఖాస్తు అందజేసిన విషయం తెలిసిందే. ఆర్టీసీ జేఏసీ కన్వీనర్ అశ్వత్థామ రెడ్డిపై కూకట్‌పల్లి పోలీస్‌స్టేషన్‌లో రాజు ఫిర్యాదుచేశారు. ఈ క్రమంలో పలు కార్మిక సంఘాల సభ్యులు రాజు గతంలోనే సస్పెండ్ అయ్యాడని, డ్యూటీలో చేరడమేమిటని సోషల్‌మీడియాలో ప్రచారం చేశారు. ఈ విషయమై 'నమస్తే తెలంగాణ' కూకట్‌పల్లి డీఎంను వివరణ కోరగా.. డ్రైవర్ కోరెపాటి రాజు సస్పెండ్ కాలేదని, సర్వీస్‌లోనే ఉన్నారని, మియాపూర్-2 డిపోలో పనిచేసిన సమయంలో సస్పెండ్ అయ్యాడన్న సమాచారమున్నదన్నారు. అనంతరం అప్పీల్ చేయడం ద్వారా తిరిగి ఆగస్టులో కూకట్‌పల్లి డిపోలో విధుల్లో చేరారని తెలిపారు. సమ్మె కారణంగా హాజరుకాలేదని.. విధుల్లో చేరుతానని దరఖాస్తు చేశారని తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాల కోసం వేచి చూస్తున్నట్టు చెప్పారు. సమ్మె ఆరంభం నుంచి బాబు (సర్వీస్ బ్యాడ్జ నంబర్ 205558) డ్రైవర్ డ్యూటీ చేస్తూనే ఉన్నారని, సమ్మెలో పాల్గొనలేదని తెలిపారు.



మీడియాతో మాట్లాడుతున్న ఆర్టీసీ ఇంచార్జి ఎండీ సునీల్‌శర్మ, రవాణాశాఖ కమిషనర్ సందీప్‌కుమార్ సుల్తానియా

# ఆర్టీసీ చర్చల్లో ప్రతిష్టంభన

మొదటిపేజీ తరువాయి...

మధ్యాహ్నం 2 గంటలకు చర్చలు ప్రారంభం కావాల్సి ఉన్నప్పటికీ.. జేఏసీ నేతలు గంట ఆలస్యంగా వచ్చారు. యాజమాన్యం తరపున ఇంచార్జి ఎండీ సునీల్‌శర్మ, రవాణాశాఖ కమిషనర్ సందీప్‌కుమార్ సుల్తానియా.. కార్మికుల తరపున జేఏసీ కన్వీనర్లు అశ్వత్థామరెడ్డి, రాజిరెడ్డి, వీఎస్ రావు, వాసుదేవరావు చర్చల్లో పాల్గొన్నారు. 21 అంశాలపై చర్చలు మొదలైన కొద్దిసేపటికే మొత్తం డిమాండ్లపై చర్చించాలని జేఏసీ నేతలు డిమాండ్‌చేశారు. హైకోర్టు సూచించిన 21 డిమాండ్లపై చర్చిద్దామని ఒప్పించేందుకు అధికారులు ప్రయత్నం చేశారు. తమ సభ్యులతో చర్చించి వస్తామంటూ బయటకు వెళ్లి వచ్చిన జేఏసీ నేతలు.. మొత్తం డిమాండ్లను ముందుకు తెచ్చారు. ముందుగా విలీనం అంశాన్ని చర్చించాలని డిమాండ్‌చేశారు. అధికారులు వివరించినా.. వినకుండా వాదనకు దిగారు. 'మేం మళ్లీ వస్తాం.. మా సభ్యులతో చర్చించి ముందుకు వెళ్తాం' అని చెప్పి చర్చల నుంచి మధ్యలోనే వెళ్లిపోయారు. జేఏసీ నేతల కోసం అధికారులు రెండున్నర గంటలపాటు అక్కడే ఎదురుచూసినా రాకపోవడంతో సాయంత్రం ఆరున్నరకుసునీల్‌శర్మ, సందీప్‌కుమార్ సుల్తానియా.. చర్చలనుంచి నేతలు అర్ధంతరంగా వెళ్లిపోయినతీరును మీడియాకు వివరించారు.

### నచ్చచెప్పినా వినలేదు

హైకోర్టు సూచించిన విధంగా 21 డిమాండ్లపై చర్చలకు నలుగురు జేఏసీ నేతలను చర్చలకు ఆహ్వానించినా వారు మధ్యలోనే చర్చల నుంచి వెళ్లిపోయారని ఆర్టీసీ ఇంచార్జి ఎండీ సునీల్‌శర్మ, రవాణాశాఖ కమిషనర్ సందీప్‌కుమార్ సుల్తానియా మీడియాకు తెలిపారు. విలీనం అంశం సహా అన్ని డిమాండ్లపై చర్చ జరపాలని పట్టుపట్టారని, అది సాధ్యంకాదని నచ్చజెప్పే యత్నంచేశామని చెప్పారు. దీంతో మళ్లీ వస్తామని చెప్పి వెళ్లిపోయారని, ఆరున్నరదాకా ఎదురు చూసినా ఎవరూ రాలేదని తెలిపారు. ఇదే విషయాన్ని కోర్టుకు తెలియపరుస్తామని చెప్పారు. కార్మిక సంఘాల నేతలు చర్చలకు సిద్ధంగా లేరని వారు అన్నారు.

### చర్చలకు ఎప్పుడు పిలిచినా హాజరవుతాం: అశ్వత్థామరెడ్డి

చర్చలు అసంపూర్తిగా ముగిశాయని ఆర్టీసీ జేఏసీ కన్వీనర్ అశ్వత్థామరెడ్డి చెప్పారు. మళ్లీ పిలుస్తే వెళ్లేందుకుసిద్ధమని తెలిపారు. చర్చలను మధ్యలో వదిలేసివచ్చిన జేఏసీ నేతలు మీడియాతో మాట్లాడారు. అన్ని అంశాలపై చర్చించాలనికోరితే కొన్ని అంశాలపై మాత్రమే చర్చలకు యాజమాన్యం సిద్ధమైందన్నారు. సమ్మె కొనసాగిస్తామని స్పష్టంచేశారు.

## ముగిసిన ఎన్నికల కోడ్

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** హుజూర్‌నగర్ ఉపఎన్నిక ముగియడంతో ఎన్నికల ప్రవర్తనా నియమావళి ముగిసిందని ఎన్నికల సంఘం ప్రధానాధికారి రజత్‌కుమార్ ప్రకటించారు. హుజూర్‌నగర్ ఉపఎన్నిక సందర్భంగా గత నెల 21 నుంచి రాష్ట్రంలో కోడ్ అమల్లో ఉండటంతో పలు అభివృద్ధి పనులకు బ్రేక్ పడినట్లయింది. హుజూర్‌నగర్ ఎన్నికల ఫలితాలు ఈ నెల 24న వెలువడిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో శుక్రవారం వరకు అమలులో ఉన్న కోడ్ ముగిసిందని రజత్‌కుమార్ వెల్లడించారు.




నమస్తే తెలంగాణ
కరీంనగర్
ఆదివారం 27 అక్టోబర్ 2019
WWW.NTNEWS.COM

## కట్టా మీఠా

# ఎన్నికల గుణపాఠాలు



కట్టా శేఖర్‌రెడ్డి

**టీఆర్‌ఎస్ ఆ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తామన్న హామీతో ఎన్నికల ప్రచారం చేస్తే, ప్రతిపక్షాలు మాత్రం తిట్లు, శాపనార్థాలతో ప్రచారం చేశాయి. పీసీసీ అధ్యక్షునిగా ఉన్న మనిషి ఏ స్థాయికి దిగజారారంటే ఒక దశలో స్థానిక స్థానికేతర వివాదాన్ని కూడా రేపారు. ఉత్తమ్‌కుమార్ రెడ్డి హుజూర్‌నగర్, కోదాడలకు స్థానికుడు కాదు. సైదిరెడ్డి స్థానికుడు. అన్నీతెలిసి కూడా పచ్చి అబద్ధాలతో ఎన్నికల ప్రచారం సాగించారు ఉత్తమ్. స్థానికంగా ఏమీలేని బీజేపీ కూడా మునుపెన్నడూ లేనంత మిడిసిపాటును ప్రదర్శించింది. బహుశా లోక్‌సభ ఎన్నికల్లో వచ్చిన గెలుపు ఆ పార్టీకి ఆ అత్యుత్సాహాన్ని ఇచ్చి ఉంటుంది. వ్యతిరేకతతో వేసే ఓటు అనుకూల ఓటు కాదు. బీజేపీ ఆ లాజిక్‌ను అర్థం చేసుకోవడంలో విఫలమై అది తమ బలం అనుకొని భ్రమపడి చెలరేగిపోయింది.**

రాజకీయాల్లో దుర్భేద్యత ఉండదు. ఈ తీర్పే అంతిమం, శాశ్వతం అనుకోవడానికి ఏమీ ఉండదు. ప్రజలు ఎప్పటికప్పుడు తమ తీర్పులతో అటువంటి దుర్భేద్యతను బద్దలుకొడుతూనే ఉంటారు. హుజూర్‌నగర్ ఉప ఎన్నిక సందర్భంగా బీజేపీ, కాంగ్రెస్‌లు చెలరేగిన తీరు రాష్ట్రంలో ఏదో అయిపోతుందన్న ఒక భావనను కలిగించాయి. కేవలం ప్రచారంతో ఒక అపోహను, ఒక భయాన్ని రేకెత్తించవచ్చునని బీజేపీ, కాంగ్రెస్‌లు మరోసారి రుజువు చేశాయి. రాష్ట్రంలో 2018 అసెంబ్లీ ఎన్నికల సమయంలో కూడా కాంగ్రెస్ చంద్రబాబుతో జతకట్టి ఇటువంటి ప్రచారాలతోనే ఎన్నికలను గెలువాలని చూసింది. రాజకీయాల్లో మళ్లీ ముఖాలు ముఖాలు చూసుకునే అవసరం ఉంటుందన్న సోయి కూడా వదిలేసి కాంగ్రెస్ నాయకులు నోటికి ఎంత మాటవస్తే అంతమాట అనేశారు. కానీ ప్రజలు విజ్ఞత చూపారు. హుజూర్‌నగర్‌లో ముఖ్యమంత్రి కేసీఆర్ విధానాలకు పట్టం కట్టారు. ఆర్టీసీ సమ్మెను బూచిగా చూపి ప్రభుత్వాన్ని బద్నాం చేయాలని చూసిన ప్రతిపక్షాలను ప్రజలు నేలకేసి కొట్టారు. ఇతర జిల్లాల నుంచి హుజూర్‌నగర్ ప్రచారానికి వెళ్లిన నాయకులు ఆ ప్రాంతం అభివృద్ధిలో వెనుకబడిన తీరును చూసి ఆశ్చర్యపోయారు. చుట్టూ పచ్చని పంటపొలాలతో సుసంపన్నంగా అలరారే ఆ ప్రాంతంలో మౌలిక వసతులు, రోడ్లు సరిగా లేకపోవడం, కనీసం బస్టాండ్ కూడా లేకపోవడం వారిని ఆశ్చర్యపరిచింది. ఒడ్డూ పొడవూ ఉంటే సరిపోదు, ప్రజలకు మేలు చేయాలన్న పెద్దబుద్ధి ఉండాలె కదా అని ప్రచారంలో పాల్గొన్న టీఆర్‌ఎస్ నాయకుడు వ్యాఖ్యానించారు. టీఆర్‌ఎస్ ఆ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తామన్న హామీతో ఎన్నికల ప్రచారం చేస్తే, ప్రతిపక్షాలు మాత్రం తిట్లు, శాపనార్థాలతో ప్రచారం చేశాయి. పీసీసీ అధ్యక్షునిగా ఉన్న మనిషి ఏ స్థాయికి దిగజారారంటే ఒక దశలో స్థానిక స్థానికేతర వివాదాన్ని కూడా రేపారు. ఉత్తమ్‌కుమార్ రెడ్డి హుజూర్‌నగర్, కోదాడలకు స్థానికుడు కాదు. సైదిరెడ్డి స్థానికుడు. అన్నీతెలిసి కూడా పచ్చి అబద్ధాలతో ఎన్నికల ప్రచారం సాగించారు ఉత్తమ్. స్థానికంగా ఏమీలేని బీజేపీ కూడా మునుపెన్నడూ లేనంత మిడిసిపాటును ప్రదర్శించింది. బహుశా లోక్‌సభ ఎన్నికల్లో వచ్చిన గెలుపు ఆ పార్టీకి ఆ అత్యుత్సాహాన్ని ఇచ్చి ఉంటుంది. వ్యతిరేకతతో వేసే ఓటు అనుకూల ఓటు కాదు. బీజేపీ ఆ లాజిక్‌ను అర్థం చేసుకోవడంలో విఫలమై అది తమ బలం అనుకొని భ్రమపడి చెలరేగిపోయింది. హుజూర్‌నగర్ ప్రజలు మాత్రం అభివృద్ధి ఎజెండాకు ఓట్లేశారు. ప్రతిపక్షాల చిల్లర ప్రచారాలను తిప్పికొట్టారు. సైదిరెడ్డి విజయం ఒక సరికొత్త రికార్డు.

మహారాష్ట్ర, హర్యానా ఎన్నికలు కూడా ఒక పెద్ద రాజకీయ గుణపాఠం. రాష్ట్రాల ఎన్నికలకు ఒకరకంగా, పార్లమెంట్ ఎన్నికలకు ఒకరకంగా ప్రజలు తీర్పు ఇస్తున్నారని ఈ ఫలితాలు మరోసారి రుజువుచేశాయి. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీకి తిరుగులేని ఆధిపత్యాన్ని కట్టబెట్టిన ఈ రాష్ట్రాల్లో శాసనసభ ఎన్నికలు వచ్చేసరికి ఆ ఆధిపత్యం పలుచబడిపోయింది. పార్లమెంట్ ఎన్నికలకు ముందు మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్ ఎన్నికలు జరిగితే, ప్రజలు మూడుచోట్లా బీజేపీని గద్దెదింపి ప్రతిపక్ష కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకువచ్చారు. ఆ తర్వాత నాలుగు నెలలకు జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో ఆ మూడు రాష్ట్రాల్లో మళ్లీ బీజేపీకి తిరుగులేని ఆధిక్యతను కట్టబెట్టారు. పార్లమెంట్ ఎన్నికల తర్వాత ఆరు నెలల వ్యవధిలో జరిగిన ఈ రెండు రాష్ట్రాల ఎన్నికల్లో మరోసారి బీజేపీ పట్ల విముఖతను ప్రదర్శించారు. అసెంబ్లీ ఎన్నికలకు ఒకవిధంగా, పార్లమెంట్ ఎన్నికలకు మరోవిధంగా తీర్పు ఇవ్వడం ప్రజల విచక్షణను స్పష్టంగా తెలియజేస్తున్నది. రెండుచోట్లా బీజేపీ ఇతరుల మద్దతు కోసం వెంపర్లాడవలసిన పరిస్థితి. విచిత్రమేమంటే అటు కాంగ్రెస్ కూడా పెద్దగా బలపడలేదు. కాంగ్రెస్ పార్లమెంట్ ఎన్నికల్లో ఎన్ని ఓట్లు వచ్చాయో, శాసనసభ ఎన్నికల్లో కూడా దాదాపు అన్నే ఓట్లు వచ్చాయి. బీజేపీ బలాన్ని తగ్గించిన పార్టీలు-హర్యానాలో మాజీ ఉప ప్రధాని దేవీలాల్ ముని మనవడు దుష్యంత్ చౌతాలా నాయకత్వంలోని జననాయక్ జనతాపార్టీ, మహారాష్ట్రలో శరద్‌పవార్ నాయకత్వంలోని ఎన్సీపీ, దళిత ఉద్యమ పార్టీలు. హర్యానాలో మొన్న ఏప్రిల్‌లో జరిగిన ఎన్నికల్లో 58 శాతం ఓట్లతో మొత్తం పది లోక్‌సభ స్థానాలను గెల్చుకున్న బీజేపీ శాసనసభ ఎన్నికల్లో 21.5 శాతం ఓట్లను కోల్పోయి మెజారిటీకి ఐదు సీట్ల దూరంలో ఆగిపోయింది. లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీకి 73.5 లక్షల ఓట్లు రాగా, ఈ ఎన్నికల్లో 45 లక్షల ఓట్లు మాత్రమే వచ్చాయి. ఒకరిద్దరు తప్ప మిగిలిన బీజేపీ మంత్రులంతా ఓడిపోయారు. బీజేపీ ప్రభుత్వంపై ప్రజల్లో ఆగ్రహం వ్యక్తమైందని ఓట్లు సీట్లు తేటతెల్లం చేస్తున్నాయి. ఇతర పార్టీలతో జట్టుకట్టి అధికారంలోకి రావచ్చుగాక బీజేపీ ప్రతిష్ఠ మసకబారిందన్న వాస్తవాన్ని మాత్రం ఎన్నికల ఫలితాలు రుజువుచేశాయి. దేవీలాల్ మనవడు, ఓం ప్రకాశ్ చౌతాలా తనయుడు అజయ్ చౌతాలను బీజేపీ ప్రభుత్వమే ఒక అవినీతి కేసులో విచారణ జరిపి ప్రస్తుతం తీహార్ జైలులో పెట్టింది. ఇప్పుడు అదే అజయ్ చౌతాలా తనయుడి మద్దతుతో ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయవలసిన పరిస్థితి ఏర్పడింది.

మహారాష్ట్రలో కూడా దాదాపు అదే పరిస్థితి. చావుతప్పి కన్ను లొట్టపోయిన చందమే. లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ-శివసేనలకు రెండు కోట్ల 75 లక్షల ఓట్లురాగా, శాసనసభ ఎన్నికల్లో రెండు కోట్ల 32 లక్షల ఓట్లు మాత్రమే వచ్చాయి. సుమారు 43 లక్షల మంది ఓటర్లు ఆ కూటమికి దూరమయ్యారు. గత శాసనసభ ఎన్నికలకు ఈ ఎన్నికలకు కూడా చాలా తేడా వచ్చింది. సీట్లు బాగా తగ్గిపోయాయి. కాంగ్రెస్ ఓట్లు పెద్దగా పెరుగలేదు కానీ, ఎన్సీపీకి మాత్రం సుమారు 20 లక్షల ఓట్లు పెరిగాయి. నిజానికి మహారాష్ట్రలో ఓట్ల చీలిక బాగా జరిగింది. ఎంఐఎం-బహుజన్ వికాస్ ఆగాదీలు సంయుక్తంగా పోటీచేసి పెద్ద మొత్తంలో ఓట్లు చీల్చాయి. వీరి కారణంగా కనీసం 30-35 సీట్లలో ఫలితాలు తారుమారయ్యాయి. ఈ కూటమి గెలిచింది అయిదు స్థానాలే అయినా చాలా నియోజకవర్గాల్లో బలంగా ఓట్లు చీల్చింది. ఈ రెండు పార్టీలు చాలా నియోజకవర్గాల్లో ప్రతిపక్షాల విజయావకాశాలను బాగా దెబ్బతీశాయి.

దేశంలో మరో 51 స్థానాల్లో జరిగిన ఉప ఎన్నికలు కూడా ప్రతిచోటా ఏదో ఒక సందేశాన్ని ఇచ్చాయి. గుజరాత్‌లో బీజేపీ, కాంగ్రెస్ చెరి మూడు స్థానాలు గెలిచాయి. కాంగ్రెస్ నుంచి గెలిచి బీజేపీలో చేరి, రాజీనామా చేసి తిరిగి బరిలో దిగిన ఓబీసీ నేత అల్పేశ్ ఠాకూర్‌ను ప్రజలు ఓడించి రాజకీయ గుణపాఠం చెప్పారు. ఆ స్థానాన్ని తిరిగి కాంగ్రెస్‌కే కట్టబెట్టి ప్రజలు విజ్ఞతను ప్రదర్శించారు. ఉత్తరప్రదేశ్‌లో ఉప ఎన్నికలు జరిగిన 11 స్థానాల్లో మెజారిటీ స్థానాలు బీజేపీ నిలబెట్టుకుంది. మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, పంజాబ్‌లలో కాంగ్రెస్ తన స్థానాలను నిలబెట్టుకుంది. మహారాష్ట్రలో సతారా లోక్‌సభ స్థానాన్ని మాత్రం బీజేపీ కోల్పోయి, ఎన్సీపీ గెల్చుకుంది.

రెండు రాష్ట్రాల్లోనూ కాంగ్రెస్ నాయకత్వంలోని ప్రతిపక్షాలు చతికిలపడిపోయాయని, ప్రజాభిప్రాయం ఏకపక్షంగా ఉందని ఎన్నికల ప్రారంభం నుంచే ప్రచార, ప్రసార సాధనాల ద్వారా ఒక అభిప్రాయాన్ని కలిగించగలిగింది బీజేపీ. ఎన్నికల ఫలితాలు వెలువడే దాకా అందరూ ఆ ట్రాప్‌లోనే ఉండిపోయారు. మహారాష్ట్రలో అయితే బీజేపీ శివసేనలకు 200లకు తక్కువ సీట్లు రావని ఎగ్జిట్ పోల్స్ అన్నీ తీర్పులు చెప్పాయి. హర్యానా విషయంలోనూ దాదాపుగా ఇటువంటి సర్వేలనే ప్రసారం చేశాయి. ప్రజా తీర్పు మాత్రం అందుకు పూర్తి భిన్నంగా వచ్చింది. ఏ గుర్తుకు నొక్కినా అది బీజేపీకే పడుతుందన్న ప్రచారం, భావన, భయం కూడా ఉత్తవే అని ఈ ఎన్నికల ఫలితాలు చాటిచెప్పాయి. ఎన్ని వికారాలు ఉన్నా మన దేశంలో ఇంకా ప్రజాస్వామ్యం గట్టిగానే ఉందన్న నమ్మకాన్ని ఈ ఫలితాలు కలిగించాయి. ఓటింగు యంత్రాలపై జరిగిన ప్రచారాలను కూడా ఈ ఫలితాలు వమ్ముచేశాయి. ప్రచారాలతో రాజకీయ యుద్ధాలు గెలువలేరని, ప్రజాభిప్రాయాలకు ప్రచారాలకు సంబంధం ఉండటం లేదని ఈ ఎన్నికలు రుజువు చేశాయి.

kattashekar@gmail.com

# ప్రజా సంక్షేమానికే పట్టం

తెలంగాణం



గోసుల శ్రీనివాస్ యాదవ్

ఒక సున్నితమైన సమయంలో జరిగిన హుజూర్‌నగర్ ఉప ఎన్నిక అనేక ప్రశ్నలకు సమాధానమిచ్చింది. ప్రతిపక్షాలు ముఖ్యంగా కాంగ్రెస్, బీజేపీలు తమ సత్తాను చాటడానికి అందివచ్చిన అవకాశంగా హుజూర్‌నగర్ ఉప ఎన్నికను చెప్పుకొచ్చాయి. ముఖ్యంగా ఆర్టీసీ సమ్మె నేపథ్యంలో రాష్ట్రంలో ఏర్పడిన పరిస్థితిని ఆసరాగా చేసుకొని రాష్ట్ర ప్రభుత్వాన్ని, ముఖ్యంగా తమ విషప్రచారంతో కేసీఆర్ పనితీరును బద్నాం చేసి, ప్రజలను గందరగోళపరిచి ఓట్లను రాబట్టుకోవాలని చాలానే ప్రయత్నం చేశాయి. అయినా వారి పాచికలేవీ పారలేదు. సెంటిమెంట్లూ, మోదీ ప్రాబవం బలంతో హుజూర్‌నగర్‌లో పాగా వేసి తద్వారా ఏకంగా తెలంగాణలోనే పాగా వేయాలని కలలుగన్నది. కానీ వారి ఆశలన్నీ అడియాశలు చేస్తూ హుజూర్‌నగర్ ప్రజలు ప్రగతికి, ప్రజాసంక్షేమ పాలనకే పట్టంగట్టి అవకాశవాద రాజకీయాలను తిరస్కరించారు. అవకాశవాద రాజకీయాలకు గుణపాఠం చెప్పారు.

అయితే ఈ సందర్భంగా ఈ పార్టీలు చేసిన హడావుడి అంతాఇంతా కాదు. కాంగ్రెస్ అయితే తమకు పెట్టని కోటగా ఉన్న హుజూర్‌నగర్‌లో తమ ఆధిపత్యాన్ని నిరూపించుకోవాలని సర్వశక్తులూ ఒడ్డింది. సెంటిమెంట్ బలంతో గెలుచుకోవాలని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తన భార్య పద్మావతిని బరిలో నిలిపి పెద్ద ఆశలే పెట్టుకున్నారు. మరోవైపు బీజేపీ అయితే రాబోయేకాలంలో అధికారంలోకి వచ్చేది తామేనని గొంతుచించుకున్నారు. హుజూర్‌నగర్‌లో తమ ఓటు బలాన్ని నిరూపించుకొని భవిష్యత్తుకాలానికి బాటలు వేయాలని అత్యాశపడ్డారు. ఈ రాజకీయ ఎత్తుగడలన్నింటినీ చైతన్యవంతమైన తెలంగాణ ప్రజలు తుత్తునియలు చేశారు. కాంగ్రెస్‌నూ, బీజేపీని చిత్తుగా ఓడించి వారి స్థానమేంటో చాటిచెప్పారు. ఇక్కడ గమనించాల్సిందేమంటే.. హుజూర్‌నగర్ నియోజకవర్గంలో బీజేపీ ఉన్న సభ్యత్వం కన్నా తక్కువ ఓట్లు వచ్చాయని ప్రచారమాధ్యమాలే రాశాయి. అంటే వారి సత్తువ, సిద్ధాంతబలం ఏపాటిదో తేలిపోతూనే ఉన్నది.

**తెలంగాణ సమాజం కూడా సామాజిక కదలికలో మొత్తం భారత సమాజానికే ఆదర్శంగా నిలిచింది. ఆ చైతన్య పునాదుల్లోంచే బీజేపీ హుజూర్‌నగర్‌లో ప్రజా తిరస్కరణకు గురైంది. రాష్ట్రాభివృద్ధికీ, పైరుపచ్చల తెలంగాణ కోసం కేసీఆర్ లాంటి సర్వమత ప్రేమికుడూ మానవతావాది అవసరం. ఈ చారిత్రక నేపథ్యంలోంచే కమలాన్ని రాష్ట్రంలో అడ్డుకోవడం మనందరి కర్తవ్యం.**

అయితే దేశవ్యాప్త పరిస్థితిని ఆసరా చేసుకొని రాష్ట్రంలో మతోన్మాదశక్తులు ప్రాపకం పెంచుకోవటానికి తెగ ఆరాటపడుతున్నాయి. తరతరాల నుంచి అణగారిన కులాలను అణగదొక్కిన మతోన్మాద భావజాల శక్తులు ఎలాగైనా తెలంగాణను కబళించాలని విశ్వప్రయత్నాలు చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో మన ఆత్మగౌరవాన్ని కాపాడుకోవాలన్నా, హక్కులను నిలుపుకోవాలన్నా, ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నా 'అమ్మలను పీడించి ఆవులను పూజించే' శక్తులకు అడ్డుకట్టవేయక తప్పదు. ఇది ప్రజల అవసరం. ముఖ్యంగా అణగారిన కులాలు, మైనారిటీ మతాలకు చెందిన ప్రజలకు అత్యవసరం. రాష్ట్రం కమలనాథుల కబంధహస్తాల్లో చిక్కుకుంటే ప్రజల జీవితాలు మళ్లీ పాతకాలపు భూస్వామ్య రంపపుకోతల హింసారాజ్యం తాండవమాడుతుంది.

మతాధారిత రాజకీయాలను మన రాజ్యాంగం అంగీకరించదు. మతోన్మాద రాజకీయాలను అస్సలు అంగీకరించదు. కానీ, ఇప్పుడు దేశంలో అధికారం వెలగబెడుతున్న శక్తులు మతోన్మాద రాజకీయాలనే ఊపిరిగా చేసుకున్నాయి. మతవిశ్వాసానికి మతోన్మాదానికి మధ్య ఉన్న తేడాను చెరిపేసి, మత విశ్వాసాలను మాయచేసి మతోన్మాదంగా మార్చేందుకు ప్రయత్నిస్తున్నాయి. నిజానికి, మత విశ్వాసానికి మతోన్మాదానికి కేసీఆర్‌కు కమలనాథులకు మధ్య హస్తిమశకాంతరం తేడా ఉంది. మత విశ్వాసంలో ఇతరులపై ద్వేషం ఉండదు. విశ్వాసం సోదర భావం పెంపొందించుకోమంటుంది. కానీ, మతోన్మాదం అణగారిన కులాలను, అన్య మతస్తులను ద్వేషించమంటుంది. అణగదొక్కమంటుంది, అంతం చేయమంటుంది. ఈ నేపథ్యంలోంచే ఇప్పుడు దేశంలో అణగారిన కులాలు, అన్య మతస్తులపైన ఎన్ని దారుణాలు జరుగుతున్నాయో మనం చూస్తున్నాం. వాళ్లు తినమన్న తిండి తిననందుకు, కట్టమన్న బట్ట కట్టనందుకు, మొక్కకూడదన్న దేవుడిని మొక్కినందుకు, ప్రేమించకూడదన్న అమ్మాయిని ప్రేమించినందుకు ఆత్మగౌరవంతో బతుకు తామన్నందుకు, ఒక్క మాటలో చెప్పాలంటే మేం బానిసలుగా బతుకలేమన్నందుకు అణగారిన కులాలకు, అన్యమతస్తులను బలి తీసుకుంటున్నారు. కశ్మీర్ నుంచి కన్యాకుమారి దాకా ఇదే హింస. ఇదే దౌర్జన్యం, అణిచివేత. దేశమే ఒక ఆరుబయలు కారాగారం.



రాజకీయాలు వేరు. హిందూ మతోన్మాద రాజకీయాలు వేరు. రాజకీయాల్లో ప్రత్యర్థులు మాత్రమే ఉంటారుగాని, శత్రువులుండరు. కానీ హిందూ మతోన్మాద రాజకీయం ఆగర్భశత్రుత్వంతోనే ఆరంభమవుతుంది. కొందరి పుట్టుకే వారికి శత్రువు స్థానాన్ని కట్టబెడుతుంది. ఇదే హిందూ మతోన్మాద, మనువాద రాజకీయం. హిందూ మతంలో శూద్రులు, అతిశూద్రులు మొత్తం జనాభాలో 95 శాతం ఉన్నారు కాబట్టి, వారి అనుగ్రహం లేకుండా అధికారం అందుకోవడం, ఆధిపత్యం చెలాయించడం అసాధ్యం. కాబట్టి కొందరిని ఉత్సవ విగ్రహాల్లా చేసి ఊరేగిస్తున్నది.

ఆత్మగౌరవం లేని జీవితం, భావప్రకటనా స్వేచ్ఛలేని జీవితం బానిసత్వంతో సమానం. సంఘ్‌పరివారం ఈ రెండింటిమీదే దెబ్బకొడుతున్నది. ఎంతగా అంటే, ప్రజాస్వామ్యంపై, భావప్రకటనా స్వేచ్ఛపై దేశంలో జరుగుతున్న దాడిని భరించలేక శశికాంత్ సెంథిల్, కన్నన్ గోపినాథన్ అనే ఇద్దరు యువ ఐఏఎస్ అధికారులు తమ ఉద్యోగాలకు రాజీనామా ఇచ్చే దుస్థితి దాపురించింది. తెలంగాణ సమాజం కూడా సామాజిక కదలికలో మొత్తం భారత సమాజానికే ఆదర్శంగా నిలిచింది. ఆ చైతన్య పునాదుల్లోంచే బీజేపీ హుజూర్‌నగర్‌లో ప్రజా తిరస్కరణకు గురైంది. రాష్ట్రాభివృద్ధికీ, పైరుపచ్చల తెలంగాణ కోసం కేసీఆర్ లాంటి సర్వమత ప్రేమికుడూ మానవతావాది అవసరం. ఈ చారిత్రక నేపథ్యంలోంచే కమలాన్ని రాష్ట్రంలో అడ్డుకోవడం మనందరి కర్తవ్యం.



గత ఆగస్టులో తీసుకున్న నిర్ణయంతో భారత పార్లమెంట్ తన ఔన్నత్యాన్ని చాటుకున్నది. భారత్ తలెత్తుకునేలా చేసింది. జమ్ముకశ్మీర్ ప్రజలు ప్రజాస్వామ్య హక్కులను వినియోగించుకునేలా చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నది. 98 శాతం ప్రజలు ఎలాంటి హింసాదౌర్జన్యాలు లేకుండా ఉత్సాహంగా ప్రజాస్వామ్యంలో భాగస్వాములవుతున్నారు.

**నరేంద్రమోదీ**



కుల్‌దీప్ సింగ్ సెంగార్, చిన్మయానంద, ఇప్పుడు గోపాల్ కందా.. ఆత్మగౌరవం గల భారత మహిళలు ఇలాంటివారిని బహిష్కరించాలి. బీజేపీ, ఆ పార్టీ నేతలు మహిళలను కించపరిచేవిధంగా మాట్లాడిన వారికి మరెప్పుడూ అలా మాట్లాడకుండా తగిన గుణపాఠం చెప్పాలి.

**ప్రియాంకా గాంధీ వాద్రా**



ప్రధాని నరేంద్ర మోదీకి నా విన్నపం ఏమంటే.. దేశం కోసం ప్రాణత్యాగం చేసిన భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌లకు ప్రతిష్ఠాత్మక భారతరత్న ఇవ్వాలి. మొదట వారి గౌరవార్థం మొహాలీలో ఉన్న ఛండీఘడ్ విమానాశ్రయానికి వారి పేరు పెట్టాలి.

**మనీశ్ తివారీ**



ప్రజాభిప్రాయాన్ని అనుసరించి బీజేపీ గోపాల్ కందాను దూరం పెట్టాలి. అలాగే కాంగ్రెస్ కూడా తన భార్య అసహజ మరణానికి కారణమైన శశిథరూర్‌ను తమ పార్టీ నుంచి బహిష్కరిస్తుందా?.

**సుబ్రహ్మణ్యస్వామి**

# గాంధీ అవసరం ఎక్కడెక్కడ?

జాతీయం

డాక్టర్ నాగసూరి వేణుగోపాల్

దేశంలో గత ఐదారేండ్లుగా మహాత్మా గాంధీ గురించి మాట్లాడుకోవడం పెరిగింది. గాంధీయిజం గురించి డాక్టర్ రామ్‌మనోహర్ లోహియా రెండు రకాలను వివరిస్తూ.. సర్కారీ గాంధీయిజం, మొనాస్టిక్ గాంధీయిజంగా పేర్కొంటారు. మొదటిది ఆయన రాజకీయ వారసుల వ్యవహారం కాగా, రెండవది ప్రభుత్వ ఖర్చుతో లాంఛనంగా నిర్వహించబడే కార్యక్రమాల తంతు. ఈ రెండూ మన సమాజపు పోకడలు కొద్దిగా పరిశీలించేవారికి కూడా బాగా తెలుసు కాబట్టి, వాటిగురించి ఇక్కడ చెప్పుకోవడం లేదు. ఈ రెండు ధోరణులకు భిన్నమైన పోకడలు ఈ ఐదారేండ్లలో ఎక్కువగా కనబడటం విశేషం. వీటన్నింటికీ అతీతంగా పర్యావరణం గురించి గాంధీ ఆలోచలూ, ప్రతిపాదనలూ ప్రపంచవ్యాప్తంగా పెద్ద ఎత్తున చర్చిస్తున్నారు. దీనిగురించి ఇంకోసారి మాట్లాడుకుందాం.

1906, సెప్టెంబర్ 11న దక్షిణాఫ్రికాలోని జోహన్నెస్‌బర్గ్ పట్టణంలోని ఎంపైర్ థియేటర్‌లో వలస భారతీయ సంతతి సమస్యల సాధనలో భాగంగా గాంధీ తన సత్యాగ్రహ భావన ప్రతిపాదించారు. ఈ సత్యాగ్రహ భావనకు 2006 నాటికి వందేండ్లయిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ దాన్ని పట్టించుకున్న దాఖలాల్లేవు. నిజానికి అంతర్జాతీయస్థాయిలో గుర్తింపు తెచ్చే విషయమై కనీసం ప్రచార ఆయుధంగా కూడా వీరికి స్ఫురించలేదు.

చంపారన్ సత్యాగ్రహ ఉద్యమం స్ఫూర్తిగా 2014 అక్టోబరు 2న నరేంద్రమోదీ ప్రభుత్వం స్వచ్ఛభారత్ మిషన్ దేశవ్యాప్తంగా ప్రారంభించింది. మహాత్ముని కళ్ళజోడు చిహ్నంగా పరిశుభ్రతా ఉద్యమం మహాత్మాగాంధీ 150వ జయంతి సంవత్సరం ముగిసేదాకా అది సాగింది. 1916 ఫిబ్రవరి 4న వారణాసి హిందూ విశ్వవిద్యాలయంలో గాంధీజీ తన తొలి రాజకీయ ప్రసంగం చేశారు. అందులో చాలా విషయాలతో పాటు మనం రాజకీయ స్వాతంత్ర్యం కంటే ముందు సాధించవలసిన వాటిలో పరిశుభ్రత, ప్రజారోగ్యం అని ఆయన నిర్ద్వందంగా ప్రకటించారు. 2015 నుంచి ఆగస్టు 7న జాతీయ చేనేత దినోత్సవంగా జరుపుకోవడం మొదలైంది. 1905 ఆగస్టు 7న బెంగాల్ విభజనకు వ్యతిరేకంగా స్వదేశీ ఉద్యమం జరిగింది. దీన్ని స్ఫూర్తిగా తీసుకొని 2015 నుంచి జాతీయ చేనేత దినోత్సవం మోదీ మద్రాసు నుంచి ప్రారంభించారు. వీటికితోడు 1942 క్విట్ ఇండియా ఉద్యమం 75 ఏండ్ల ఉత్సవం కూడా గతేడాది మొదలైంది. ఒకరకంగా కాంగ్రెస్ అధికారంలో ఉండి కూడా వినియోగించుకోని గాంధీ సందర్భాలను మోదీ ప్రభుత్వం వాడుకున్నది. ఇదొక ధోరణి కాగా, ఐదారేండ్లుగా వామపక్ష వర్గాలు కూడా గాంధీపట్ల గతంలో కన్న కొంత సానుకూల ధోరణిలో చూడటం ప్రారంభించాయి. దీంతో లోహియా పేర్కొన్న ధోరణిలోని వర్గాలు కాకుండా మరో రెండు పక్షాలకు గాంధీ చర్చనీయాంశమయ్యారు. దీనికి పరాకాష్టగా గాంధీ 150వ జయంతి సంవత్సరం ముగుస్తున్న వేళ మీడియాలో, సోషల్ మీడియాలో చాలా కోణాల్లో చర్చలు జరిగాయి. ఇటు వామపక్షాలకూ, అటు బీజేపీ వర్గాలకు గాంధీ ఎందుకు ఆసక్తిగా మారాడనేది పెద్దగా చర్చించవలసిన పనిలేదు. అయితే ఏ రకంగా గాంధీ ఈ దేశానికి అవసరమో తప్పక చర్చించాలి.

**గాంధీ దక్షిణాఫ్రికా నుంచి వచ్చాక చేసిన తొలి రాజకీయ ప్రసంగం కానీ, చంపారన్ నీలి మందు రైతుల కోసం సత్యాగ్రహ ఉద్యమం కానీ, అహ్మదాబాద్ మిల్లు కార్మికుల కోసం చేసిన నిరాహారదీక్ష కానీ, బార్డోలీ భూమి శిస్తు వ్యవహారం కానీ, ఖాదీ ఉద్యమం కానీ, స్వదేశీ ఉద్యమం కానీ... ఇలా గాంధీ ఆచరణ, ఆలోచనలు పరిశీలిస్తే అవి మన రైతులు, కార్మికులు, మన దేశ ఆత్మగౌరవం కోసం దృష్టిపెట్టారని బోధపడుతుంది.**

గాంధీజీని మతవాదిగా పరిగణించడం కద్దు. నిజానికి ఆయన దేవాలయాలకు వెళ్లినట్టు కానీ, మతాచారాలను పాటించమని చెప్పినట్టు కానీ ఆధారాలు లేవు. అయితే మతపరమైన ధర్మశాస్త్రాలకు మూలమైన సత్యం, అహింస, శ్రమ, కర్తవ్యం వంటివాటిని మతాలకతీతంగా పాటించమని బోధించారు. మరోరకంగా చెప్పాలంటే మతాచారాలనూ, దేవాలయాల అసాంఘిక ధోరణులను గాంధీ ఖండించారు. వాటిని గమనిస్తే ఇంత రాడికల్‌గా గాంధీ ఆలోచన చేశాడా అనే సందేహం కూడా వస్తుంది.

కొన్ని దేవాలయాలు దేవుడి నిలయాలు కాదు, రాక్షస నిలయాలు. నాకు కలిగిన అనుభవాన్ని బట్టి ఇలా చెప్పవలసి వచ్చినందుకు చింతిస్తున్నాను. ధర్మకర్త మంచివాడైతే దేవాలయాలు మంచివే అని యంగ్ ఇండియా పత్రిక 1927 మే 9వ తేదీ సంచికలో రాసింది. ఈ తీవ్రమైన దృష్టి చివరిదాకా సాగిందనడానికి 1942 మార్చి 5వ తేదీ యంగ్ ఇండియా పత్రికలో రాసిన విషయాలు సాక్ష్యం. క్రైస్తవ దేవాలయాలు, మసీదులు, దేవాలయాలు ఇవన్నీ మోసం, కపటం, వంచనకు నిలయాలయ్యాయి. దరిద్రులను వీటి చెంతకు రానీయరు. ఇవి భగవానుని ఆరాధనా స్థలాలు కావు, పరమాత్మకు ఎగతాళి పట్టించే స్థలాలు చాలా సాత్వికమైన భాష మాట్లాడే గాంధీ కొన్ని సందర్భాల్లోనే పరుషమైన మాటలు వాడుతారు. ఆయన చాలా జాగరూకతతోనే ఆ మాటలు మాట్లాడారని పరిగణించాలి.

అలాగే బోల్షివిజం, కమ్యూనిజం గురించి కూడా అంతే స్పష్టంగా పేర్కొంటారు. యంగ్ ఇండియా పత్రిక 1924 ఏప్రిల్ 11 సంచికలో ఇలా రాశారు.. బోల్షివిజం అంటే ఏమిటో నాకు ఇంకా సరిగా తెలియదు. కొంతకాలం పోయేసరికి బోల్షివిజం రష్యాకు మంచిదో కాదో నేను చెప్పలేను. నాస్తికత్వం అది హింసల మీద ఆధారపడి ఉన్నది కనుక నాకది సహించదు. జయం పొందడానికి హింసాత్మక మధ్యేమార్గాల్లో నాకు విశ్వాసం లేదు. నా బోల్షివిక్ స్నేహితుల పట్ల సానుభూతి ప్రకటిస్తాను. సదుద్దేశాలను నేను పూజిస్తాను. కానీ సదుద్దేశాలు సఫలమవటానికి కూడా హింసాత్మక పద్ధతులను అవలంబించడం నాకు గిట్టదు. కాబట్టి హింసావాదానికి నాకూ పొత్తు కుదరదు.

1931 ఏప్రిల్ 26 సంచిక యంగ్ ఇండియా పత్రికలో ఇంకా ఇలా వివరిస్తారు.. మీలో చాలామంది యువకులు పుట్టక పూర్వమే నేను కార్మికుల క్షేమం కోసం పనిచేశాను. వారి క్షేమం నా క్షేమమే అనుకున్నాను. దక్షిణాఫ్రికాలో ఎక్కువ కాలాన్ని కార్మికుల కోసం గడిపాను. వారితో కలిసి జీవించేవాడిని. వారి కష్టాల్లో భాగస్తుడినయ్యాను. కార్మికుని తరపున మాట్లాడుతానని ఎందుకు అంటున్నానో మీరు గ్రహించాలి. ఇంకేదీ కాకపోయినా మీ నుంచి మర్యాదను ఆశిస్తున్నాను. మనసు విప్పి విషయాలన్నీ నాతో చర్చించమని ఆహ్వానిస్తున్నాను. మీరు కమ్యూనిస్టులమ ని చెబుతారు. కానీ మీరు కమ్యూనిస్టు సిద్ధాంతాలకు అనుగుణంగా జీవితయాత్ర సాగిస్తున్నట్టు కనిపించదు. నిజానికి నేను కమ్యూనిస్టు సిద్ధాంతాలను అనుసరించి జీవించాలని సర్వశక్తులా ప్రయత్నిస్తున్నాను. కమ్యూనిజం మర్యాదను మినహాయిస్తుందనుకోను.

అందువల్ల గాంధీని మతవాదిగానో; మార్పునకూ, విప్లవానికి వ్యతిరేకిగానో ముద్రవేయడం అర్థరహితం. ఆయన సిద్ధాంతకారుడు, వ్యూహకర్త, ప్రవక్త. ఆయన అనేకాంశాల గురించి అలుపులేకుండా వివరించారు, వ్యాఖ్యానించారు. వర్తమాన ప్రపంచానికీ, మన దేశానికీ అవసరమైన అంశాలనూ ఆయన వింగడించింది ఏమిటో అధ్యయనం చేయాలి.

**రాజకీయాలు:** డబ్బు, కానుకలు ఇచ్చి ఎన్నిక కావడం. ఎన్నిక కాగానే అధికారపక్షానికి వలసపోవడం బాగా పెరిగిన నేటికాలంలో చేసిన వాగ్దానాలు కానీ, ప్రజలు కానీ గుర్తుండే అవకాశం లేదు. కాబట్టి రాజకీయాల్లో నిజంగా, పూర్తిస్థాయిలో విలువలుండాలి. రాజకీయరంగం ప్రక్షాళనకు గాంధీ ఆలోచనలు ఉపయోగపడుతాయి.

**విద్య:** ఒకవైపు విపరీత వ్యయం, మరోవైపు చలనం లేని నిర్జీవమైన పద్ధతులు, మసకబారిన హృదయవికాసంతో ప్రస్తుత మన విద్యారంగం ఆందోళనకరంగా మారింది. పిల్లల ఆలోచనాతీరు మాత్రమే కాదు, వారి ఆరోగ్యం కూడా భయం కొలుపుతోంది. లైసెన్స్ ఉన్న మద్యం దుకాణాల ఆదాయంతో సాగే విద్యావ్యవస్థ గురించి 1937లోనే గాంధీ ఆందోళనపడ్డారు. మద్యనిషేధం, విద్య ఈ రెండింటి గురించి 1937 సంవత్సరం అంతా మదించారు. గాంధీ ఆలోచనలు విద్యా ప్రక్షాళనకు దోహదపడుతాయి.

**వైద్యం:** దేశవాళీ విధానాలను పరిశోధించి సాగాలని పదేపదే పేర్కొనే గాంధీ వైద్యం గురించి కూడా విశేషమైన దృష్టిసారించారు. మన పంటలు, ఆహారపుటలవాట్లు, అవసరాల రీత్యా మన దేశవాళీ విధానాలు ఆయుర్వేదం, యునానీ వంటి వాటితోపాటుగా హోమియోపతిని స్వీకరించి సరైన స్థాయిలో అధ్యయనాలు, పరిశోధనలు చేసుకొని ఉండి ఉంటే అంతర్జాతీయ వాణిజ్య సాలెగూడులో మన భారతీయ ఆరోగ్యరంగం చిక్కుకొని ఉండేది కాదు. తీక్షణంగా దృష్టిపెట్టాల్సిన విషయం ఇది.


**స్థానికీకరణ, గ్రామాభివృద్ధి:** పట్టణాల, నగరాల కాలుష్యం, అనారోగ్యం, అందని రవాణా వంటి వాటి దృష్ట్యానే కాదు ప్రపంచీకరణ నేపథ్యంలో కూడా మనం పునరాలోచించాలి. దానికి తగ్గట్టు మన ఆర్థికవిధానాలు, ధోరణులు సవరించుకోవాల్సిన అవసరం చాలా ఉన్నది.

గాంధీ దక్షిణాఫ్రికా నుంచి వచ్చాక చేసిన తొలి రాజకీయ ప్రసంగం కానీ, చంపారన్ నీలి మందు రైతుల కోసం సత్యాగ్రహ ఉద్యమం కానీ, అహ్మదాబాద్ మిల్లు కార్మికుల కోసం చేసిన నిరాహారదీక్ష కానీ, బార్డోలీ భూమి శిస్తు వ్యవహారం కానీ, ఖాదీ ఉద్యమం కానీ, స్వదేశీ ఉద్యమం కానీ... ఇలా గాంధీ ఆచరణ, ఆలోచనలు పరిశీలిస్తే అవి మన రైతులు, కార్మికులు, మన దేశ ఆత్మగౌరవం కోసం దృష్టిపెట్టారని బోధపడుతుంది. ఆయన భాష, భాషణం ఉద్రిక్తపరిచేవిగా కాకుండా, నింపాదిగా, పూర్తి అధ్యయనంతో కూడి ఉంటాయి. అలాగే ఆయన తాను చెప్పింది సమగ్రమని భావించలేదు. అవసరమైన చోట సవరించుకోవడానికి సదా సిద్ధమని పలుసార్లు పేర్కొన్నారు.

మన దేశానికీ, సమాజానికీ ఏ విషయాలు అవసరమో వాటి గురించి గాంధీ ఏమన్నారో హేతుబద్ధంగా చర్చించుకోవడం ఈ క్షణం అవసరం.

Printed and Published by **Damodar Rao Divakonda**, on behalf of Telangana Publications Pvt Ltd, Printed at Telangana Publications Pvt. Ltd, S.No.863/A, 863/C, Nustulapur, Opp: Grampanchayat Office, Timmapur Mandal, Dist: Karimnagar - 505 481,
Published at Telangana Publications Pvt. Ltd, S.No.863/A, 863/C, Nustulapur, Opp: Grampanchayat Office, Timmapur Mandal, Dist: Karimnagar - 505 481, Telangana State. Editor: **Katta Shekar Reddy.** Ph: +91 878 2283899, Toll Free: 1800 425 3666. RNI No. TELTEL/2011/38229.


దీపావళి సందర్భంగా శనివారం అయోధ్యలోని సరయూ నది తీరంలో దాదాపు ఐదు లక్షల దీపాలను వెలిగించిన దృశ్యం


దేశవ్యాప్తంగా దీపావళి సంబురాలు మొదలయ్యాయి. కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు వెలుగుల పండుగను ప్రజలు ఘనంగా జరుపుకొంటున్నారు. ఇందులో భాగంగా సరిహద్దులో సైనికులు దీపాలు వెలిగించి పటాకులు, కాకరపుల్లలు కాల్చారు.

### జవాన్లతో మోదీ దీపావళి!

**న్యూఢిల్లీ:** ప్రధాని మోదీ ఈసారి కూడా భద్రతా బలగాలతో కలిసి దీపావళి వేడుకలు జరుపుకోనున్నారని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. గతేడాది ఉత్తరాఖండ్‌లోని భారత్-చైనా సరిహద్దులో ఆర్మీ, ఐటీబీపీ సిబ్బందితో ప్రధాని దీపావళి జరుపుకున్నారు. 2014లో సియాచిన్‌లో, 2015లో పంజాబ్ బోర్డర్‌లో, 2016లో హిమాచల్‌లో భద్రతా సిబ్బందితో దీపావళి పండుగను చేసుకున్నారు. 2017లో కశ్మీర్‌లోని గురెజ్‌లో జవాన్లతో కలిసి పండుగను జరుపుకున్నారు.

దివ్యాంగులు, సీనియర్ సిటిజన్లకు..

### పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం!

**న్యూఢిల్లీ:** దివ్యాంగులు, 80 ఏండ్లు పైబడిన వృద్ధులు ఇకపై పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకోవచ్చని కేంద్ర ప్రభుత్వం తెలిపింది. పోలింగ్ శాతం పెంచేందుకు ఈ నిర్ణయం దోహదపడుతుందని ప్రభుత్వం భావిస్తున్నది. సాయుధ బలగాలు, ఎన్నికల విధుల్లో ఉన్న వారికి మాత్రమే ప్రస్తుతం పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసే సదుపాయం ఉన్నది. కేంద్ర ఎన్నికల సంఘం సిఫార్సు మేరకు కేంద్ర న్యాయశాఖ ఈనెల 22న ఎన్నికల నిబంధనలు-1961ను సవరించింది. దీని ప్రకారం సీనియర్ సిటిజన్లను, దివ్యాంగులను 'హాజరుకాని ఓటరు'(ఆబ్సెంటీ ఓటర్) జాబితాలో చేర్చేందుకు అనుమతించింది. ఓటు వేసేందుకు పోలింగ్ కేంద్రానికి వెళ్లలేనివారిని హాజరుకాని ఓటరుగా పరిగణిస్తారు. ఈ రెండు క్యాటగిరీలకు చెందినవారు పోలింగ్ కేంద్రాలకు వెళ్లి ఓటు హక్కును వినియోగించుకోలేకపోతున్న నేపథ్యంలో ఎన్నికల సంఘం సూచన మేరకు కేంద్రం వారికి పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసే సౌకర్యాన్ని కల్పించిందని ఓ అధికారి తెలిపారు.






# నేడు ఖట్టర్ ప్రమాణం


తమను ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించాలంటూ గవర్నర్ సత్యదేవ్‌కు వినతిపత్రం అందజేస్తున్న హర్యానా సీఎం మనోహర్‌లాల్ ఖట్టర్. చిత్రంలో జేజేపీ అధినేత దుష్యంత్ చౌతాలా

- డిప్యూటీ సీఎం పదవి చేపట్టనున్న దుష్యంత్ చౌతాలా
- హర్యానాలో కొలువుదీరనున్న బీజేపీ, జేజేపీ సంకీర్ణ సర్కారు
- ప్రభుత్వానికి 57 మంది ఎమ్మెల్యేల మద్దతు
- గోపాల్ కండాను పక్కనబెట్టిన బీజేపీ

**చండీగఢ్, అక్టోబర్ 26:** దీపావళి పండుగనాడే హర్యానాలో బీజేపీ, జేజేపీ సంకీర్ణ ప్రభుత్వం కొలువుదీరనున్నది. ఆ రాష్ట్ర గవర్నర్ సత్యదేవ్ నరైన్ ఆర్య ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలంటూ శనివారం బీజేపీని ఆహ్వానించారు. ఆదివారం మనోహర్‌లాల్ ఖట్టర్ మరోసారి ముఖ్యమంత్రి బాధ్యతలు చేపట్టనున్నారు. జననాయక్ జనతా పార్టీ (జేజేపీ) అధినేత దుష్యంత్ చౌతాలా డిప్యూటీ సీఎంగా ప్రమాణం చేయనున్నారు. ఏడుగురు స్వతంత్ర ఎమ్మెల్యేలు సైతం ప్రభుత్వంలో భాగస్వాములు కానున్నారు. మధ్యాహ్నం 2:15 గంటలకు రాజ్‌భవన్‌లో ప్రమాణ స్వీకారోత్సవం ఉంటుందని బీజేపీ వర్గాలు తెలిపాయి. అంతకుముందు శనివారం ఉదయం కేంద్ర మంత్రి రవిశంకర్ ప్రసాద్, బీజేపీ ప్రధాన కార్యదర్శి అరుణ్ సింగ్ ఆధ్వర్యంలో బీజేపీ శాసనసభా పక్షం సమావేశమైంది. ఎమ్మెల్యేలంతా తమ నాయకుడిగా ఖట్టర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం మనోహర్‌లాల్ ఖట్టర్ వారికి ధన్యవాదాలు తెలిపారు. ప్రజల నమ్మకాన్ని వమ్ముచేయకుండా సమర్థమైన పాలన అందిస్తానని హామీ ఇచ్చారు. కేంద్రమంత్రి రవిశంకర్ ప్రసాద్ ఈ సందర్భంగా ఖట్టర్‌ను అభినందించారు. హర్యానాలో సుస్థిర ప్రభుత్వం ఏర్పడనున్నదని, సమర్థవంతమైన, పారదర్శకమైన పాలన అందిస్తుందని తెలిపారు. అనంతరం ఖట్టర్ నేరుగా రాజ్‌భవన్‌కు వెళ్లి గవర్నర్ సత్యదేవ్‌ను కలిశారు. జేజేపీతోపాటు స్వతంత్ర ఎమ్మెల్యేల మద్దతు లేఖలను ఆయనకు అందించారు. ప్రభుత్వం ఏర్పాటుకు ఆహ్వానించాలని కోరారు. అనంతరం ఖట్టర్ మీడియాతో మాట్లాడుతూ.. 90 మంది ఉన్న అసెంబ్లీలో తమకు మొత్తం 57 మంది ఎమ్మెల్యేల బలం ఉన్నట్టు చెప్పారు. 40 మంది బీజేపీ ఎమ్మెల్యేలతోపాటు 10 మంది జేజేపీ ఎమ్మెల్యేలు, ఏడుగురు స్వతంత్రులు మద్దతు ఇస్తున్నట్టు వివరించారు. వివాదాస్పద నేత, హర్యానా లోక్‌హిత్ పార్టీ ఎమ్మెల్యే గోపాల్ కండా మద్దతు ప్రతిపాదనను అంగీకరించబోమని కేంద్ర మంత్రి రవిశంకర్ ప్రసాద్ చెప్పారు. ఆయనను ప్రభుత్వంలో చేర్చుకునేది లేదని స్పష్టం చేశారు. గోపాల్ కండా ఇద్దరు మహిళల ఆత్మహత్యకు కారణమయ్యారనే ఆరోపణలు ఉన్నాయి. ఆయనపై ప్రస్తుతం తొమ్మిది కేసులు నడుస్తున్నాయి. ఆయన శుక్రవారం బీజేపీకి మద్దతు ప్రకటించగా ఆ పార్టీ సీనియర్ నేత ఉమాభారతితోపాటు ప్రతిపక్షాలు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తాయి. దీంతో బీజేపీ తన ఆలోచనను మార్చుకొని కండాను పక్కనబెట్టింది.

**అజయ్ సింగ్ చౌతాలాకు బెయిల్**

ఉపాధ్యాయ నియామక కుంభకోణంలో ప్రస్తుతం జైలు శిక్ష అనుభవిస్తున్న దుష్యంత్ చౌతాలా తండ్రి అజయ్ సింగ్ చౌతాలాకు రెండు వారాల బెయిల్ మంజూరైంది. శనివారం సాయంత్రం ఆయన తీహార్ జైలు నుంచి విడుదలయ్యారు. కొడుకు ప్రమాణ స్వీకారానికి ఒక్కరోజు ముందే ఆయన బెయిల్‌పై విడుదల కావడం గమనార్హం. తండ్రి బెయిల్‌పై విడుదల కావడం పట్ల దుష్యంత్ హర్షం వ్యక్తం చేశారు. 'మా జీవితాల్లో గొప్ప మార్పు జరుగబోతున్న సందర్భంలో మా తండ్రి నా పక్కన ఉండటం కన్నా సంతోషం ఇంకేముంటుంది' అని పేర్కొన్నారు. బీజేపీతో చేతులు కలుపడం ద్వారా ప్రజల తీర్పును అవమానించారంటూ కాంగ్రెస్ చేస్తున్న విమర్శలపై దుష్యంత్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలు కాంగ్రెస్‌కు బీజేపీ కన్నా తక్కువ సీట్లు కట్టబెట్టిన విషయాన్ని గుర్తుచేశారు. ఈ నేపథ్యంలో సుస్థిర ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయడంపైనే దృష్టిసారించామని చెప్పారు. తన ముత్తాత దేవీలాల్ 1977లోనే కాంగ్రెస్‌ను వీడారని గుర్తుచేశారు. హర్యానాలో కాంగ్రెస్ పదేండ్ల పాలన అత్యంత అవినీతిమయంగా సాగిందని ఆరోపించారు. మరోవైపు జేజేపీ అభ్యర్థి, బీఎస్‌ఎఫ్ బహిష్కృత జవాన్ తేజ్ బహదూర్ యాదవ్ శనివారం ఆ పార్టీని వీడుతున్నట్టు ప్రకటించారు. బీజేపీతో జేజేపీ పొత్తు పెట్టుకోవడంతో మనస్థాపం చెందినట్టు ఆయన ఓ వీడియో సందేశంలో తెలిపారు. రాష్ట్ర ప్రజలను దుష్యంత్ మోసం చేశారని విమర్శించారు. సైనికులకు నాణ్యమైన ఆహారం అందించడంలేదంటూ 2017లో సోషల్ మీడియాలో వీడియోను విడుదల చేయడం ద్వారా తేజ్ బహదూర్ వెలుగులోకి వచ్చారు. క్రమశిక్షణ చర్యల కింద ఆయనను సైన్యం నుంచి తొలిగించగా.. జేజేపీలో చేరారు. ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల్లో సీఎం ఖట్టర్‌పై పోటీచేసి ఓడిపోయారు.

# '50-50' రాసివ్వండి!



- అధికారం పంచుకోవడంపై బీజేపీ రాతపూర్వక హామీ ఇవ్వాలి
- ఆ తర్వాతే ప్రభుత్వ ఏర్పాటుపై చర్చలు.. స్పష్టంచేసిన శివసేన

**ముంబై, అక్టోబర్ 26:** మహారాష్ట్ర రాజకీయాలు ఆసక్తికరంగా మారాయి. బీజేపీ- శివసేన కూటమి విస్పష్ట మెజార్టీ సాధించినప్పటికీ.. ప్రభుత్వ ఏర్పాటు విషయంలో మాత్రం చిక్కుముడి వీడడం లేదు. 50-50 ఫార్ములాను (చెరో సగం కాలం సీఎం పగ్గాలు చేపట్టడం) అమలు చేయాల్సిందేనని శివసేన పట్టుబడుతున్నది. ఈ మేరకు రాతపూర్వక హామీని ఇవ్వాలని, ఆ తర్వాతనే ప్రభుత్వ ఏర్పాటుపై చర్చలు మొదలు పెట్టాలని ఆ పార్టీ తాజాగా బీజేపీకి స్పష్టం చేసింది. కొత్తగా ఎన్నికైన శివసేన ఎమ్మెల్యేలు శనివారం ఆ పార్టీ అధ్యక్షుడు ఉద్ధవ్ ఠాక్రేతో ముంబైలోని ఆయన నివాసంలో సమావేశమయ్యారు. ఉద్ధవ్ ఠాక్రే కుమారుడు ఆదిత్య ఠాక్రేను ముఖ్యమంత్రిని చేయాలని పార్టీ ఎమ్మెల్యేలు డిమాండ్ చేశారు. దీనిపై ఉద్ధవ్ ఠాక్రే స్పందిస్తూ.. తనకు కూడా 'ఇతర అవకాశాలు' ఉన్నాయని, అయితే బీజేపీ, శివసేన 'హిందుత్వ సిద్ధాంతాలకు' కట్టుబడినవి కావడంతో ఆ అవకాశాలపై తనకు ఆసక్తి లేదని పేర్కొన్నారు. ఈ మేరకు సమావేశం అనంతరం ఆ పార్టీ ఎమ్మెల్యే ప్రతాప్ సర్నాయక్ మీడియాకు తెలిపారు. తదుపరి ప్రభుత్వ ఏర్పాటుకు సంబంధించి నిర్ణయం తీసుకునే అధికారాన్ని ఎమ్మెల్యేలు పార్టీ అధినేతకు అప్పగించినట్లు చెప్పారు. తాజా అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ (105), శివసేన(56) కూటమి 161 స్థానాలు సాధించిన విషయం తెలిసిందే. అయితే 2014 అసెంబ్లీ ఎన్నికల కంటే బీజేపీ 17 సీట్లు తక్కువ సాధించిన నేపథ్యంలో ఆ పార్టీపై మరింత ఒత్తిడి పెంచేందుకు శివసేన 50-50 ఫార్ములాను బలంగా వినిపిస్తున్నది. శివసేన కూడా 2014లో 63 సీట్లు సాధించగా, తాజాఎన్నికల్లో 56 సీట్లకే పరిమితమైంది. 'లోక్‌సభ ఎన్నికల సమయంలో బీజేపీ అధ్యక్షుడు అమిత్‌షా, మహారాష్ట్ర సీఎం ఫడ్నవీస్ మా నివాసానికి వచ్చినప్పుడు కుదరిన ఒప్పందంలో భాగంగా అధికారాన్ని సగం-సగం పంచుకునేందుకు బీజేపీ రాతపూర్వక హామీ ఇవ్వాలి అని ఉద్ధవ్ ఠాక్రే చెప్పారు' అని శివసేన ఎమ్మెల్యే ప్రతాప్ తెలిపారు. ఆ మేరకు బీజేపీ హామీ ఇస్తే.. ప్రభుత్వ ఏర్పాటుకు సంబంధించి చర్చలు మొదలవుతాయని ఆయన పేర్కొన్నారు. ఎమ్మెల్యేల ప్రమాణస్వీకారం అనంతరం పార్టీ శాసనసభా పక్ష నేతను ఎన్నుకుంటామన్నారు. శివసేన ప్రతిపాదిస్తున్న 50-50 ఫార్ములా ప్రకారం.. సీఎం పదవిని బీజేపీ, శివసేన చెరో సగం కాలం చేపట్టడంతోపాటు, క్యాబినెట్ బెర్తులనూ రెండుపార్టీలు సమానంగా పంచుకోవాల్సి ఉంటుందని విశ్వసనీయ వర్గాలు తెలిపాయి.

## ప్రత్యామ్నాయానికి ముందుకురండి

శివసేనకు కాంగ్రెస్ సూచన

**ముంబై, అక్టోబర్ 26:** అధికారాన్ని పంచుకునే విషయంలో బీజేపీతో కుస్తీపడుతున్న శివసేన.. 'ప్రత్యామ్నాయం ఏర్పాటుకు' ముందుకు రావాలని కాంగ్రెస్ నేత విజయ్ వడెట్టివార్ సూచించారు. ప్రతిపక్షంలో కూర్చొనేందుకు ప్రజలు తమకు తీర్పునిచ్చినప్పటికీ.. బీజేపీని అధికారంలోకి రాకుండా అడ్డుకునేందుకు తమ పార్టీ ఇతరులతో చేతులు కలుపాల్సిన అవసరం ఉందన్నారు. గత అసెంబ్లీలో విజయ్ ప్రతిపక్షనేతగా వ్యవహరించారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. 'ప్రతిపక్ష పాత్ర పోషించేందుకు కాంగ్రెస్‌కు ప్రజలు తీర్పునిచ్చారు. అయితే బీజేపీని అడ్డుకునేందుకు అందరం ఏకమవ్వాలి. బీజేపీకి వ్యతిరేకంగా ప్రజలు తీర్పునిచ్చిన నేపథ్యంలో ప్రత్యామ్నాయం ఏర్పాటుకు శివసేన ముందుకు రావాలి' అని పిలుపునిచ్చారు. అయితే శివసేనతో తాము ఎలాంటి చర్చలు జరుపలేదని ఆయన తెలిపారు.

## డిసెంబర్ 6లోపే మందిర నిర్మాణం ప్రారంభం

**ఉన్నావో:** అయోధ్య రామ మందిరం నిర్మాణంపై బీజేపీ ఎంపీ సాక్షి మహరాజ్ మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు. మందిర నిర్మాణం డిసెంబర్ 6 నాటికి ప్రారంభం కాబోతున్నదని జోస్యం చెప్పారు. 'అయోధ్యలో రామ మందిర నిర్మాణం డిసెంబర్ 6 లోపు ప్రారంభం కానున్నది. 40 రోజులపాటు విచారణ జరిపి తీర్పును రిజర్వులో పెట్టిన సుప్రీంకోర్టుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నా' అని తెలిపారు.

## బోరుబావిలో పడిన చిన్నారి


- 30 గంటలుగా కొనసాగుతున్న సహాయచర్యలు
- తమిళనాడులో ఘటన


సుజిత్ విల్సన్

**తిరుచిరాపల్లి:** తమిళనాడు తిరుచిరాపల్లి జిల్లాలోని నాడుకట్టుపల్లిలో బోరుబావిలో పడిన మూడేండ్ల బాలుడ్ని రక్షించేందుకు 30 గంటలకుపైగా ప్రయత్నాలు జరుగుతున్నాయి. శుక్రవారం సాయంత్రం సుజిత్ విల్సన్ ఇంటి సమీపంలో ఆడుకుంటూ వినియోగంలో లేని బోరుబావిలో పడిపోయాడు. విషయం తెలిసిన వెంటనే రంగంలోకి దిగిన అగ్నిమాపక సిబ్బంది, జాతీయ విపత్తు ప్రతిస్పందన దళం (ఎన్డీఆర్‌ఎఫ్) సహాయక చర్యలు ప్రారంభించాయి. తొలుత బాలుడు 35 అడుగుల లోతులో ఉన్నట్లు అందులోకి జారవిడిచిన కెమెరాల ద్వారా గుర్తించారు. పైపుల ద్వారా ఆక్సిజన్ అందించడంతోపాటు బోరుబావికి పక్కన కొంత మేర తవ్వారు. అయితే రాయి అడ్డుతగులడంతో ఆ ప్రయత్నం విరమించారు. మరోవైపు అక్కడి భూమి తడిగా ఉండటంతో బోరుబావిలోని బాలుడు మొదట 70, ఆ తర్వాత 90 అడుగుల కిందకు జారిపోయాడు. మట్టి పేరుకుపోవడంతో ఆ చిన్నారి పరిస్థితిని అధికారులు అంచనా వేయలేకపోతున్నారు. కొన్ని గంటల వరకు వినిపించిన బాలుడి ఏడ్పు కూడా ఆగిపోయింది. దీంతో కుమారుడి క్షేమం గురించి తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. మంత్రి విజయభాస్కర్ శుక్రవారం రాత్రి నుంచి అక్కడే ఉండి పరిస్థితిని సమీక్షిస్తున్నారు. మరోవైపు బోరుబావికి సమాంతరంగా మీటరు వెడల్పున మరో బావి తవ్వుతున్నారు.

# స్వల్ప తేడాతో గట్టెక్కారు

- హర్యానాలో 25 సీట్లు, మహారాష్ట్రలో 37 సీట్లలో మెజార్టీ 5,000లోపే
- చాందివలీలో 409 ఓట్లతో గెలుపొందిన శివసేన అభ్యర్థి


దిలీప్ బౌసాహెబ్ లాండే

**న్యూఢిల్లీ, అక్టోబర్ 26:** మహారాష్ట్ర, హర్యానా అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించిన ఓట్ల కౌంటింగ్ గురువారం ముగియగా, పలు నియోజకవర్గాల కౌంటింగ్ మాత్రం అభ్యర్థుల్లో తీవ్ర ఉత్కంఠను రేపింది. చివరి రౌండ్ వరకూ విజయం వారితో దోబూచులాడింది. మహారాష్ట్రలోని చాందివలీ సీటు అందులో ఒకటి. ఇక్కడ శివసేన అభ్యర్థి దిలీప్ బౌసాహెబ్ లాండే కాంగ్రెస్ అభ్యర్థి ఖాన్ మహమ్మద్ అరీఫ్‌పై కేవలం 409 ఓట్ల స్వల్ప మెజార్టీతో గెలుపొందారు. మహారాష్ట్ర, హర్యానాలో అత్యల్ప మెజార్టీ ఇదే కావడం గమనార్హం. ఇదొక్కచోటే కాదు.. హర్యానాలో 25 సీట్లు, మహారాష్ట్రలో 37 సీట్లలో పోటీ నువ్వా నేనా అన్నట్లుగా సాగింది. ఈ స్థానాల్లో 5,000 లోపు ఆధిక్యంతోనే అభ్యర్థులు గెలుపొందారు. వీటిల్లో హర్యానాలో 10 సీట్లు, మహారాష్ట్రలో 9 సీట్లలో మెజార్టీ 2,000 కంటే తక్కువే కావడం గమనార్హం.

**కాస్త అటూ ఇటూ అయ్యుంటే..**

కొన్ని ఓట్లు అటూ ఇటూ పడుంటే మొత్తం ఫలితమే తారుమారు అయ్యుండేదని ఫలితాలను బట్టి తెలుస్తున్నది. ముఖ్యంగా హర్యానాలో స్వల్ప మెజార్టీతోనే విజయావకాశాలు మారిపోయాయి. రాష్ట్రంలో 5వేల కంటే తక్కువ మెజార్టీ వచ్చిన 25 సీట్లలో బీజేపీ 8 చోట్ల గెలుపొందింది. కాంగ్రెస్ రెండో స్థానానికే పరిమితమైంది. కైథాల్ స్థానం నుంచి పోటీచేసిన కాంగ్రెస్ నేత రణ్‌దీప్ సూర్జేవాలా కేవలం 1,246 ఓట్ల తేడాతో బీజేపీ అభ్యర్థి చేతిలో ఓడిపోయారు. అలాగే యమునానగర్‌లో కాంగ్రెస్ అభ్యర్థి దిల్బాగ్ సింగ్.. బీజేపీ అభ్యర్థి దాస్ చేతిలో 1,455 ఓట్ల తేడాతో పరాజయం పాలయ్యారు. మరో 8 ఇతర స్థానాల్లో కాంగ్రెస్ స్వల్ప మెజార్టీతో గట్టెక్కింది.


బెంగళూరులో డీకే శివకుమార్‌పై పూలవర్షం కురిపిస్తున్న అభిమానులు

## శివకుమార్‌కు ఘన స్వాగతం

- తరలివచ్చిన వేలాదిమంది కార్యకర్తలు
- 250 కిలోల ఆపిల్ పండ్ల దండవేసిన అభిమానులు

**బెంగళూరు:** మనీలాండరింగ్ కేసులో అరెస్టయ్యి బెయిల్‌పై తిరిగివచ్చిన కర్ణాటక కాంగ్రెస్ నేత డీకే శివకుమార్‌కు బెంగళూరులో శనివారం ఘన స్వాగతం లభించింది. వేలాది మంది కార్యకర్తలు, అభిమానులు విమానాశ్రయానికి తరలివచ్చారు. శివకుమార్ బయటికి రాగానే పూలు చల్లుతూ, పటాకులు కాల్చుతూ సంబురాలు చేశారు. శివకుమార్‌కోసం ప్రత్యేకంగా దాదాపు 250 కిలోల ఆపిల్ పండ్లతో భారీ దండను రూపొందించి క్రేన్ సాయంతో తీసుకొచ్చి స్వాగతం పలికారు. అనంతరం విమానాశ్రయం నుంచి కర్ణాటక పీసీసీ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. శివకుమార్‌ను మనీలాండరింగ్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) సెప్టెంబర్ 3న అరెస్ట్ చేసింది. ఆయన శుక్రవారం బెయిల్‌పై తీహార్ జైలు నుంచి విడుదలయ్యారు.

**నేరస్థులకు స్వాగత సత్కారాలా?**

నేరస్థులను సమాజం నుంచి బహిష్కరించాల్సిందిపోయి స్వాగత సత్కారాలు నిర్వహిస్తున్నారంటూ కర్ణాటక మాజీ లోకాయుక్త జస్టిస్ సంతోష్ హెగ్డే ఆవేదన వ్యక్తం చేశారు. డీకే శివకుమార్‌కు బెంగళూరులో ఘనస్వాగతం లభించిన కొన్ని గంటల్లోనే జస్టిస్ సంతోష్ హెగ్డే స్పందించారు. నిజాయితీపరులను ఆరాధించడంలో అభ్యంతరం లేదని, అవినీతిపరులను ప్రోత్సహించడం తప్పు అని చెప్పారు. సమాజంలో విలువలు పెంపొందించాల్సిన అవసరం ఉన్నదన్నారు. అప్పుడే ప్రజలు మార్పు కోసం కృషి చేస్తారన్నారు. ఈ అంశంపై కర్ణాటక బీజేపీ సైతం విమర్శలు చేసింది. అవినీతికి పాల్పడి జైలుకు వెళ్లి వచ్చిన వ్యక్తికి ఘన స్వాగతం పలుకడం ద్వారా కాంగ్రెస్ పార్టీ తన బుద్ధిని చాటుకున్నదని ట్వీట్ చేసింది.

## సీఆర్పీఎఫ్ బృందంపై గ్రెనేడ్ దాడి.. ఆరుగురికి గాయాలు

**శ్రీనగర్:** జమ్ముకశ్మీర్‌లోని కరణ్ నగర్ ప్రాంతంలో సీఆర్పీఎఫ్ బృందంపై శనివారం గ్రెనేడ్ దాడి జరిగింది. చెక్ పాయింట్ వద్ద సీఆర్పీఎఫ్ బృందం గస్తీ నిర్వహిస్తుండగా కొందరు అనుమానిత తీవ్రవాదులు గ్రెనేడ్ విసరడంతో ఆరుగురు గాయపడ్డారు. దుండగులను పట్టుకునేందుకు సీఆర్పీఎఫ్ సిబ్బంది పలుమార్లు కాల్పులు జరిపారని, వారికోసం గాలింపు చేపట్టారని అధికారులు తెలిపారు.

## కశ్మీర్‌లోకి విదేశీ జర్నలిస్టులను అనుమతించండి

అమెరికాలో భారత రాయబారికి యూఎస్ చట్టసభ సభ్యుల లేఖ

**వాషింగ్టన్:** జమ్ముకశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తిని కల్పించే ఆర్టికల్ 370ని రద్దు చేసిన తర్వాత అక్కడ నెలకొన్న పరిస్థితులను ప్రత్యక్షంగా తెలుసుకోవడానికి విదేశీ జర్నలిస్టులకు, అమెరికా కాంగ్రెస్ ప్రతినిధులకు అవకాశం కల్పించాలని అమెరికాలో భారత రాయబారి హర్షవర్ధన్ ష్రింగ్లాకు ఆరుగురు అమెరికా చట్టసభ సభ్యులు లేఖ రాశారు. ఆర్టికల్ 370 రద్దు తర్వాత కశ్మీర్ లోయలో నెలకొన్న పరిస్థితులపై భారత్ తెలిపిన వివరాలకు, అక్కడి స్థానికులు ఇచ్చిన వివరాలకు పొంతన లేదని వాళ్లు లేఖలో పేర్కొన్నారు.

## చిలీలో ప్రజా ఉద్యమం



**లాటిన్** అమెరికా దేశమైన చిలీలో ప్రజా నిరసనలు ఉధృతమయ్యాయి. దేశంలోని సామాజిక, ఆర్థిక పరిస్థితులపై ప్రజలు ఆందోళన వ్యక్తం చేశారు. శుక్రవారం సుమారు పది లక్షల మంది నిరసనకారులు శాంతియుతంగా భారీ ర్యాలీ నిర్వహించారు. మెరుగైన జీతభత్యాలు, ఆరోగ్య వసతులు కల్పించడంలో విఫలమైన అధ్యక్షుడు సెబాస్టియన్ పినెరా రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. నిరసనలపై పినెరా స్పందించారు. 'మీ సందేశం మాకు చేరింది. మాలో మార్పు వచ్చింది' అంటూ ట్విట్టర్‌లో పేర్కొన్నారు. లక్షలాది మంది శాంతియుత ర్యాలీలు చిలీయన్ల బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజాగ్రహం పట్ల క్షమాపణ తెలిపిన ఆయన దిద్దుబాటు చర్యలు చేపట్టారు.

# 'మృత్యులారీ'లో వియత్నామీయులు!

- 20 మంది వరకు ఉన్నట్టు వార్తలు.. నిర్ధారించని బ్రిటన్ అధికారులు
- చివరి ఘడియల్లో తమ కుటుంబీకులకు బాధితుల సందేశాలు
- తమ వారి ఆచూకీ కోసం వియత్నాం కుటుంబీకుల ఆరా

**లండన్:** బ్రిటన్‌లో సంచలనం సృష్టించిన 'కంటెయినర్‌లోని 39 మృతదేహాల' ఘటనకు సంబంధించి మరో కీలక విషయం వెల్లడైంది. తూర్పు లండన్‌లో బుధవారం బ్రిటన్ పోలీసులు ఓ కంటెయినర్ లారీలో మృతదేహాలను గుర్తించిన సంగతి తెలిసిందే. వారిలో 31 మంది పురుషులు, 8 మంది మహిళలు చైనీయులేనని బ్రిటన్ పోలీసులు తెలిపారు. తాజాగా వారిలో 20 మంది వియత్నాంకు చెందిన వారుగా తెలుస్తున్నది. వారంతా నకిలీ చైనా పాసుపోర్టులతో అక్రమంగా వలసపోతున్నట్లు అనుమానిస్తున్నారు. పలువురు చివరి ఘడియల్లో తమ కుటుంబీకులకు సందేశాలు పంపారు. 'అమ్మా, నాన్నా .. నా ప్రయాణం విజయవంతంకాలేదు. మిమ్మల్ని ఎంతగానో ప్రేమిస్తున్నాను. ఊపిరి అందక చనిపోతున్నాను. నన్ను క్షమించండి' అంటూ ఫామ్ థ్రై ట్రా మై(26) అనే వియత్నాం యువతి తన తల్లికి మంగళవారం రాత్రి మెసేజ్ పంపారు. 'కంటెయినర్‌లోని మృతదేహాల' విషయాన్ని తెలుసుకున్న వియత్నాంకు చెందిన పలువురు తమ వారి ఆచూకీ గురించి బ్రిటన్‌లోని వియత్నాం రాయబార కార్యాలయం, బ్రిటన్ అధికారులను సంప్రదిస్తున్నారు. తమ సంబంధీకుల ఫొటోలు, వారు పంపిన సందేశాలను చూపి మృతుల్లో తమ వారిని గుర్తించాలని కోరుతున్నారు. తమ వారిని కోరుకున్న గమ్యాలకు చేర్చేందుకు మధ్యవర్తులకు లక్షల్లో డబ్బులు చెల్లించినట్లు వారు చెబుతున్నారు. అయితే మృతులకు సంబంధించి ఎలాంటి ఆధారాలు లేకపోవడంతో గుర్తింపు కష్టంగా ఉన్నదని బ్రిటన్ పోలీసులు తెలిపారు. మృతులు ఏదేశానికి చెందినవారో త్వరగా నిర్ధారించాలని చైనా కోరింది.


మృతుల్లో ఒకరైన బుయ్ తుయ్ నుంగ్‌కు వియత్నాంలో నివాళులు అర్పిస్తున్న బంధువు

## ఇరాక్ నిరసనల్లో 205కు చేరిన మృతులు!

**బాగ్దాద్:** ప్రభుత్వ వ్యతిరేక నిరసనలతో ఇరాక్ హోరెత్తుతున్నది. శాంతియుతంగా ప్రారంభమైన నిరసనలు.. వారాంతంలో తీవ్రతరమయ్యాయి. యువతకు ఉపాధి, మెరుగైన సదుపాయాలు కల్పించాలని, ప్రభుత్వ శాఖల్లో అవినీతిని రూపుమాపాలని కోరుతూ దేశంలోని యువతీ, యువకులు నిరసన ప్రదర్శనలను చేపట్టారు. ప్రభుత్వ కార్యాలయాలు, పార్లమెంటు భవనంలోని కొన్ని ఆఫీసులపై దాడికి దిగారు. ఆందోళనలు ఉధృతమవ్వడంతో ప్రభుత్వం అణచివేతకు సిద్ధమైంది. నిరసనకారులపైకి బాష్పవాయువు, జల ఫిరంగులను ప్రయోగించింది. శుక్ర, శనివారాల్లో జరిగిన నిరసనల్లో 50మంది చనిపోగా.. వేలాది మంది గాయపడ్డారని అధికారులు తెలిపారు. అక్టోబర్ 1న మొదలైన ఈ నిరసనలు.. గత గురువారం రాత్రికి తీవ్రరూపం దాల్చాయి. కాగా ఈ ఆందోళనల్లో ఇప్పటివరకూ 205మంది మరణించినట్టు సమాచారం.

# పెను తుఫాన్‌గా 'క్యార్'

కర్ణాటకకు భారీ వర్ష సూచన

**న్యూఢిల్లీ:** వచ్చే 24 గంటల్లో 'క్యార్' పెను తుఫాన్‌గా మారనుందని భారత వాతావరణ విభాగం శనివారం వెల్లడించింది. దక్షిణ కర్ణాటక, ఉత్తర కర్ణాటకతోపాటు ఆ రాష్ట్ర తీర ప్రాంతాల్లో ఉరుములతో కూడిన వర్షాలు కురుస్తాయని తెలిపింది. మహారాష్ట్రలోని రత్నగిరికి 190 కి.మీ., ముంబైకి దక్షిణ ఆగ్నేయంగా 330 కి.మీ దూరంలో క్యార్ తుఫాన్ కేంద్రీకృతమై ఉన్నదని పేర్కొంది. వచ్చే ఐదు రోజుల్లో ఇది ఒమన్‌వైపు కదిలే అవకాశం ఉన్నదని తెలిపింది. క్యార్ తుఫాన్ కారణంగా శనివారం గోవాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్న ఐఎండీ హెచ్చరికల నేపథ్యంలో సముద్రంలో చేపల వేటకు వెళ్లవద్దని మత్స్యకారులకు అధికారులు హెచ్చరించారు. అరేబియా సముద్రంలో ఏర్పడిన అల్పపీడనం శుక్రవారం తెల్లవారుజామున తుఫాన్‌గా మారిన విషయం తెలిసిందే. దీంతో తీరప్రాంతంలోని రత్నగిరి, సింధుదుర్గ్‌లో భారీ వర్షాలు కురుస్తాయని ఐఎండీ హెచ్చరించింది.


మంగళూరు వద్ద జాలర్లను రక్షిస్తున్న నేవీ సిబ్బంది

## జైలులో నళిని నిరాహార దీక్ష

తనను, తన భర్తను విడుదల చేయాలని డిమాండ్

**చెన్నై:** మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ హత్య కేసులో దోషి అయిన నళిని వేలూరు జైల్లో నిరాహార దీక్షకు దిగారు. హత్య కేసులో తాను, తన భర్త 28 ఏండ్లకుపైగా జైలుశిక్ష అనుభవిస్తున్నామని, కాబట్టి తమను వెంటనే విడుదల చేయాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆమె జైలు అధికారులకు ఓ లేఖ రాస్తూ శుక్రవారం రాత్రి నుంచి నిరహారదీక్షకు దిగానని పేర్కొన్నారు. తమను విడుదల చేయాలంటూ గతంలో తమిళనాడు ప్రభుత్వానికి పలుసార్లు విజ్ఞప్తి చేశామని గుర్తుచేశారు. తమ కుమార్తెకు గత 28 ఏండ్ల నుంచి దూరంగా ఉంటున్నామని, ఆమె వివాహ ఏర్పాట్ల కోసం ఇటీవల పెరోల్‌పై విడుదలయ్యానని చెప్పారు.

# సంస్కరణలతోనే వృద్ధి

ప్రపంచ బ్యాంక్ అధ్యక్షుడు డేవిడ్ మల్పాస్



**న్యూఢిల్లీ, అక్టోబర్ 26:** అంతర్జాతీయ ప్రతికూల పరిస్థితుల వల్లే భారత్‌లో ఆర్థిక మందగమనం అని ప్రపంచ బ్యాంక్ అధ్యక్షుడు డేవిడ్ మల్పాస్ అభిప్రాయపడ్డారు. మరిన్ని సంస్కరణలు, నూతన ఆవిష్కరణలు.. గాడి తప్పిన దేశ జీడీపీని సరైన దిశలో పెట్టగలవన్నారు. ప్రస్తుతం భారత పర్యటనలో ఉన్న డేవిడ్.. శనివారం ఇక్కడ విలేకరులతో మాట్లాడారు. 2024–25 నాటికి దేశ ఆర్థిక వ్యవస్థను 5 లక్షల కోట్ల డాలర్లకు చేర్చాలన్న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ లక్ష్యం నెరవేరాలంటే ఆర్థిక రంగంలో కొత్త ఆవిష్కరణలు తప్పనిసరి అని సూచించారు. ఆర్థిక రంగంలో భారత్ ప్రగతిపథంలోనే వెళ్తున్నదని, అయినప్పటికీ బ్యాంకింగ్ రంగం ఇంకా మెరుగు పడాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. 'బ్యాంకింగ్ రంగం, కార్పొరేట్ బాండ్ మార్కెట్, మార్ట్‌గేజ్ మార్కెట్, బ్యాంకింగేతర ఆర్థిక సంస్థ (ఎన్‌బీఎఫ్‌సీ)ల నియంత్రణల్లో భారత్ ప్రగతిని సాధించాల్సి ఉన్నది' అన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2019–20) తొలి త్రైమాసికం (ఏప్రిల్–జూన్)లో దేశ వృద్ధిరేటు ఆరేండ్ల కనిష్ఠానికి పతనమైన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఇటీవల ప్రపంచ బ్యాంక్‌తోపాటు ఐఎంఎఫ్, ఇతర దేశ, విదేశీ రేటింగ్ ఏజెన్సీలు భారత జీడీపీ అంచనాల్ని కుదిస్తున్న సంగతీ విదితమే.

**ఆర్థిక సాయం చేస్తాం**

భారత్‌కు ప్రపంచ బ్యాంక్ నుంచి రుణ సాయం కొనసాగుతుందని డేవిడ్ మల్పాస్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ప్రస్తుతం 97 భారతీయ ప్రాజెక్టులకు 24 బిలియన్ డాలర్ల సాయాన్ని ప్రపంచ బ్యాంక్ అందిస్తున్నది. ఈ క్రమంలో ఏటా 5–6 బిలియన్ డాలర్ల నిధులు విడుదలయ్యే వీలుందన్నారు. మరోవైపు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌ను డేవిడ్ కలిశారు. ప్రధానితో సమావేశం సందర్భంగా మౌలిక రంగాభివృద్ధి, ఆర్థిక రంగ బలోపేతం, పౌర సేవలు తదితర అంశాలు చర్చకు వచ్చాయి.

## బీఎస్ఎన్ఎల్ దివాలీ ఆఫర్

**హైదరాబాద్, అక్టోబర్ 26:** ప్రభుత్వ రంగ టెలికం సంస్థ భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ (బీఎస్ఎన్ఎల్).. దీపావళి సందర్భంగా తమ కస్టమర్లకు అపరిమిత ఆఫర్లను ప్రకటించింది. తమ ల్యాండ్‌లైన్ ఫోన్, బ్రాడ్‌బాండ్ కస్టమర్లు ఉచిత కాల్స్ చేసుకోవచ్చని శనివారం ఓ ప్రకటనలో స్పష్టం చేసింది. దేశవ్యాప్తంగా ఉన్న తమ కుటుంబ సభ్యులు, మిత్రులు, శ్రేయోభిలాషులకు ఉచితంగా ఫోన్ చేసుకోవచ్చని వెల్లడించింది. ఈ నెల 27, 28 తేదీల్లో (48 గంటలు) ఈ ఆఫర్ చెల్లుబాటు అవుతుందన్నది. మరిన్ని వివరాల కోసం 1500 లేదా 18003451500 నెంబర్‌కు కాల్ చేయవచ్చని కస్టమర్లకు సూచించింది.

# మెప్పించని ఐసీఐసీఐ



క్యూ2లో 6 శాతం తగ్గిన లాభం

అధిక పన్నుల భారం, దిగజారిన రిటైల్ రుణాలు

**ముంబై, అక్టోబర్ 26:** ఐసీఐసీఐ బ్యాంక్ ఏకీకృత నికర లాభం ఈ ఆర్థిక సంవత్సరం (2019–20) రెండో త్రైమాసికం (జూలై–సెప్టెంబర్)లో గతంతో పోల్చితే 6.09 శాతం క్షీణించింది. రూ. 1,131.20 కోట్లుగా నమోదైంది. అంతకుముందు ఆర్థిక సంవత్సరం (2018–19) జూలై–సెప్టెంబర్‌లో ఇది రూ.1,204.62 కోట్లుగా ఉన్నది. స్టాండలోన్ ఆధారంగా ఈసారి లాభం రూ. 654.96 కోట్లుగా ఉంటే, పోయినసారి రూ.908.88 కోట్లుగా ఉన్నట్లు శనివారం బ్యాంక్ వర్గాలు స్పష్టం చేశాయి. కొత్త పన్ను విధానం కింది జరిపిన రూ.3,020.67 కోట్ల పన్ను చెల్లింపులు.. బ్యాంక్ లాభాన్ని ప్రభావితం చేసినట్లు పేర్కొన్నాయి. అయితే ఏకీకృత ఆదాయం మాత్రం 17.26 శాతం పెరిగి రూ.37,424.78 కోట్లకు చేరింది. నిరుడు ఇది రూ.31,914.82 కోట్లుగానే ఉన్నది. స్టాండలోన్ ఆధారంగా ఈసారి రూ. 22,759.52 కోట్లుగా, క్రిందటిసారి రూ. 18,262.12 కోట్లుగా నమోదైంది. 24.62 శాతం పెరిగినట్లైంది. కాగా, మొండి బకాయిలు (స్థూల నిరర్థక ఆస్తులు లేదా ఎన్‌పీఏ) గతంతో పోల్చితే ఈ జూలై–సెప్టెంబర్ వ్యవధిలో 8.54 శాతం నుంచి 6.37 శాతానికి దిగివచ్చాయి. రూ.3,100 కోట్ల నుంచి రూ.2,482 కోట్లకు తగ్గాయి. నికర నిరర్థక ఆస్తులు కూడా 3.65 శాతం నుంచి 1.60 శాతానికి తగ్గుముఖం పట్టాయని బ్యాంక్ స్పష్టం చేసింది. మరోవైపు రిటైల్ రుణాలు కూడా క్షీణించాయి. ఆర్థిక మందగమన పరిస్థితుల నడుమ రుణాల పంపిణీ నెమ్మదించిన విషయం తెలిసిందే. దీంతో బ్యాంకర్ల వ్యాపారంపై ఈ ప్రభావం స్పష్టంగా కనిపిస్తున్నది.

**ఆకట్టుకున్న ఫైజర్**

న్యూఢిల్లీ: ఔషధ రంగ సంస్థ ఫైజర్ లిమిటెడ్ నికర లాభం ఈ సెప్టెంబర్ 30తో ముగిసిన మూడు నెలల కాలంలో 61.01 శాతం పెరిగింది. 154.25 కోట్లుగా నమోదైంది. గతేడాది ఇదే వ్యవధిలో రూ.95.80 కోట్లుగా ఉన్నది. ఆదాయం ఈసారి రూ. 567.06 కోట్లుగా, పోయినసారి రూ.519.74 కోట్లుగా ఉందని సంస్థ బాంబే స్టాక్ ఎక్స్చేంజ్‌కు శనివారం తెలియజేసింది. ఇక సమీక్ష కాలంలో ఖర్చులు రూ. 430.63 కోట్లుగా ఉన్నాయి. నిరుడు రూ.407.92 కోట్లుగా ఉన్నాయి.

# చిల్లర ధారపోసి కొన్నాడు!

రూ.83 వేల నాణేలతో యాక్టివాను దక్కించుకున్న మధ్యప్రదేశ్ వాసి

మూడు గంటలపాటు లెక్కించిన హోండా డీలర్



చిల్లర డబ్బులతో రాకేశ్ కుమార్ గుప్తా



**భోపాల్, అక్టోబర్ 26:** హోండా యాక్టీవాపై మనసుపడ్డ ఓ వ్యక్తి.. షోరూంలో చిల్లర సంచులను గుమ్మరించాడు. ఆశ పడినట్లే ఆ వ్యక్తి యాక్టివాను దక్కించుకోగా.. షోరూం సిబ్బందికి మాత్రం ఆ చిల్లరను లెక్కించలేక ఆయాసం వచ్చింది. వినడానికి వింతగా, చూడటానికి కొత్తగా ఉన్న ఈ ఆసక్తికర ఘటన.. మధ్యప్రదేశ్‌లోని సత్నా జిల్లాలో జరిగింది. ఇటీవలే మార్కెట్‌లోకి విడుదలైన హోండా యాక్టివా 125 నూతన ఎడిషన్.. రాకేశ్ కుమార్ గుప్తాకు తెగ నచ్చేసింది. శుభప్రదమైన దీపావళి పండుగ సమయం కూడా కావడంతో వెంటనే డబ్బులు తీసుకుని పన్నా నాకాలోని కృష్ణా హోండా డీలర్‌షిప్‌కు చేరుకున్నాడు. అయితే రాకేశ్‌ను చూసి షోరూం సిబ్బంది ఆశ్చర్యపోగా, అతని దగ్గర అంతా చిల్లర పైసలే ఉన్నాయి మరి. దీంతో కస్టమర్ వచ్చారన్న ఆనందం.. చిల్లర సంచులను చూసి దుఃఖం ఒకేసారి డీలర్‌కు వచ్చినట్లైంది. చిల్లర డబ్బుల్లో ఎక్కువగా రూ.5, 10 నాణేలు ఉండగా, మొత్తం రూ.83 వేలు (ఆన్–రోడ్ ధర) ఇచ్చి నచ్చిన వాహనాన్ని సొంతం చేసుకున్నాడు. అయితే ఈ చిల్లరను లెక్కించేందుకు షోరూం సిబ్బందికి మాత్రం ముచ్చెమటలు పట్టాయి. లెక్క పూర్తయ్యేసరికి మూడు గంటలకు పైగా సమయం పట్టింది. హోండా మోటార్‌సైకిల్స్ అండ్ స్కూటర్స్ ఇండియా (హెచ్ఎంఎస్ఐ) ఈ యాక్టివాను బీఎస్–6 శ్రేణిలో మార్కెట్‌కు పరిచయం చేయగా, మూడు వేరియంట్లలో ఇది లభిస్తున్నది. ఢిల్లీ ఎక్స్‌షోరూం ప్రకారం వీటి ధరలు వరుసగా రూ.67,490, రూ.70,990, రూ.74,490గా ఉన్నాయి.

# రూ.77 వేల కోట్లు

సెన్సెక్స్ టాప్-10 సంస్థల్లో పెరిగిన ఏడింటి విలువ



**న్యూఢిల్లీ, అక్టోబర్ 26:** బాంబే స్టాక్ ఎక్స్చేంజ్ సూచీ సెన్సెక్స్‌లోని టాప్–10 సంస్థల్లో ఏడింటి మార్కెట్ విలువ గత వారం రూ.76,998.4 కోట్లు ఎగిసింది. దేశీయ ఐటీ రంగ దిగ్గజం టీసీఎస్ మదుపరుల సంపద రూ.25,403.64 కోట్లు ఎగబాకింది. దీంతో రూ.7,97,400.51 కోట్లను తాకింది. దేశంలోనే రెండో అతిపెద్ద ప్రైవేట్ రంగ బ్యాంకింగ్ సంస్థ ఐసీఐసీఐ బ్యాంక్ మార్కెట్ విలువ రూ.20,271.2 కోట్లు పెరిగి రూ.3,03,054.59 కోట్లకు చేరింది. ప్రభుత్వ రంగ బ్యాంకింగ్ దిగ్గజం ఎస్బీఐ కూడా రూ. 10,664.91 కోట్లు అందుకుని రూ.2,51,317.06 కోట్ల వద్ద నిలిచింది. మార్కెట్ లీడర్ రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ (ఆర్ఐఎల్) సైతం రూ.9,762.29 కోట్లు అందిపుచ్చుకుని రూ.9,06,941.76 కోట్లుగా నమోదైంది. అలాగే హిందుస్థాన్ యునిలివర్ లిమిటెడ్ (హెచ్‌యూఎల్) మార్కెట్ విలువ రూ. 7,934.03 కోట్లు పెరిగి రూ.4,63,886.75 కోట్లకు, ఐటీసీ రూ.1,658.68 కోట్లు వృద్ధి చెంది రూ.3,04,520.66 కోట్లకు, హెచ్‌డీఎఫ్‌సీ లిమిటెడ్ రూ. 1,303.65 కోట్లు అందుకుని రూ. 3,63,105.62 కోట్లుగా ఉన్నది. అయితే ఇన్ఫోసిస్ సీఈవో సలీల్ పరేఖ్ వ్యవహారంతో ఆ సంస్థ షేర్ల విలువ భారీగా పడిపోతున్న క్రమంలో దాని మార్కెట్ విలువ ఏకంగా రూ.55,921.5 కోట్లు పతనమైంది. దీంతో రూ.2,73,830.43 కోట్లకు ఇన్ఫీ మార్కెట్ విలువ పరిమితమైంది. అలాగే కొటక్ మహీంద్రా బ్యాంక్ రూ.5,262.13 కోట్లు చేజార్చుకుని రూ.3,03,293.39 కోట్లకు, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ రూ.273.54 కోట్లు తగ్గి రూ.6,72,192.76 కోట్లకు దిగివచ్చాయి. ప్రస్తుతం సెన్సెక్స్ టాప్–10 సంస్థల్లో రిలయన్స్ మొదటి స్థానంలో ఉండగా, తర్వాతి స్థానాల్లో వరుసగా టీసీఎస్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, హెచ్‌యూఎల్, హెచ్‌డీఎఫ్‌సీ, ఐటీసీ, కొటక్ మహీంద్రా బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్, ఇన్ఫోసిస్, ఎస్బీఐ ఉన్నాయి. గత వారం సెన్సెక్స్ 240.32 పాయింట్లు నష్టపోయిన విషయం తెలిసిందే.

**నేడు మూరత్ ట్రేడింగ్**

దీపావళి సందర్భంగా దేశీయ స్టాక్ మార్కెట్లలో ఆదివారం మూరత్ ట్రేడింగ్ జరుగనున్నది. ఇటు బాంబే స్టాక్ ఎక్స్చేంజ్ (బీఎస్ఈ), అటు నేషనల్ స్టాక్ ఎక్స్చేంజ్ (ఎన్ఎస్ఈ)ల్లో సాయంత్రం 6:15 గంటల నుంచి రాత్రి 7:15 గంటల వరకు గంటపాటు ప్రత్యేక ట్రేడింగ్‌ను నిర్వహించనున్నారు. తద్వారా సంవత్ 2076 (కొత్త సంవత్సరం)కు నాంది పలుకనున్నారు. ఇక సోమవారం మార్కెట్లకు సెలవు కాగా, మంగళవారం యథాతథంగా ప్రారంభం కానున్నాయి. 2075లో సెన్సెక్స్ 4,306.47 పాయింట్లు, నిఫ్టీ 1,131.85 పాయింట్లు పుంజుకున్న సంగతి విదితమే.

## రెడ్డీస్ శ్రీకాకుళం ప్లాంట్‌లో యూఎస్ఎఫ్‌డీఏ తనిఖీలు



**న్యూఢిల్లీ, అక్టోబర్ 26:** దేశీయ ఔషధ రంగ దిగ్గజం డాక్టర్ రెడ్డీస్‌కు చెందిన శ్రీకాకుళం ప్లాంట్‌లో అమెరికా ఆహార, ఔషధ రెగ్యులేటర్ (యూఎస్ఎఫ్‌డీఏ) తనిఖీలు నిర్వహించింది. ఈ సందర్భంగా అధికారుల నుంచి 4 సూచనలు అందుకున్నట్లు శనివారం రెడ్డీస్ తెలిపింది. శుక్రవారం తనిఖీలు పూర్తయ్యాయని హైదరాబాద్ కేంద్రంగా నడుస్తున్న ఈ సంస్థ వెల్లడించింది. కాగా, నిర్దేశిత గడువులోగా యూఎస్ఎఫ్‌డీఏ వ్యక్తం చేసిన ఆందోళనలకు సమాధానం చెబుతామని ఓ ప్రకటనలో డాక్టర్ రెడ్డీస్ స్పష్టం చేసింది. తనిఖీల అనంతరం 483 ఫామ్ జారీ అయ్యిందని, అందులో పరిశీలనాధికారి 4 పరిశీలనల్ని ఇచ్చారని తెలిపింది.


## www.prabhakarreddymatrimony.com



22 సంవత్సరాల అనుభవం అన్ని కులములు 1వ, 2వ, లేట్, India/Abroad
Email: prabhakarpinnama@gmail.com
P. Prabhakar Reddy, M.Com., L.B. Nagar, Hyderabad
Cell No. 9391198332 (W) 9059430595
Branch Office: దిల్‌సుఖ్‌నగర్, సెల్ నం: 63008 65815
www.bcmatrimony.in - 8919664670
రైతు బిడ్డలకు ఉచితంగా సంబంధాలు చూపబడును

**వధువు కావలెను**

★రెడ్డి: 29Y/ 5'11"/MS-USA/ SWE/ 140K/ 10Crs ఆస్తి గల వరుడుకు వధువు కావలెను. 9391198332 www.prabhakarreddymatrimony.com

★రెడ్డి: 28Y/ 5'10"/MS-USA/ SWE/ 120K, 15Crs ఆస్తి గల వరుడుకు వధువు కావలెను. 9391198332 www.prabhakarreddymatrimony.com

★రెడ్డి: 29Y/ 5'10"/B.Tech/ SWE/ 25LkshP/A/ 25Crs ఆస్తి గల వరుడుకు వధువు కావలెను. 9391198332 www.prabhakarreddymatrimony.com

★రెడ్డి: 28Y/ 5'11"/M.Tech/ SWE/ 20LkshP/A/ 15Cr ఆస్తి గల వరుడుకు వధువు కావలెను. 9391198332 www.prabhakarreddymatrimony.com

★రెడ్డి: 29Y/ 5'11"/MBBS/ Doctor/ 30 Lksh P/A/ 20Crs ఆస్తి గల వరుడుకు వధువు కావలెను. 9391198332 www.prabhakarreddymatrimony.com

★రెడ్డి: 28Y/ 5'10"/MBBS/ Doctor/ 24 Lksh P/A / 15Crs ఆస్తి గల వరుడుకు వధువు కావలెను. 9391198332 www.prabhakarreddymatrimony.com

★పద్మశాలి: 28Y/ 5'8"/B.Tech/ Govtjob/ 50,000 P/M / 6Crs ఆస్తి గల వరుడుకు వధువు కావలెను. 9391198332 www.prabhakarreddymatrimony.com

★మున్నూరుకాపు: 27Y/ 5'9"/B.Tech/ SWE/ 40,000 P/M, 4Crs ఆస్తి గల వరుడుకు వధువు కావలెను. 9391198332 www.prabhakarreddymatrimony.com

★యాదవ్: 28Y/ 5'8"/Degree/ Pvt job/ 20,000 P/M /2Crs. ఆస్తి గల వరుడుకు వధువు కావలెను. 9391198332 www.prabhakarreddymatrimony.com

★ముదిరాజ్: 27Y/ 5'7"/B.Tech/ SWE/30,000 P/M/3Crs ఆస్తి గల వరుడుకు వధువు కావలెను. 9391198332 www.prabhakarreddymatrimony.com

★వెలమ: 29Y/ 5'9"/Degree/ Pvt Job/ 25,000 P/M/ 4Crs ఆస్తి గల వరుడుకు వధువు కావలెను. 9391198332 www.prabhakarreddymatrimony.com

★విశ్వ బ్రాహ్మణ్: 28Y/ 5'9"/Degree/Pvt Job/30,000 P/M / 4Crs. ఆస్తి గల వరుడుకు వధువు కావలెను. 9391198332 www.prabhakarreddymatrimony.com

★ముస్లిం: 29Y/ 5'8"/B.Tech/ SWE/ 40,000 P/M/ 3Crs ఆస్తి గల వరుడుకు వధువు కావలెను. 9391198332 www.prabhakarreddymatrimony.com

★గౌడ్స్: 28Y/ 5'9"/Degree/ Pvt Job/ 25,000 P/M / 2Crs. ఆస్తి గల వరుడుకు వధువు కావలెను. 9391198332 www.prabhakarreddymatrimony.com

★ST:– 28Y/ 5'7"/B.Tech/ SWE/ 30,000 P/M/ 3Crs. ఆస్తి గల వరుడుకు వధువు కావలెను. 9391198332 www.prabhakarreddymatrimony.com

★SC మాదిగ: 27Y/ 5'7"/Degree/ Govt job/ 1Lksh P/M /2Crs. ఆస్తి గల వరుడుకు వధువు కావలెను. 9391198332 www.prabhakarreddymatrimony.com

★నాయి బ్రాహ్మణ్: 28Y/ 5'9"/B.Tech/ SWE/ 30,000 P/M / 3Crs. ఆస్తి గల వరుడుకు వధువు కావలెను. 9391198332. www.prabhakarreddymatrimony.com

★రెడ్డి రెండవ పెళ్ళి: 32Y/ 5'10"/Degree Govt Job/ 70,000 P/M/ 6Crs. ఆస్తి గల వరుడుకు వధువు కావలెను. 9391198332 www.prabhakarreddymatrimony.com

★రెడ్డి రెండవ పెళ్ళి: 31Y/ 5'9"/Degree / Govt Job/ 60,000 P/M/ 8Crs. ఆస్తి గల వరుడుకు వధువు కావలెను. 9391198332 www.prabhakarreddymatrimony.com

★పద్మశాలి రెండవ పెళ్ళి: 29Y/ 5'10"/ B.Tech / SWE / 30,000 P/M/ 3Crs. ఆస్తి గల వరుడుకు వధువు కావలెను. 9391198332 www.prabhakarreddymatrimony.com

**వరుడు కావలెను**

★రెడ్డి: 25Y/ 5'5"/MS-USA/ SWE/ 120K / 20Crs. ఆస్తి గల వధువుకు వరుడు కావలెను. 9059430595 www.prabhakarreddymatrimony.com

★రెడ్డి: 24Y/ 5'5"/MS-USA/ SWE/ 110K / 15Crs. ఆస్తి గల వధువుకు వరుడు కావలెను. 9059430595 www.prabhakarreddymatrimony.com

★రెడ్డి: 25Y/5'5"/B.Tech/Govt-job/ 50,000P/M/ 10Crs. ఆస్తి గల వధువుకు వరుడు కావలెను. 9059430595 www.prabhakarreddymatrimony.com

★రెడ్డి: 24Y/ 5'4"/B.Tech/ SWE/ 20,000 P/M / 10Crs. ఆస్తి గల వధువుకు వరుడు కావలెను. 9059430595 www.prabhakarreddymatrimony.com

★రెడ్డి: 25Y/ 5'6"/MBBS/ Doctor/ 1Lksh P/M / 8Crs. ఆస్తి గల వధువుకు వరుడు కావలెను. 9059430595 www.prabhakarreddymatrimony.com

★రెడ్డి: 26Y/ 5'5"/MBBS/ Doctor/ 2Lksh P/M / 10Crs. ఆస్తి గల వధువుకు వరుడు కావలెను. 9059430595 www.prabhakarreddymatrimony.com

★మున్నూరుకాపు:24Y/ 5'5"/B.Tech/ SWE/ 40,000 P/M / 3Crs. ఆస్తి గల వధువుకు వరుడు కావలెను. 9059430595 www.prabhakarreddymatrimony.com

★గౌడ్స్: 23Y/ 5'3"/B.Tech/ SWE/ 20,000 P/M / 2Crs. ఆస్తి గల వధువుకు వరుడు కావలెను. 9059430595 www.prabhakarreddymatrimony.com

★పద్మశాలి: 25Y/ 5'5"/B.Tech/ Govt Job / 40,000 P/M / 3Crs. ఆస్తి గల వధువుకు వరుడు కావలెను. 9059430595 www.prabhakarreddymatrimony.com

★ముదిరాజ్: 24Y/ 5'4"/Degree/ PVT JOB/ 20,000 P/M / 2Crs. ఆస్తి గల వధువుకు వరుడు కావలెను. 9059430595 www.prabhakarreddymatrimony.com

★ముస్లిం: 23Y/ 5'3"/B.Tech/ SWE/ 25,000 P/M / 2Crs. ఆస్తి గల వధువుకు వరుడు కావలెను. 9059430595 www.prabhakarreddymatrimony.com

★బ్రాహ్మణ్: 25Y/ 5'5"/B.Tech/ SWE/ 30,000 P/M / 3Crs. ఆస్తి గల వధువుకు వరుడు కావలెను. 9059430595 www.prabhakarreddymatrimony.com

★విశ్వబ్రాహ్మణ్: 26Y/ 5'5"/B.Tech/ SWE/ 25,000 P/M / 2Crs. ఆస్తి గల వధువుకు వరుడు కావలెను. 9059430595 www.prabhakarreddymatrimony.com

★యాదవ్: 25Y/ 5'5"/M.Tech/Professior / 20,000 P/M / 5Crs. ఆస్తి గల వధువుకు వరుడు కావలెను. 9059430595 www.prabhakarreddymatrimony.com

★ST : 24Y/ 5'4"/Degree/ Pvt Job/ 20,000 P/M / 15,000 P/M 2Crs. ఆస్తి గల వధువుకు వరుడు కావలెను. 9059430595 www.prabhakarreddymatrimony.com

★SC మాదిగ: 24Y/ 5'3"/B-tech/ SWE 30,000 P/M / 3Crs. ఆస్తి గల వధువుకు వరుడు కావలెను. 9059430595 www.prabhakarreddymatrimony.com

★వెలమ: 25Y/ 5'5"/Degree/ Pvt Job/ 20,000 P/M / 2Crs. ఆస్తి గల వధువుకు వరుడు కావలెను. 9059430595 www.prabhakarreddymatrimony.com

★రెడ్డి రెండవ పెళ్ళి: 29Y/ 5'5"/MS USA/ SWE/ 100K/ 6Crs. ఆస్తి గల వధువుకు వరుడు కావలెను. 9059430595 www.prabhakarreddymatrimony.com

★రెడ్డి రెండవ పెళ్ళి: 28Y/ 5'5"/B.Tech/ / SWE/ 40,000 P/M/ 5Crs. ఆస్తి గల వధువుకు వరుడు కావలెను. 9059430595 www.prabhakarreddymatrimony.com

★మున్నూరుకాపు రెండవ పెళ్ళి: 27Y/ 5'6"/ Degree /Pvt job/ 20,000 P/M/ 2Crs. ఆస్తి గల వధువుకు వరుడు కావలెను. 9059430595 www.prabhakarreddymatrimony.com

## శక్తి శ్రీ రెడ్డి మ్యారేజ్ హెల్ప్ లైన్



దేశిరెడ్డి శోభారెడ్డి MBA

తెలంగాణ రెడ్డి వధూవరుల వివాహ సంబంధాలకై సంప్రదించండి
Flat No. 201, 2nd Floor, Sheshadri Heights Apartment, Opp: SLMS Hospital, Nagole "X" Road, Hyderabad.
73968 91999

**వధువు కావలెను**

★రెడ్డి: 30Yrs, 5'11", MS, USA,H1, I 140, Fair, SWE గల వరునికి తగిన వధువు కావలెను. 7396891999

★రెడ్డి: 31Yrs, 5'9", MS, Fair, SWE, 10Crs గల వరునికి తగిన వధువు కావలెను. 7396891999

★రెడ్డి: 29Yrs, 5'11", MS, USA, H1, 15Crs, Fair, SWE, గల వరునికి తగిన వధువు కావలెను. 7396891999

★రెడ్డి: 32Yrs, 5'11", MS, USA, SWE, H1, 50Crs, Fair గల వరునికి తగిన వధువు కావలెను. 7396891999

★రెడ్డి: 30Yrs, 6'0", B-Tech, SWE, 20LPA, 10Cr, Fair గల వరునికి తగిన వధువు కావలెను. 7396891999

★రెడ్డి: 31Yrs, 5'11", MS, Job Holder, Fair, గల వరునికి తగిన వధువు కావలెను. 7396891999

★రెడ్డి: 32Yrs, 5'7", MS, Job Holder, 20LPA, Fair గల వరునికి తగిన వధువు కావలెను. 7396891999

★రెడ్డి: 32Yrs, 5'10", M.Pharmacy, Job Holder, Fair గల వరునికి తగిన వధువు కావలెను. 7396891999

★రెడ్డి: 30Yrs, 5'10", M.Pharmacy, Job Holder, 10Crs, Fair గల వరునికి తగిన వధువు కావలెను. 7396891999

★రెడ్డి: 29Yrs, 6'1",B-Tech, SWE, Fair, 12Cr గల వరునికి తగిన వధువు కావలెను. 7396891999

**వరుడు కావలెను**

★రెడ్డి: 23Yrs,5'3", MBBS, Doctor, Fair, 2Crs గల వధువుకు తగిన వరుడు కావలెను. 9398618816

★రెడ్డి: 26Yrs,5'3",B-Tech, Fair, 2Crs గల వధువుకు USA వరుడు కావలెను. 9398618816

★రెడ్డి: 23Yrs, 5'4", Fair, BA, 5Crs గల వధువుకు తగిన వరుడు కావలెను. 9398618816

★రెడ్డి: 24Yrs, 5'8", B-Tech, Job Holder, Fair, 10Crs గల వధువుకు తగిన వరుడు కావలెను. 9398618816

★రెడ్డి: 34Yrs, 5'5", Fair, B-Tech, Job Holder, Well Settled గల వధువుకు తగిన వరుడు కావలెను. 9398618816

★రెడ్డి: 27Yrs, 5'7", B-Tech, Fair, 26Crs గల వధువుకు తగిన వరుడు కావలెను. 9398618816


★రెడ్డి: 26Yrs, 5'6", B-Tech, 10Crs, Fair గల వధువుకు తగిన వరుడు కావలెను. 9398618816

★రెడ్డి: 25Yrs, 5'4", B-Tech, SWE, Fair, గల వధువుకు తగిన వరుడు కావలెను. 9398618816

★రెడ్డి: 24Yrs, 5'4", MBA, Job Holder, 4Crs గల వధువుకు తగిన వరుడు కావలెను. 9398618816

★రెడ్డి: 31Yrs, 5'2", MSC, Job Holder, Fair, గల వధువుకు తగిన వరుడు కావలెను. 9398618816

## కోట్ల శ్రీనివాస్ మ్యారేజ్ బ్యూరో



కోట్ల శ్రీనివాస్

అన్ని కులముల డాక్టర్స్/ఇంజనీర్స్/Govt. Job/NRI/ Business/Pharmacy/MBA/MCA/B.Ed/ప్రథమ మరియు డైవర్సీ/విడో సరైన జీవిత భాగస్వామి కొరకు సంప్రదించండి: కోట్ల శ్రీనివాస్ మ్యారేజ్ బ్యూరో, P.No.178/1, రోడ్ నెం.6, ఎం.జె. కాలనీ (హనుమాన్ టెంపుల్, నియర్‌గాయత్రినగర్), మౌలాలి, హైదరాబాద్-40, ఫోన్: 9100357969, 8106303155, 9640876803, 9391265304, 9392493009

**వధువు కావలెను**

★రజక: 29Y/ 5'8"/ MBBS/ PG వరునికి MBBS/ PG వధువు కావలెను. కోట్ల శ్రీనివాస్ మ్యారేజ్ బ్యూరో ఫోన్: 8106303155, 9392493009

★రజక: 31Y/ 5'10"/ BDS/ Own Clinic వరునికి డిగ్రీ/ PG అందమైన వధువు కావలెను. కోట్ల శ్రీనివాస్ మ్యారేజ్ బ్యూరో ఫోన్: 8106303155, 9392493009

★కమ్మ: 30Y/ 5'9"/ MS/ USA/ 96000 K/PA వరునికి MS/ USA వధువు కావలెను. కోట్ల శ్రీనివాస్ మ్యారేజ్ బ్యూరో ఫోన్: 9100357969, 9392493009

★బ్రాహ్మణ: 31Y/ 5'7"/ M.Tech/ P.hD/ Asst. Professor/ 60000 P/M వరునికి B.Tech/ M.Tech/ Degree/ PG వధువు కావలెను. కోట్ల శ్రీనివాస్ మ్యారేజ్ బ్యూరో ఫోన్: 9100357969, 9392493009

★అన్ని కులముల డాక్టర్స్/ ఇంజనీర్స్/ Abroad/ Govt. Job/ డైవర్సీ/ విడో వధూవరుల వివాహ సంబంధాలకై సంప్రదించండి: కోట్ల శ్రీనివాస్ మ్యారేజ్ బ్యూరో ఫోన్: 9100357969, 9392493009

★క్రిస్టియన్ వధూవరుల వివాహ సంబంధాలకై సంప్రదించండి: కోట్ల శ్రీనివాస్ మ్యారేజ్ బ్యూరో ఫోన్: 9100357969, 9392493009

★రజక: 31Y/ 5'8"/ M.CA/ SWE/ 17 Lakhs P/A వరునికి B.Tech/ M.Tech/ MBBS వధువు కావలెను. కోట్ల శ్రీనివాస్ మ్యారేజ్ బ్యూరో ఫోన్: 9392493009, 8106303155

★రజక: 29Y/ 5'8"/ B.Tech/ Govt. Job వరునికి B.Tech/ M.Tech/ MBBS వధువు కావలెను. కోట్ల శ్రీనివాస్ మ్యారేజ్ బ్యూరో ఫోన్: 9392493009, 9100357969

★మాల/ మాదిగ/ క్రిస్టియన్/ హిందూ వధూవరుల వివాహ సంబంధాలకై సంప్రదించండి: కోట్ల శ్రీనివాస్ మ్యారేజ్ బ్యూరో ఫోన్: 8106303155, 9392493009

★నాయుడు/ కమ్మ/ రెడ్డి/ వెలమ/ యాదవ/ గౌడ్/ పద్మశాలి/ ముదిరాజ్/ బెస్త వధూవరుల వివాహ సంబంధాలకై సంప్రదించండి: కోట్ల శ్రీనివాస్ మ్యారేజ్ బ్యూరో ఫోన్: 9100357969, 8106303155

**వరుడు కావలెను**

★బ్రాహ్మణ/ మున్నూరుకాపు/ విశ్వబ్రాహ్మణ/ కుమ్మరి/ నాయిబ్రాహ్మణ/ రజక/ బెస్త వధూవరుల వివాహ సంబంధాలకై సంప్రదించండి: కోట్ల శ్రీనివాస్ మ్యారేజ్ బ్యూరో ఫోన్: 9392493009, 9391265304

★ముదిరాజ్ వధూవరుల వివాహ సంబంధాలకై సంప్రదించండి: కోట్ల శ్రీనివాస్ మ్యారేజ్ బ్యూరో ఫోన్: 8106303155, 9392493009, 9100357969

★కాపు: 31Y/ 5'5"/ B.Tech/ Cast No Bar వధువుకు USA/ SWE/ Well Settled వరుడు కావలెను. కోట్ల శ్రీనివాస్ మ్యారేజ్ బ్యూరో ఫోన్: 9100357969, 8106303155, 9392493009

★కమ్మ: 31Y/ 5'4"/ B.Tech/ BITS Pilani/ 40 Lakhs P/A వధువుకు M.Tech/ MS/ SWE/ Well Settled వరుడు కావలెను. కోట్ల శ్రీనివాస్ మ్యారేజ్ బ్యూరో ఫోన్: 8106303155, 9392493009, 9100357969

★రజక: 25Y/ 5'4"/ M.Tech/ IIT వధువుకు M.Tech/ MS/ USA వరుడు కావలెను. కోట్ల శ్రీనివాస్ మ్యారేజ్ బ్యూరో ఫోన్: 8106303155, 9392493009, 9100357969

★రజక డాక్టర్స్/ ఇంజనీర్స్/ Govt. Job/ Abroad/ B.Ed/ MBA/ వ్యాపారస్తులు/ Political వధూవరుల వివాహ సంబంధాలకై సంప్రదించండి: కోట్ల శ్రీనివాస్ మ్యారేజ్ బ్యూరో ఫోన్: 9100357969, 9392493009

★రజక: 26Y/ 5'2"/ IIM/ 18 Lakhs P/A వధువుకు B.Tech/ M.Tech/ Well Settled వరుడు కావలెను. కోట్ల శ్రీనివాస్ మ్యారేజ్ బ్యూరో ఫోన్: 8106303155, 9392493009, 9391265304

★రజక: 23Y/ 5'3"/ B.Tech/ అందమైన వధువుకు B.Tech/ M.Tech/ Govt. Job/ SWE వరుడు కావలెను. కోట్ల శ్రీనివాస్ మ్యారేజ్ బ్యూరో ఫోన్: 8106303155, 9392493009, 9391265304

★రజక: 27Y/ 5'3"/ B.Tech (IT)/ 20000 P/M వధువుకు B.Tech/ M.Tech/ SWE వరుడు కావలెను. కోట్ల శ్రీనివాస్ మ్యారేజ్ బ్యూరో ఫోన్: 8106303155, 9392493009

★రజక: 31Y/ 5'7"/ MS/ USA వధువుకు MS/USA వరుడు కావలెను. కోట్ల శ్రీనివాస్ మ్యారేజ్ బ్యూరో ఫోన్: 9100357969, 9392493009

## వైష్ణవి ఆర్యవైశ్య మ్యారేజ్ బ్యూరో

అందమైన ఆర్యవైశ్య వధూవరులకు సంప్రదించండి:
G-7, B-Block, Alliance Building, Beside Natraj Theatre, Opp: Mahbub College, Secunderabad-500 003.
Ph: 040-66512299, Cell:98493 52215
9849234728, 9246182216, 9966002215
www.vaishnaviaryavysa.com
vaishnavi_marriage@yahoo.co.in
e-mail: srinivasguptaoo@gmail.com

**వధువు కావలెను**

★ఆర్యవైశ్య : Software 30/ 5'10/ B.Tech/ TCS/ Hyd/ 7Lakhs PA/ 20Cr. వరునికి వధువు కావలెను. Cont: Vaishnavi Marriage Bureau 9849352215, 9849234728

★ఆర్యవైశ్య : Job Holder 28/ 5'9/ B.Com/ MNC/Cantral Govt, Employee/ 15 Lakhs PA/ 10Cr. వరునికి వధువు కావలెను. Cont: Vaishnavi Marriage Bureau 9849352215, 9849234728

★ఆర్యవైశ్య :30/5'9/M.S/Own Business Hyd/ 50Cr. వరునికి వధువు కావలెను. Cont: Vaishnavi Marriage Bureau 9849352215, 9849234728

★ఆర్యవైశ్య :28/5'10/B.Tech/BITS/ M.S/ Phd/ 50Cr. వరునికి వధువు కావలెను. Cont: Vaishnavi Marriage Bureau 9849352215, 9849234728

★ఆర్యవైశ్య : Software boy 30/ 5'8/ B.Tech/BITS/ MNC/Hyd/ 15 Lakhs PA/ 15Cr. వరునికి వధువు కావలెను. Cont: Vaishnavi Marriage Bureau 9849352215, 9849234728

★ఆర్యవైశ్య : Job Holder 30/ 5'11/ M.B.A/9 Lac's P.A/ MNC/Hyd/ 10Cr. వరునికి వధువు కావలెను. Cont: Vaishnavi Marriage Bureau 9849352215, 9849234728

★ఆర్యవైశ్య :25/5'8/B.Com/Own Industry/ 30Cr/ 3lac's/ Rental. వరునికి వధువు కావలెను. Cont: Vaishnavi Marriage Bureau 9849352215, 9849234728

★ఆర్యవైశ్య:30/5'8/B.Tech/Business/ 2Cr. వరునికి వధువు కావలెను. Cont: Vaishnavi Marriage Bureau 9849352215, 9849234728

★ఆర్యవైశ్య:28/5'7/B.Com/MNC/Hyd/ 9.5 Lac's P.A./ 4Cr. వరునికి వధువు కావలెను. Cont: Vaishnavi Marriage Bureau 9849352215, 9849234728

★ఆర్యవైశ్య:29/5'7/MBBS/Central Govt Job/ 50Cr. వరునికి వధువు కావలెను. Cont: Vaishnavi Marriage Bureau 9849352215, 9849234728

**వరుడు కావలెను**

★ఆర్యవైశ్య:26/4'10"/M.S/U.S.A/70K/ANY/ U.S.A Match. వధువుకు వరుడు కావలెను. Cont: Vaishnavi Marriage Bureau 9849352215, 9849234728

★ఆర్యవైశ్య :26/5'3"/B.Tech/5Cr any వధువుకు వరుడు కావలెను. Cont: Vaishnavi Marriage Bureau 9849352215, 9849234728

★ఆర్యవైశ్య:Software 23/5'5"/M.S/ MNC/Hyd/ 9Las P.A/ 3Cr. వధువుకు వరుడు కావలెను. Cont: Vaishnavi Marriage Bureau 9849352215, 9849234728

★ఆర్యవైశ్య:23/5'2"/MBA/ FAIR/10Cr. వధువుకు వరుడు కావలెను. Cont: Vaishnavi Marriage Bureau 9849352215, 9849234728

★ఆర్యవైశ్య :22/5'2"/B.Tech/V.Fair/ 2Cr. వధువుకు వరుడు కావలెను. Cont: Vaishnavi Marriage Bureau 9849352215, 9849234728

★ఆర్యవైశ్య:26/5'2"/MBBS/Doing M.S/3Cr any Doctor. వధువుకు వరుడు కావలెను. Cont: Vaishnavi Marriage Bureau 9849352215, 9849234728

★ఆర్యవైశ్య అందమైన 25/ 5'4"/ B.Com/ 2Cr. వధువుకు వరుడు కావలెను. Cont: Vaishnavi Marriage Bureau 9849352215, 9849234728

★ఆర్యవైశ్య:21/5'5"/B.Tech/only Daughter/ 10Cr. వధువుకు వరుడు కావలెను. Cont: Vaishnavi Marriage Bureau 9849352215, 9849234728

★ఆర్యవైశ్య :Software 24/5'6"/ MBA/MNC/ Hyd/ 4Lacs P.A/ వధువుకు వరుడు కావలెను. Cont: Vaishnavi Marriage Bureau 9849352215, 9849234728

★ఆర్యవైశ్య:30/5'7"/MBA/V.Fair/10Cr. వధువుకు వరుడు కావలెను. Cont: Vaishnavi Marriage Bureau 9849352215, 9849234728

## బాబురావు మ్యారేజ్ బ్యూరో

మాల, మాదిగ స్పెషల్: IAS, IPS, IRS, IES, Doctors, SWE, Govt.Job, విదేశీ, సంబంధాలకై సంప్రదించండి : H.No. 33-6-556, రంగశాయిపేట్, వరంగల్, జగిత్యాల, HYD. 7893013265, 9966621170.

**వరుడు కావలెను**

★మాదిగ హిందూ: Age: 27, Ht: 5'.6", R&B-A.E.E, Age: 25, Ht: 5'.3", B.Tech, MBA, SWE 18 లక్షలు, వధువుకు తగిన వరుడు కావలెను. ఫోన్: 9966621170.

★మాల హిందూ: Age: 27, Ht: 5'.5", MD.Pediatrics, Age: 28, Ht: 5.'3", MS.OBG, Age: 28, Ht: 5.'5", MD. Dermatology, వధువుకు తగిన వరుడు కావలెను. ఫోన్: 7893013265

★మాదిగ క్రిస్టియన్: Age: 24, Ht: 5.3", R.W.S.-A.E.E, Age: 30, Ht: 5'.4", Group-I Officer, Age: 29, Ht: 5'.6", MS. General Surgeon, వధువులకు తగిన వరులు కావలెను. ఫోన్: 7893013265.

★మాదిగ హిందూ: Age: 25, Ht: 5.3", TS. Genco-A.E, Age: 26, Ht: 5.5", GHMC-A.E.E, Age: 26, Ht: 5.5", RWS-A.E.E, వధువులకు తగిన వరులు కావలెను. ఫోన్: 7893013265.

★మాల హిందూ: Age: 28, Ht: 5.3", irrigation-A.E.E, Age: 25, Ht: 5.5", RWS-A.E.E, Age: 26, Ht: 5.3", B.Tech, USA H+1, వధువులకు తగిన వరులు కావలెను. ఫోన్: 7893013265.

★మాదిగ హిందూ : Age: 26, Ht: 5.'3", B.Tech(IIT), Scientist (ISRO), Age: 26, Ht: 5'.4", B.Tech, MS. USA H+1, వధువుకు తగిన వరుడు కావలెను. ఫోన్: 7893013265.

★మాల క్రిస్టియన్ : Age: 27, Ht: 5'.4", B.Tech, LIC-AAO, Age: 26, Ht: 5'.6", B.Tech, I.B.Officer, వధువుకు తగిన వరుడు కావలెను. ఫోన్: 7893013265.

★మాదిగ క్రిస్టియన్: Age: 28, Ht: 5.3", Syndicate Bank-P.O, Age: 27, Ht: 5.4", SBI-P.O, వధువులకు తగిన వరులు కావలెను. ఫోన్: 7893013265.

★మాల హిందూ: రెండవ సంబంధం: Age: 32, Ht: 5'.4", B.Tech, I.R.S.-Income Tax కమీషనర్, వధువుకు తగిన వరుడు కావలెను. ఫోన్: 7893013265.

★మాల హిందూ : Age: 29, Ht: 5.'4", M.Sc, S.I. సివిల్, Age: 28, Ht: 5'.3", M.Sc, A.O., వధువుకు తగిన వరుడు కావలెను. ఫోన్: 9966621170.

**వధువు కావలెను**

★మాల క్రిస్టియన్: Age: 29, Ht: 5.'9", B.Tech(IIT), CA, SWE 45లక్షలు, Age: 28, Ht: 5'.9", B.Tech(IIT), IES Railway, వరునికి తగిన వధువు కావలెను. ఫోన్: 7893013265.

★మాల హిందూ:– Age: 27, Ht: 5'.6", B.Tech (IIT), IRS, Age: 26, Ht: 5'.9", B.Tech (IIT), MBA (IIM), BPCL-Manager, వరునికి తగిన వధువు కావలెను. ఫోన్: 7893013265.

★మాల హిందూ: Age: 32, Ht: 5.9", IAS-Collector, Age: 32, Ht: 5.6", IRTS, Age: 30, Ht: 5.7", IRS, వరునికి తగిన వధువు కావలెను. ఫోన్: 7893013265.

★మాల క్రిస్టియన్ : Age: 28, Ht: 5'.9", I.R.S, Age: 27, Ht: 5.'9", B.Tech(IIT), MBA(IIM), 30లక్షలు, వరునికి తగిన వధువు కావలెను. ఫోన్: 7893013265.

★మాల హిందూ: Age: 29, Ht: 5.8", MD. General Medicine, Super Speciality, Age: 29, Ht: 5.7", MD. Peadiatrics, వరునికి తగిన వధువు కావలెను. ఫోన్: 7893013265.

★మాదిగ హిందూ: Age: 29, Ht: 5'.9", MD. General Medicine, Age: 28, Ht: 5.'6", TS. Transco-A.E, Age: 28, Ht: 5.'7", R.W.S-A.E.E, వరునికి తగిన వధువు కావలెను. ఫోన్: 7893013265.

★మాదిగ హిందూ:– Age: 30, Ht: 5'.7", SBI-Manager, Age: 29, Ht: 5'.7", B.Tech(IIT), MBA(IIM), SWE 25లక్షలు, వరునికి తగిన వధువు కావలెను. ఫోన్: 7893013265.

★మాదిగ క్రిస్టియన్:– Age: 26, Ht: 5'.10", Scientist (ISRO), Age: 30, Ht: 5'.9", Syndicate Bank-Manager, Age: 29, Ht: 5'.9", B.Tech(IIT), MBA(IIM), 20లక్షలు, వరునికి తగిన వధువు కావలెను. ఫోన్: 7893013265.

★మాదిగ:– Age: 32, Ht: 5'.8", B.Tech, I.A.S-Collector, Age: 30, Ht: 5'.8", MBBS, IPS-SP, వరునికి తగిన వధువు కావలెను. ఫోన్: 7893013265.

★మాల హిందూ:– Age: 28, Ht: 5'.9", T.S.Genco-A.E, Age: 30, Ht: 5'.8", SBI-Manager, Age: 27, Ht: 5'.9", B.Tech(IIT), MBA(IIM), SWE 25లక్షలు, వరునికి తగిన వధువు కావలెను. ఫోన్: 7893013265.



# రాష్ట్రస్థాయి బాస్కెట్ బాల్ టోర్నీ ప్రారంభం

**మహబూబ్‌నగర్ స్పోర్ట్స్:** రాష్ట్ర ప్రభుత్వం క్రీడాభివృద్ధికి అన్ని విధాలా కృషి చేస్తున్నదని రాష్ట్ర క్రీడా, పర్యాటక శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ పేర్కొన్నారు. శనివారం జిల్లా కేంద్రంలో రాష్ట్ర స్థాయి ఎస్‌జీఎఫ్ అండర్-19 బాల బాలికల బాస్కెట్‌బాల్ టోర్నీని జెడ్పీ చైర్‌పర్సన్ స్వర్ణ సుధాకర్ రెడ్డితో కలిసి మంత్రి శ్రీనివాస్‌గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అన్ని రంగాల అభివృద్ధికి కోసం సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారన్నారు. అంతర్జాతీయ స్థాయిలో రాణించిన క్రీడాకారులకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా ప్రోత్సాహం అందిస్తున్నదని చెప్పారు. బాలుర విభాగం తొలి మ్యాచ్‌లో కరీంనగర్ 44-29తో ఖమ్మంపై విజయం సాధించింది. మిగతా మ్యాచ్‌ల్లో పాలమూరు 40-10తో ఆదిలాబాద్‌పై, రంగారెడ్డి 47-20తో వరంగల్‌పై, హైదరాబాద్ 47-9తో నిజామాబాద్‌పై గెలిచాయి. ప్రారంభ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేశ్వర్ గౌడ్, డీవైఎస్‌వై సత్యవాణి, జనార్దన్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఆంజనేయులు, పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి బాస్కెట్ బాల్ పోటీలను ప్రారంభిస్తున్న రాష్ట్ర క్రీడా, పర్యాటక శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్




# నాన్నే నా సూపర్ హీరో



**ముంబై:** తన తండ్రి నిర్ణయాల వల్లే కెరీర్ ఇంత అద్భుతంగా సాగుతున్నదని టీమ్‌ఇండియా కెప్టెన్ విరాట్ కోహ్లీ అన్నాడు. ఎప్పటికీ తన సూపర్‌హీరో ఆయనే అని చెప్పాడు. కోహ్లీపై 'సూపర్ వీ' పేరుతో స్టార్‌స్పోర్ట్స్‌లో ఓ యానిమేటెడ్ సిరీస్ వచ్చే నెల 5న అతడి పుట్టిన రోజు సందర్భంగా ప్రారంభం కానుంది. శనివారం జరిగిన ఈ సిరీస్ ఆవిష్కరణ కార్యక్రమంలో కోహ్లీ పాల్గొని, తన చిన్ననాటి జ్ఞాపకాలను పంచుకున్నాడు. 'చాలా మంది మనకు స్ఫూర్తిని ఇవ్వొచ్చు. కానీ ప్రత్యక్ష ఉదాహరణగా నిలుస్తూ స్ఫూర్తి, ప్రేరణ కలిగించడం వేరు. నాకు ఆయన(నాన్న) ప్రత్యక్ష ఉదాహరణగా ఉంటూ ఎంతో ప్రేరణనిచ్చారు. నేను చిన్నప్పుడు క్రికెట్ ఆడుతున్నప్పుడు.. ఆయన తీసుకున్న నిర్ణయాలే నా కెరీర్‌ను నిర్దేశించాయి. సొంత కష్టంతోనే ముందుకు సాగాలని, మరో మార్గం లేదని నాకు ఆయన వ్యక్తిత్వం వల్లే అర్థమైంది. దానిపైనే ఎక్కువగా దృష్టి సారించా. అందుకే ఆయనే నా సూపర్ హీరో. ఒకవేళ నేను విజయం సాధిస్తే.. అది నా విధి. విఫలమైతే.. అవసరమైనంత కష్టపడలేదని అర్థం. దీన్ని అనుసరించే సాకులు వెతకడం మానేశా. నా జీవితంలో సాధించిన విజయాలన్నీ మా నాన్న వల్లే జరిగాయి' అని కోహ్లీ చెప్పాడు.

# భారత జోడీ.. అదుర్స్

## ఫ్రెంచ్ ఓపెన్ ఫైనల్లో సాత్విక్ - చిరాగ్ జోడీ

**పారిస్:** భారత షట్లర్లు సాత్విక్ సాయిరాజ్ రాంకీరెడ్డి - చిరాగ్ శెట్టి మరోసారి అదరగొట్టారు. ఫ్రెంచ్ ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నీ పురుషుల డబుల్స్ క్వార్టర్స్‌లో ప్రపంచ చాంపియన్ ద్వయాన్ని ఓడించిన భారత జోడీ.. తాజా సెమీస్‌లో ఐదో సీడ్ జపాన్ ప్లేయర్లను మట్టికరిపించి తుదిపోరులో అడుగుపెట్టింది. శనివారం ఇక్కడ జరిగిన పురుషుల డబుల్స్ సెమీస్‌లో 11వ ర్యాంకు సాత్విక్ - చిరాగ్ ద్వయం 21-11, 25-23 తేడాతో జపాన్ జోడీ హిరోయుకు ఇండో, యుతా వతనాబేపై హోరాహోరీ పోరులో విజయం సాధించింది. 50 నిమిషాల పాటు మ్యాచ్ సాగగా... ప్రారంభం నుంచే దూకుడు ప్రదర్శించిన భారత ద్వయం ఏ దశలోనూ వెనక్కి తగ్గలేదు. తొలి గేమ్‌లో 9-5 నుంచి 13-7కి చేరుకున్న రాంకీరెడ్డి జోడీ ఆ తర్వాత మరింత జోరు పెంచింది. జపాన్ ద్వయానికి చెమటలు పట్టిస్తూ స్మాష్‌లతో విరుచుకుపడింది. దీంతో తొలి గేమ్‌ను 21-11తో భారత ద్వయం గెలిచింది. రెండో గేమ్‌లో తొలుత 0-3తో వెనుక బడిన సాత్విక్ - చిరాగ్ జోడీ.. ఆ తర్వాత పుంజుకుంది. క్రమంగా ప్రత్యర్థి జపాన్ ద్వయం ఆధిక్యాన్ని తగ్గించింది. హోరాహోరీగా పోరాడి పైచేయి సాధించింది. 5-8తో వెనుకబడిన సమయంలో వరుసగా భారత షట్లర్లు ఆరుపాయింట్లు సాధించి... బ్రేక్ సమయానికి 11-8తో ముందంజలో నిలిచి సత్తా చాటారు. విరామం తర్వాత జపాన్ జోడీ పుంజుకోవడంతో స్కోర్లు 14-14తో సమమయ్యాయి. ఆ తర్వాత భారత ద్వయం పైచేయి సాధించి.. మ్యాచ్ పాయింట్ దాకా వెళ్లింది. అయితే వరుసగా రెండు పాయింట్లు కోల్పోవడంతో పాయింట్లు 20-20తో సమం కాగా.. ఆ తర్వాత ఇరు జోడీలు ఒక్కో పాయింట్ సాధించడంతో మ్యాచ్ రసవత్తరంగా మారింది. 23-23తో స్కోర్లు సమమైన సమయంలో భారత ద్వయం సాత్విక్ - చిరాగ్ జోడీ వరుసగా రెండు పాయింట్లు సాధించి 25-23తో రెండో గేమ్‌ను గెలిచి జయకేతనం ఎగురవేసి ఫ్రెంచ్ ఓపెన్ ఫైనల్లో అడుగుపెట్టింది. ఆదివారం జరిగే తుదిపోరులో ఇండినేషియా టాప్ సీడ్ జోడీ ఫెర్నాల్డీ గిడియోన్ - సంజయ సుకాముల్జోతో భారత ద్వయం టైటిల్ కోసం తలపడనుంది.





# దీపక్‌కు రజతం

**వుహాన్(చైనా):** ప్రపంచ మిలటరీ గేమ్స్‌లో భారత బాక్సర్ దీపక్ రజత పతకంతో మెరిశాడు. శనివారం జరిగిన పురుషుల లైట్ వెయిట్(46-49కి) విభాగం ఫైనల్లో దీపక్ 0-5 తేడాతో జుసుపోవ్ టెమిర్టాస్(కజకిస్థాన్) చేతిలో ఓటమి పాలయ్యాడు. ప్రత్యర్థికి పోటీనివ్వడంలో విఫలమైన దీపక్ రజతంతో సరిపెట్టుకున్నాడు. టెన్నిస్ కాంస్య పతక పోరులో శ్రీరామ్ బాలాజీ 6-2, 6-3తో ఫోమిన్ సెర్గె(ఉజ్బెకిస్థాన్)పై విజయం సాధించాడు. గంటా 20 నిమిషాల పాటు జరిగిన పోరులో వరుస సెట్లలో ఫోమిన్‌ను బాలాజీ చిత్తు చేశాడు. పురుషుల 1500మీటర్ల ఫైనల్లో జిన్సన్ జాన్సన్ 3:49:34 సెకన్ల టైమింగ్‌తో ఐదో స్థానంలో నిలిచాడు.

# కోహ్లీకి కుంబ్లే మద్దతు

**న్యూఢిల్లీ:** స్వదేశంలో జరిగే టెస్టు మ్యాచ్‌లకు ఐదు శాశ్వత కేంద్రాలు(మైదానాలు) ఉండాలన్న టీమ్‌ఇండియా కెప్టెన్ విరాట్ కోహ్లీ అభిప్రాయానికి.. స్పిన్ దిగ్గజం, మాజీ హెడ్‌కోచ్ అనిల్ కుంబ్లే మద్దతు తెలిపాడు. అలాగే 1980, 90 దశకాల్లో లాగా టెస్టు మ్యాచ్‌లను పండుగల సమయంలో నిర్దేశిత స్టేడియాల్లో నిర్వహించాలని బీసీసీఐకు సూచించాడు. 'టెస్టు క్రికెట్‌కు ఆదరణ పెంచే చర్యల్లో ఇదో దారి అనుకుంటున్నా. మ్యాచ్‌లను కొన్ని కేంద్రాలకు పరిమితం చేయడంతో పాటు మ్యాచ్ నిర్వహించే సమయం కూడా చాలా ముఖ్యం. పొంగల్ పండుగ సమయంలో చెన్నైలో గతంలో టెస్టు జరగడం చాలా మందికి గుర్తుండే ఉంటుంది. అలాగే సీజన్ ప్రారంభంలో ఢిల్లీ, బెంగళూరుతో పాటు ముంబైలో టెస్టులు జరగాలి. కోల్‌కతా సైతం సుదీర్ఘ ఫార్మాట్‌కు వేదికగా ఉండాలి' అని కుంబ్లే అభిప్రాయపడ్డాడు. తాను కోచ్‌గా ఉన్న సమయంలో ఇండోర్ టెస్టుకు ఎక్కువ మంది ప్రేక్షకులు వచ్చిన అంశాన్ని గుర్తు చేశాడు. డే అండ్ నైట్ టెస్టులు ప్రేక్షకులను ఆకట్టుకుంటాయని, కాకపోతే సగం మ్యాచ్‌కే ఎక్కువ మంది వచ్చే అవకాశముంటుందన్నాడు. మంచు కురిసే అవకాశం ఎక్కువగా ఉంటుంది కాబట్టి డే అండ్ నైట్ టెస్టులు నిర్వహించే టైం కూడా చాలా ముఖ్యమని కుంబ్లే అభిప్రాయపడ్డాడు.

# తమీమ్ స్థానంలో కయేస్

**ఢాకా:** భారత్‌తో త్వరలో మొదలయ్యే పర్యటనకు బంగ్లాదేశ్ సీనియర్ క్రికెటర్ తమీమ్ ఇక్బాల్ దూరమయ్యాడు. తమీమ్ భార్య రెండో సంతానానికి జన్మనివ్వబోతున్నందున అతను భారత పర్యటన నుంచి తప్పుకున్నట్లు బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు శనివారం ఒక ప్రకటనలో పేర్కొంది. తమీమ్‌కు బదులుగా ఇమ్రూస్ కయేస్‌ను బీసీబీ ఎంపిక చేసింది. 'టీ20 సిరీస్‌కు ఎంపికైన తమీమ్ ప్రస్తుతం పక్కటెముకల గాయంతో బాధపడుతున్నాడు. దీనికి తోడు అతని భార్య ప్రసవానికి సిద్ధంగా ఉంది. ఈ క్రమంలో టీ20 సిరీస్‌తో పాటు కోల్‌కతాలో జరిగే రెండో టెస్టుకు అందుబాటులో ఉండటం లేదు' అని చీఫ్ సెలెక్టర్ అబెదిన్ అన్నాడు

# నార్త్‌ఈస్ట్ బోణీ

## ఒడిశాపై 2-1తో విజయం

**గువాహటి:** ఇండియన్ సూపర్ లీగ్(ఐఎస్ఎల్) ఆరో సీజన్‌లో నార్‌ఈస్ట్ యునైటెడ్ ఎఫ్‌సీ బోణీ చేసింది. శనివారం జరిగిన మ్యాచ్‌లో నార్త్‌ఈస్ట్ జట్టు 2-1తో ఒడిశా ఎఫ్‌సీపై విజయం సాధించింది. మ్యాచ్ మొదలైన రెండో నిమిషంలోనే నార్త్‌ఈస్ట్ ఆటగాడు రదీమ్ గోల్ చేసి, జట్టుకు శుభారంభాన్ని అందించాడు. ఆ తర్వాత ఇరు జట్లు హోరాహోరీగా తలపడ్డాయి. ఓ దశలో ఒడిశా దూకుడుగా ఆడినా నార్త్‌ఈస్ట్ అడ్డుకోగలిగింది. దీంతో తొలి అర్ధభాగం ముగిసే సరికి నార్త్‌ఈస్ట్ 1-0తో ఆధిక్యాన్ని నిలబెట్టుకుంది. ఇక తర్వాత అర్ధభాగంలోనూ ఇదే తీరుకొనసాగింది. ఇరుజట్లు గోల్ కోసం తీవ్రంగా శ్రమించినా ప్రయత్నాలు ఫలించలేదు.

అయితే 71వ నిమిషంలో డియాగ్నే చాకచక్యంగా అందించిన పాస్‌ను సద్వినియోగం చేసుకున్న ఒడిశా ఆటగాడు షికో హర్నాండెజ్ మంచి ఫ్లిక్ షాట్‌తో గోల్ చేయడంతో స్కోర్లు సమమయ్యాయి. అయితే మ్యాచ్ ముగిసేందుకు ఆ రు నిమిషాల ముందు వచ్చిన పెనాల్టీ కార్నర్ అవకాశాన్ని నార్త్ ఈస్ట్ జట్టు స్టార్ అసామో గ్యాన్ సద్వినియోగం చేసుకొని గోల్ చేయడంతో ఆతిథ్య జట్టు విజయం సాధించింది.

# ధోనీ భవితవ్యంపై వ్యాఖ్యలా..!

**న్యూఢిల్లీ:** ధోనీ భవితవ్యంపై వ్యాఖ్యలు చేస్తున్న వారిపై టీమ్‌ఇండియా హెడ్‌కోచ్ రవి శాస్త్రి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాడు. మహీపై కామెంట్ చేస్తున్న వారిలో సగం మందికి కనీసం షూ లేస్ కూడా కట్టుకోవడం రాదని అన్నాడు. ధోనీ రిటైర్మెంట్‌పై ఎందుకు తొందర పడుతున్నారో తెలియడం లేదని శనివారం ఓ ఇంటర్వ్యూలో చెప్పాడు. 'ధోనీ గురించి మాట్లాడుతున్న వారిలో సగం మందికి షూ లేస్ కూడా కట్టుకోవడం కూడా రాదు. అతడు దేశం కోసం సాధించిన విజయాలను చూడండి. మహీ రిటైర్ కావాలని కొందరు ఎందుకు తొందరపడుతున్నారో..? వారికి మాట్లాడేందుకు విషయాలేమీ లేకపోయి ఉండొచ్చు. మహీ ఆటకు వీడ్కోలు పలుకుతాడని అందరికీ తెలుసు. ఎప్పుడు జరుగుతుందో జరగనీయాలి. రిటైర్మెంట్‌పై మాట్లాడడం ధోనీని అగౌరవ పరిచినట్టు అవుతుంది. అతను 15ఏండ్ల పాటు భారత్ తరపున ఆడాడు.. ఏది సరైందో అతడికి తెలుసనుకుంటున్నా. టెస్టుల నుంచి వైదొలిగినప్పుడు అతడు ఏం చెప్పాడో మరిచిపోయారా? టెస్టు కీపర్‌గా వృద్ధిమాన్ సహ పూర్తిగా సిద్ధమయ్యాడని చెప్పి మహీ సుదీర్ఘ ఫార్మాట్ నుంచి వైదొలిగాడు. జట్టుకు అతనెప్పుడూ వెన్నంటే ఉంటాడు. ఎప్పుడూ ఆలోచనలను పంచుకుంటాడు, సూచనలిస్తాడు' అని శాస్త్రి చెప్పాడు. ఈ ఏడాది ప్రపంచకప్ ముగిసినప్పటి నుంచి ధోనీ రిటైరవుతాడంటూ ఊహాగానాలు వెలువడుతున్న సంగతి తెలిసిందే.

## బీసీసీఐ లేకుంటే

# ఐసీసీ లేదు

### కేంద్ర సహాయ మంత్రి అనురాగ్ ఠాకూర్

**హమీర్‌పూర్(హిమాచల్ ప్రదేశ్):** బీసీసీఐ సాయం లేకుంటే అంతర్జాతీయ క్రికెట్ మండలి(ఐసీసీ) మనుగడ ఎక్కడిదని కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి, బీసీసీఐ మాజీ అధ్యక్షుడు అనురాగ్ ఠాకూర్ అన్నారు. ఐసీసీ నిర్వహణకు బీసీసీఐ 75 శాతం నిధులు అందజేస్తున్నదని గుర్తు చేశారు. శనివారం ఇక్కడ జరిగిన ఖేల్ మహాకుంభ్ టోర్నీ బహుమతుల ప్రదాన కార్యక్రమంలో అనురాగ్ మాట్లాడారు. 'నిర్వహణ కోసం 75 శాతం నిధులు ఇస్తున్న బీసీసీఐ లేకుంటే ఐసీసీ మనుగడ లేదు. సౌరవ్ గంగూలీ నేతృత్వంలోని నూతన పాలకవర్గం.. ఐసీసీ నుంచి బోర్డుకు రావాల్సిన బకాయిలను వసూలు చేస్తుందని ఆశిస్తున్నా. బీసీసీఐ కోశాధికారిగా నియమితుడైన నా సోదరుడు అరుణ్ నిజాయితీతో విధులు నిర్వహిస్తారని నమ్ముతున్నా' అని అనురాగ్ చెప్పారు.

## శాఖాపరమైన విచారణ

# సబబే: హైకోర్టు

### ఎన్నారై జయరాం హత్యకేసులో సహకరించిన పోలీసులకు షాక్

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** ఎన్నారై వ్యాపారవేత్త జయరాం హత్యకేసులో ప్రధాన నిందితుడైన రాకేశ్‌రెడ్డికి సహకరించిన పోలీసు అధికారులకు హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. జయరాం హత్య అనంతరం విచారణ సందర్భంగా ఇన్‌స్పెక్టర్లు రాంబాబు, శ్రీనివాసులు, డీఎస్పీ మల్లారెడ్డి.. నిందితుడు రాకేశ్‌రెడ్డికి సహకరించినట్టు తేలడంతో ఏ10, ఏ11, ఏ12గా చేర్చారు. వీరిపై సస్పెన్షన్ వేటుపడగా.. డీఐజీస్థాయి అధికారితో శాఖాపరమైన విచారణ కొనసాగుతున్నది. హత్యకేసు విచారణ కోర్టులో ఉన్నందున తమపై శాఖాపరమైన విచారణను నిలిపివేయాలని చేసిన విజ్ఞప్తిని ఉన్నతాధికారులు తిరస్కరించడంతో హైకోర్టును ఆశ్రయించగా, వారి పిటిషన్లను కొట్టేసింది.

## రవిప్రకాశ్ విడుదల

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** చంచల్‌గూడ జైల్లో రిమాండ్‌లో ఉన్న టీవీ 9 మాజీ సీఈవో రవిప్రకాశ్ శనివారం బెయిల్‌పై విడుదలయ్యారు. నకిలీ మెయిల్స్ సృష్టించారన్న ఆరోపణలపై నమోదైన చీటింగ్ కేసులో రవిప్రకాశ్‌కు బెయిల్ మంజూరు చేయాలని హైకోర్టు శుక్రవారం ఆదేశించింది. బెయిల్ పిటిషన్‌ను పరిగణనలోకి తీసుకోవాలని కూకట్‌పల్లి 9వ అదనపు మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్‌కు ఉత్తర్వులు జారీచేసింది. 15 వేల పూచీకత్తుతోపాటు మరో ఇద్దరి పూచీకత్తుతో రవిప్రకాశ్‌ను శనివారం విడుదలచేశారు.

# పావురాలు.. రోగాలపుట్టలు

## 60 రకాల వ్యాధులకు కారకాలు..

## దూరంగా ఉండటమే మేలంటున్న వైద్యులు

- ముంబైలో పావురాలకు ఫ్యామిలీ ప్లానింగ్
- ఎక్కడ వదిలినా తిరిగొస్తాయంటున్న నిపుణులు
- హైదరాబాద్ పావురాలు శ్రీశైలం అడవులకు తరలింపు

**(క్రాంతి మల్లాడి), హైదరాబాద్, నమస్తే తెలంగాణ:**

పావురాల వల్ల మనుషులకు ప్రమాదం పొంచి ఉన్నది. అవి ప్రాణాంతకమైన రోగాలకు కారణమవుతున్నాయి. వీటిని రోగాల పుట్టలుగా నిపుణులు అభివర్ణిస్తున్నారు. 60 రకాల వ్యాధులకు కారకమయ్యే వీటికి దూరంగా ఉండటమే మేలంటున్నారు. ముఖ్యంగా ఇవి హైదరాబాద్ ప్రజల్లో అశాంతికి కారణమవుతున్నాయి. ప్రస్తుతం హైదరాబాద్‌లో ఆరు లక్షలకుపైగా ఉన్న పావురాల సంఖ్య రాబోయే రోజుల్లో మరింత పెరిగే అవకాశం ఉన్నదని నిపుణులు అంచనా వేస్తున్నారు. పావురాల రెక్కల నుంచి వచ్చే ధూళి, వాటి విసర్జితాల వల్ల ప్రజలకు చికిత్సకు కూడా సాధ్యంకాని రోగాలు సోకే ప్రమాదం ఉన్నదని వైద్యులు హెచ్చరిస్తున్నారు.

### పావురాలకు ఆహారం వేయొద్దు

పావురాల వల్ల అనేక రకాల వ్యాధులు వ్యాపించే అవకాశం ఉన్నదని వైద్యులు చెప్తున్నారు. హైదరాబాద్‌లో పావురాల పెరుగుదలతో వచ్చే వ్యాధులు, వ్యాపించే వైరస్‌లను అడ్డుకోవడమూ సాధ్యకావడం లేదని అభిప్రాయపడుతున్నారు. ముఖ్యంగా చిన్నారులను, ఆస్తమా వంటి శ్వాసకోస వ్యాధులున్నవారిని పావురాల బెడద మరింత వేధిస్తున్నది. ఈ క్రమంలో హైదరాబాద్ నగరంలోని పావురాలను శ్రీశైలం అడవుల్లోకి తరలించాలని జీహెచ్‌ఎంసీ అధికారులు నిర్ణయించారు. ఇందులో భాగంగానే మోజంజాహి మార్కెట్ పరిసరాల్లోని 500 పావురాలను పట్టుకొని అడవిలో వదిలేశారు. పావురాలకు ఆహారం వేయొద్దని అధికారులు ప్రజలకు సూచిస్తున్నారు. అయితే పావురాలను శ్రీశైలంలో వదిలేశామని ప్రశాంతంగా ఉండేందుకు అవకాశం లేదు. ఎందుకంటే ఈ భూమిమీద ఎక్కడ వదిలినా తిరిగి సొంత ప్రదేశానికి రాగలిగే గ్రాహక శక్తి వాటికి ఉంటుందని నిపుణులు చెప్తున్నారు. అందువల్ల అవి తిరిగి వచ్చే అవకాశం లేకపోలేదని హెచ్చరిస్తున్నారు. అందుకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు అధికారులను కోరుతున్నారు.



### ఈ సమస్యలకు పావురాలే కారణం

- హైదరాబాద్‌లో పావురాలు 60 రకాల వ్యాధులు వ్యాపించేందుకు కారణమవుతున్నాయి.
- చాలా పావురాలకు రకరకాల వ్యాధులుంటాయి. అవి గాల్లో ఎగురుతుంటే పలురకాల వైరస్‌లూ విస్తరించే అవకాశం.
- వీటివల్ల ప్రజలు ఎక్కువగా శ్వాసకోస సమస్యలతో బాధపడుతున్నారు.
- పావురాల రెక్కలు, ఈకలు, రెట్టలు అన్నీ ప్రజలకు ప్రమాదకరమే.
- ప్రజలకు చర్మం, నోరు, పొట్ట దెబ్బతింటాయి. తలనొప్పి, ఊపిరితిత్తుల వ్యాధుల వస్తాయి. పక్షవాతం వచ్చే ప్రమాదం ఉన్నది.
- వాటి రెట్టల కారణంగా అపరిశుభ్రత, దుర్వాసన.

### జయశంకర్ వర్సిటీ అధ్యయనం

పావురాలతో వ్యాపించే వ్యాధులపై గతంలో జయశంకర్ వర్సిటీ అధ్యయనం చేసింది. వాటి రెక్కల్లో నుంచి వచ్చే ధూళి, రెట్టల్లోని అవశేషాలు ఆస్తమా, ఊపిరితిత్తుల ఇన్ఫెక్షన్లకు కారణమవుతున్నాయని అధ్యయనంలో తేలింది. సాధారణంగా కిటికీలు, వెంటిలేటర్ల వద్ద తలదాచుకునే వీటి నుంచి వ్యాధికారక పదార్థాలు మనుషులకు చేరే అవకాశం ఉన్నదని పేర్కొన్నది. ప్రజలు వేసే తిండి గింజలకు అలవాటు పడిన పావురాలు ఆహారాన్ని వేటాడే గుణాన్ని వదిలేయడంతోపాటు తమ తిండికి పోటీ రాకుండా పిచ్చుకలు, కాకులు, చిలుకలను తరిమేస్తున్నట్టు అధ్యయనంలో గుర్తించారు.

### పావురాలకు ఫ్యామిలీ ప్లానింగ్

ముంబైలో పావురాల సంఖ్య గణనీయంగా పెరిగింది. అక్కడ నమోదవుతున్న ప్రతి పది ఆస్తమా కేసుల్లో ఒకటి పావురాల వల్లే వస్తున్నట్టు తేలడంతో వాటికి ఫ్యామిలీ ప్లానింగ్ చేయాలని బృహన్ ముంబై కార్పొరేషన్ (బీఎంసీ) నిర్ణయించినట్టు సమాచారం. ఓవిస్టాప్ అనే సంతానోత్పత్తి నియంత్రణ ఔషధంతో పావురాల సంఖ్యను సమర్థంగా అరికట్టవచ్చని నిపుణులు చెప్తున్నారు.

### విమానాలకూ ప్రమాదమే


శంషాబాద్ విమానాశ్రయంలో విమానాలు నిలిపేందుకు, మరమ్మతులు చేసేందుకు భారీ హ్యాంగర్స్ ఉంటాయి. వంద అడుగుల ఎత్తుండే ఆ హ్యాంగర్స్‌పై పావురాలు నివాసం ఏర్పాటు చేసుకుంటున్నాయి. అక్కడి నుంచి పావురాలు వేసిన రెట్టలు విమానాలపై పడి కొత్త సమస్యకు కారణమవుతున్నాయి. వాటి రెట్టల్లో ఆమ్ల అవశేషాలు ఎక్కువ సేపు విమానంపై ఉంటే ఆ ప్రాంతంలో మచ్చలేర్పడుతాయి. అవి చిన్నపాటి రంధ్రాలకు కారణమై విమానాలకు ప్రమాదం జరిగే అవకాశం ఉంటుందని అధికారులు గుర్తిస్తున్నారు. పావురాల తరలింపుతో ఇప్పుడా పరిస్థితి ఉండదని అభిప్రాయపడుతున్నారు.

### ఇంట్లో పావురాలు ఉన్నాయా అని అడుగుతాం

**పావురాలతో** అనేక వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నది. వాటి రెక్కల నుంచి వచ్చే దుమ్ము వల్ల ఊపిరితిత్తులకు వ్యాధి సోకుతుంది. ఈ వ్యాధికి చికిత్స కూడా ఉండదు. ఊపిరితిత్తులు సాగే గుణాన్ని కోల్పోతాయి. ఊపిరితిత్తుల్లో ఇన్ఫెక్షన్ వస్తుంది. చర్మ సంబంధిత వ్యాధులు, విరేచనాలు కలిగించే బ్యాక్టీరియాను అవి రెక్కల ద్వారా బయట నుంచి మోసుకొస్తాయి. శ్వాసకోస వ్యాధితో వచ్చేవారిని మేం మొదట మీ ఇంట్లో పావురాలు ఉన్నాయా అని అడుగుతాం.

- డాక్టర్ నరేశ్, పల్మనాలజిస్టు

### ఎక్కడ వదిలినా తిరిగొస్తాయి



**పావురాలను** అడవిలో వదిలేసినా అవి మళ్లీ తిరిగొస్తాయి. పావురాల వల్ల ఎలాంటి ప్రమాదమూ లేదు. ఎలాంటి రోగాలూ రావు. పావురాలపై ఎవరికీ ఎలాంటి హక్కు లేదు. పావురాల వల్ల పక్షవాతం ప్రభావం తగ్గుతుంది. పావురాలకు హాని కలిగించడం పీసీఏ యాక్ట్, సెక్షన్ 11 ప్రకారం చట్ట విరుద్ధం.

– మహేశ్ అగర్వాల్, యానిమల్ వెల్ఫేర్ బోర్డు ఆఫ్ ఇండియా ప్రతినిధి

# పారిశుద్ధ్యానికి అధిక ప్రాధాన్యం

- అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలి
- పల్లెప్రగతిపై త్వరలోనే అన్ని జిల్లాల్లో మంత్రుల సమావేశాలు
- మంత్రివర్గ ఉపసంఘం సమావేశంలో కీలక నిర్ణయాలు



క్యాబినెట్ సబ్ కమిటీ సమావేశంలో పాల్గొన్న మంత్రులు ఎర్రబెల్లి దయాకర్‌రావు, కొప్పుల ఈశ్వర్, అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి, వేముల ప్రశాంత్‌రెడ్డి, పువ్వాడ అజయ్‌కుమార్

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** పారిశుద్ధ్య నిర్వహణకు అధిక ప్రాధాన్యమిచ్చి ప్రజాప్రతినిధులు, అధికారులు నిరంతరం సమన్వయంతో పనిచేయాలని మంత్రివర్గ ఉపసంఘం అభిప్రాయపడింది. 'పల్లెప్రగతి'పై అన్ని జిల్లాల్లో మంత్రుల ఆధ్వర్యంలో సమావేశాలు నిర్వహించాలని, ప్రత్యేకాధికారులు ప్రతివారం గ్రామాల్లో పర్యటించాలని క్యాబినెట్ సబ్‌కమిటీ స్పష్టం చేసింది. గ్రామీణ పారిశుద్ధ్యంపై ప్రభుత్వం ఏర్పాటుచేసిన మంత్రివర్గ ఉపసంఘం.. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అధ్యక్షతన శనివారం తొలిసారి సమావేశమైంది. పంచాయతీరాజ్ మంత్రి కార్యాలయ సమావేశ మందిరంలో జరిగిన ఈ సమావేశంలో రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, అటవీశాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి, ఎస్సీ, మైనార్టీ, వృద్ధుల సంక్షేమశాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్, రోడ్లు, భవనాలశాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి పాల్గొన్నారు. 30 రోజుల ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక అమలు స్ఫూర్తిని నిరంతరం కొనసాగించేలా గ్రామాల్లో కార్యకలాపాలు నిర్వహించాలని అభిప్రాయపడ్డారు. 30 రోజుల ప్రత్యేక కార్యచరణ ప్రణాళికను విజయవంతం చేసిన గ్రామపంచాయతీలకు అవార్డులు ఇవ్వాలని మంత్రులు అధికారులను ఆదేశించారు. పారిశుద్ధ్య నిర్వహణకు అవసరమైన ట్రాక్టర్ల సరఫరాను త్వరగా పూర్తిచేయాలని సూచించారు. 30 రోజుల ప్రత్యేక ప్రణాళికలో భాగంగా పాతభవనాల కూల్చివేత, పడావుబడిన బావుల పూడ్చివేత పనులకు బిల్లులను చెల్లించేందుకు ఉపాధి హామీ పథకం నిధులను వినియోగించుకోవాలని సూచించారు.

### సబ్ కమిటీ సమావేశంలో చర్చించిన మరికొన్ని అంశాలు

- గ్రామాల్లో అన్ని నర్సరీలకు బోర్డుపై పేరు ఉండాలి. డీపీవో, డీఎల్వో, ఎంపీవో ఎన్నిసార్లు తనిఖీలు చేశారో చూడాలి.
- పారిశుద్ధ్య కార్మికుల పేర్లు, ఫోన్ నంబర్లు ప్రజలకు అందుబాటులో ఉండేలా చూసుకోవాలి.
- గ్రామాలవారీగా కార్యకలాపాల వార్షిక క్యాలెండర్‌ను తయారుచేయాలి.
- ప్రతి గ్రామంలో మాస్టర్ డ్రైనేజీ ప్లాన్‌ను రూపొందించాలి. ఇంకుడుగుంతల వ్యవస్థను 100 శాతం అభివృద్ధి చేయాలి.
- గ్రామకంఠంలోని స్థలాలను సరిగా గుర్తించి వాటికి సంబంధించిన డాక్యుమెంటున్న గ్రామపంచాయతీ ద్వారా సంబంధీకులకు విడుదలచేయాలి.
- గ్రామపంచాయతీ చట్టం ప్రజలను చైతన్యపరచాలి.

# మార్గదర్శకాలకు విలువలేదా?

- ఏపీ జెన్కోలో 195, ట్రాన్స్‌కోలో 271 పోస్టులు ఖాళీ.. ఇవీ వాస్తవాలు
- విద్యుత్ ఉద్యోగుల విభజనపై పూర్తి వివరాలతో జస్టిస్ ధర్మాధికారికి తెలంగాణ జెన్‌కో డైరెక్టర్ లేఖ.. న్యాయం చేయాలని విన్నపం

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** దీర్ఘకాలం నుంచి పెండింగ్‌లో ఉన్న విద్యుత్ ఉద్యోగుల విభజనపై ఏపీ విద్యుత్ సంస్థలు కావాలనే రాద్ధాంతంచేస్తూ అసంబద్ధంగా, అన్యాయమైనరీతిలో అడ్డుకొంటున్నాయని, ఏపీకి చెందిన వందల ఉద్యోగులను తెలంగాణలోకి పంపిస్తున్నాయని తెలంగాణ విద్యుత్‌సంస్థలు ఆగ్రహాన్ని వ్యక్తంచేశాయి. దీనికి సంబంధించిన పూర్తి వివరాలతో విద్యుత్ ఉద్యోగుల విభజనపై జస్టిస్ ధర్మాధికారితో సుప్రీంకోర్టు ఏర్పాటుచేసిన ఏకసభ్య కమిటీకి తెలంగాణ ట్రాన్స్‌కో, జెన్‌కో, ఎస్పీడీసీఎల్, ఎన్పీడీసీఎల్ యాజమాన్యాల తరపున సబ్‌కమిటీ సభ్యుడు, తెలంగాణ జెన్కో డైరెక్టర్ (హెచ్‌ఆర్) ఎస్ అశోక్‌కుమార్ లేఖరాశారు. ఏపీ ఏకపక్షంగా వ్యవహరిస్తూ అక్కడి ఉద్యోగులను తెలంగాణలోకి ఎలా పంపిస్తున్నదో వివరించారు.

**ఏపీలో భారీగా ఖాళీలు**

ఏపీకి ఆప్షన్ ఇచ్చిన 613 మందిని తీసుకోవాలని ఆ రాష్ట్రానికి స్పష్టంగా చెప్పినప్పటికీ తమ వద్ద పోస్టులు ఖాళీలేవని ఏపీ విద్యుత్ సంస్థలు బుకాయిస్తున్నాయని చెప్పారు. బుకాయింపుల్లో వాస్తవం లేదని అశోక్‌కుమార్ సాక్ష్యాధారాలతో పేర్కొన్నారు. ఏపీ జెన్కోలో 479 ఖాళీలుండగా 284 మంది ఆ రాష్ట్రానికి ఆప్షన్ ఇచ్చారని, వారిని తీసుకున్నప్పటికీ 195 ఖాళీలు ఉంటాయని స్పష్టంచేశారు. ఏపీ ట్రాన్స్‌కోలో 431 ఖాళీలుండగా ఆ రాష్ట్రానికి వెళ్లేందుకు 160 మంది ఆప్షన్ ఇచ్చారని, మరో 271 ఖాళీలు ఉంటాయని వివరించారు. ఏపీఎస్పీడీసీఎల్‌లో 75 ఖాళీలుండగా.. 104 మంది ఏపీకి ఆప్షన్ ఇచ్చారని, ఇక్కడ అదనంగా 29 పోస్టులను సృష్టించాల్సిన అవసరముందని పేర్కొన్నారు. 2000 సంవత్సరంలో దాదాపు 250 మంది ఉద్యోగులను రాయలసీమ నుంచి భర్తీచేసుకున్నారని, ఆ తర్వాత వారిని ఏపీఎస్పీడీసీఎల్‌కు బదిలీచేశారని తెలిపారు. రాష్ట్ర విభజనకు ముందు ఆంధ్రా, రాయలసీమలోని చాలామంది ని తెలంగాణకు బదిలీచేశారని స్పష్టంచేశారు. 1,157 మంది కాకుండా.. ఆంధ్రా, రాయలసీమ జిల్లాలకు చెందిన సుమారు 1,000 మంది ఉద్యోగులు అక్కడి జిల్లాల్లో భర్తీ అయి ఇప్పటికీ తెలంగాణ విద్యుత్ సంస్థల్లో పనిచేస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు.

**కమిటీ చెప్పినా.. ఏపీ ఉల్లంఘన!**

ఈ నెల 4, 5 తేదీల్లో జరిగిన సమావేశంలో 265 మంది ఉద్యోగుల విషయమై ఏపీ ఫిర్యాదుతో ఇరుపక్షాలు చర్చించుకొని కమిటీ సభ్యకార్యదర్శి, న్యాయ నిపుణుడు సిద్ధార్థశర్మ సాయంతో సమస్యను పరిష్కరించుకోవాలని ఏకసభ్య కమిటీ చెప్పిందని, దీన్ని కూడా ఏపీ ఉల్లంఘించిందని అశోక్‌కుమార్ తెలిపారు. ఈ విషయంలో ఏపీ ఏకపక్షంగా వ్యవహరించిందని, తెలంగాణ అభ్యంతరాలను పట్టించుకోకుండా ఆ ఉద్యోగులందరినీ తెలంగాణకు కేటాయించినట్టుగా జాబితా రూపొందించిందని అశోక్‌కుమార్ పేర్కొంటూ.. ఇలాంటి జాబితాలను పరిగణనలోకి తీసుకోవద్దని, నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారం ఉద్యోగులను విభజించి తెలంగాణకు న్యాయం చేయాలని జస్టిస్ ధర్మాధికారికి విన్నవించారు.




## గవర్నర్‌తో పరిపూర్ణానంద భేటీ

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** ఆధ్యాత్మిక గురువు, బీజేపీ నేత పరిపూర్ణానందస్వామి శనివారం రాజ్‌భవన్‌లో గవర్నర్ తమిళిసై సౌందర్ రాజన్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. గవర్నర్‌తో రాజకీయ అంశాలేమీ చర్చించలేదని, గతంలో ఆమెతో ఉన్న అనుబంధంతోనే కలిసినట్టు చెప్పారు. ఆర్టీసీ వ్యవహారం జటిలమైన సమస్యగా మారుతున్నదని వ్యాఖ్యానించారు. తెలుగు ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.



శనివారం ఖతర్ నగరంలో తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో జరిగిన దీపావళి వేడుకలకు హాజరైన తెలంగాణవాసులు,మహిళలు, చిన్నారులు

## ఖతర్‌లో తెలంగాణ జాగృతి వెలుగులు

**హైదరాబాద్ సిటీబ్యూరో, నమస్తే తెలంగాణ:** ప్రపంచ వేదికపై తెలంగాణ బంజారా వెలుగులు విరజిల్లాయి. తెలంగాణ జాగృతి ఖతర్ శాఖ ఆధ్వర్యంలో శనివారం నగరంలోని ఎంఐఏ పార్కు మ్యూజియంలో దీపావళి వేడుకలను ఆనందోత్సాహాల మధ్య జరుపుకొన్నారు. ఈ సందర్భంగా ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను విశేషంగా ఆకట్టుకొన్నాయి. తెలంగాణ జాగృతి ఖతర్ శాఖ అధ్యక్షురాలు నందిని అబ్బగౌని తన అభిప్రాయాన్ని వెల్లడిస్తూ.. భారత- ఖతర్ సాంస్కృతిక వార్షికోత్సవం, దీపావళి సందర్భంగా తెలంగాణ ఆడపడుచులు, చిన్నారులు బంజారా సాంస్కృతిక వైభవాన్ని నృత్యరూపకంలో ఆవిష్కరించి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారని చెప్పారు. తెలంగాణ జాగృతి ఖతర్ శాఖ తరుపున చిన్నారులు అక్షయ, స్మృతి, కృతిక, మేహ, లేఖ్య, సాన్వి, ఆడబిడ్డలు ప్రణీత, సౌమ్య, హారిక, శివాని, జ్యోతి, ప్రగతి తదితరులు పాల్గొన్నట్టు తెలిపారు.

## రైళ్లలో పటాకులు తీసుకెళ్లొద్దు

- దక్షిణ మధ్య రైల్వే సూచన

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** దీపావళి పండుగ నేపథ్యంలో పటాకులను రైళ్లలో తీసుకెళ్లడం చట్టరీత్యా నేరమని, అలాంటి చర్యలకు పాల్పడకూడదని దక్షిణ మధ్య రైల్వే శనివారం తెలిపింది. తీసుకెళ్లేవారు రైల్వే చట్టాల ప్రకారం శిక్షార్హులవుతారని పేర్కొన్నది. ఎవరైనా పేలుడు పదార్థాలను తీసుకెళ్తున్నట్టు గుర్తిస్తే రైలుగార్డుకు లేదా 182 హెల్ప్‌లైన్‌కు సమాచారం అందించాలని కోరింది.



## వక్ఫ్ ఆస్తులు కాపాడండి

కబ్జాదారులపై ఉక్కుపాదం మోపాలని మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆదేశం



**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** వక్ఫ్ ఆస్తులను ఆక్రమించినవారిపై ఉక్కుపాదం మోపాలని ఎస్సీ, మైనా ర్టీ సంక్షేమశాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అధికారుల ను ఆదేశించారు. విలువైన వక్ఫ్ స్థలాలు అన్యాక్రాంతం కాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూ చించారు. ఇప్పటికే కబ్జాలకు గురైన వక్ఫ్ స్థలాలను తిరిగి చేజిక్కించుకునేందుకు కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలన్నారు. ఎట్టిపరిస్థితుల్లోనూ వక్ఫ్ భూములకు కబ్జాదారుల నుంచి విముక్తి కల్పించాలని స్పష్టంచేశారు. వక్ఫ్ స్థలాలపై శనివారం తన కార్యాలయంలో నిర్వహించిన సమీక్షలో మంత్రి కొప్పుల మాట్లాడుతూ.. ఆక్రమణలకు గురైన స్థలాలను గుర్తించడంతోపాటు ఇతర ఆస్తులు ఏ స్థితిలో ఉన్నాయో క్షేత్రస్థాయికి వెళ్లి పరిశీలించాలన్నారు. హైదరాబాద్‌తోపాటు చుట్టుపక్కల ఉన్న విలువైన వక్ఫ్ స్థలాలు కబ్జాలకు గురికాకుండా పరిరక్షించుకోవాలని స్పష్టంచేశారు. ఇందుకోసం వక్ఫ్‌బోర్డులో ప్రత్యేకంగా సర్వే విభాగాన్ని ఏర్పాటుచేయాలని, ఈ విభాగంలోకి సర్వే సెటిల్‌మెంట్ ఆఫ్ ల్యాండ్ రికార్డ్స్ నుంచి అసిస్టెంట్ డైరెక్టర్ స్థాయి అధికారిని డిప్యూటేషన్‌పై తీసుకోవాలని సూచించారు. ఇతర సిబ్బందిని ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో నియమించుకోవాలని, ఇందుకయ్యే వ్యయాన్ని వక్ఫ్‌బోర్డు భరిస్తుందని తెలిపారు. పైలట్ ప్రాజెక్టుగా హైదరాబాద్ జిల్లాలోని వక్ఫ్ ఆస్తులను సర్వే చేసి, సంబంధిత క్షేత్రస్థాయి వివరాలను మూడునెలల్లోగా ప్రభుత్వానికి అందజేయాలని అధికారులను ఆదేశించారు. భవిష్యత్‌లో మైనార్టీ గురుకుల పాఠశాలల నిర్మాణాలకు అవసరమైన వక్ఫ్ స్థలాలను గుర్తించాలని, వక్ఫ్ ఆస్తులను అభివృద్ధి కోసం టీఎస్‌ఐఐసీతో ఒప్పందం కుదుర్చుకునేందుకు ప్రతిపాదనలు రూపొందించాలని మంత్రి కొప్పుల ఆదేశించారు. ఈ సమావేశంలో వక్ఫ్‌బోర్డు చైర్మన్ సలీం, ప్రభుత్వ సలహాదారు ఏకే ఖాన్, మైనార్టీ సంక్షేమశాఖ డైరెక్టర్ షానవాజ్ ఖాసిం పాల్గొన్నారు.

# మొక్కలతోనే మానవ మనుగడ

- స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి
- అసెంబ్లీ ఆవరణలో మొక్కలు నాటిన పోచారం
- మరో ముగ్గురికి గ్రీన్‌చాలెంజ్ విసిరిన స్పీకర్



గ్రీన్ చాలెంజ్‌లో భాగంగా అసెంబ్లీ ఆవరణలో మొక్కలు నాటుతున్న స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి. చిత్రంలో రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ అయాచితం శ్రీధర్, అసెంబ్లీ కార్యదర్శి నరసింహాచార్యులు



గ్రీన్ ఇండియా చాలెంజ్‌లో భాగంగా కువైట్‌లో మొక్కలు నాటుతున్న టీఆర్‌ఎస్ ఎన్నారై కువైట్ శాఖ అధ్యక్షురాలు అభిలాష గొడిశాల, తదితరులు

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** చెట్లు లేనిది మానవ మనుగడలేదని, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి పిలుపునిచ్చారు. గ్రీన్ చాలెంజ్‌లో భాగంగా శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి చేసిన గ్రీన్‌చాలెంజ్‌కు స్పందించిన స్పీకర్ శనివారం అసెంబ్లీ ఆవరణలో జమ్మి, మామిడి, రేగు సహా ఆరు మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన.. టీఆర్‌ఎస్ పార్లమెంటరీ పార్టీ నాయకుడు కే కేశవరావు, ప్రభుత్వ ముఖ్య సలహాదారు రాజీవ్‌శర్మ, ఇన్ఫోటెక్ చైర్మన్ మోహన్‌రెడ్డికి గ్రీన్‌చాలెంజ్ విసిరారు. అనంతరం స్పీకర్ మాట్లాడుతూ.. రాజ్యసభసభ్యుడు సంతోష్‌కుమార్ గ్రీన్‌చాలెంజ్ కార్యక్రమం మంచి ఉద్దేశంతో చేపట్టిందని ప్రశంసించారు. సీఎం కే చంద్రశేఖర్‌రావు రాష్ట్రంలో పచ్చదనం పెంపొందించడానికి హరితహారం కార్యక్రమాన్ని చేపట్టారని, 230 కోట్ల మొక్కలు నాటాలని లక్ష్యంగా నిర్ణయించారని, ఇందులో ఇప్పటివరకు 177 కోట్ల మొక్కలు నాటారని తెలిపారు. మెదక్ జిల్లా, కర్ణాటక శివారు ప్రాంతంలో చెట్లు లేకపోవడంతో సింగూరు పరీవాహక ప్రాంతంలో ఒక్క చుక్క వర్షం పడలేదన్నారు. ఇతర ప్రాంతాల్లో పడ్డ వర్షాలతో అన్ని ప్రాజెక్టులు నిండి గోదావరి, కృష్ణా నదుల నుంచి మూడు వేల టీఎంసీలు సముద్రంలో కలిశాయన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ అయాచితం శ్రీధర్, అసెంబ్లీ కార్యదర్శి డాక్టర్ వీ నరసింహాచార్యులు , గ్రీన్‌చాలెంజ్ సభ్యుడు రాఘవ, టీఆర్‌ఎస్‌ఎల్పీ కార్యాలయ కార్యదర్శి ఎం రమేశ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**స్పీకర్‌కు సంతోష్‌కుమార్ ధన్యవాదాలు**

గ్రీన్‌చాలెంజ్‌లో పాల్గొని మొక్కలు నాటిన స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డికి రాజ్యసభసభ్యుడు సంతోష్‌కుమార్ ట్విట్టర్ ద్వారా ధన్యవాదాలు తెలిపారు. వాతావరణంలో మార్పులకు పచ్చదనం ఎంతో ముఖ్యమని పోచారం శ్రీనివాస్‌రెడ్డి బాగా చెప్పారని ట్వీట్‌చేశారు.

**కువైట్‌లో 'గ్రీన్ ఇండియా చాలెంజ్'**

రాజ్యసభసభ్యుడు సంతోష్‌కుమార్ విసిరిన గ్రీన్ ఇండియా చాలెంజ్‌లో భాగంగా టీఆర్‌ఎస్ ఎన్నారై కో ఆర్డినేటర్ మహేశ్ బిగాల ఆదేశాల మేరకు టీఆర్‌ఎస్ కువైట్‌శాఖ అధ్యక్షురాలు అభిలాష గొడిశాల, కమిటీ సభ్యులు శనివారం మూడు మొక్కలు నాటారు. గ్రీన్‌చాలెంజ్‌ను స్ఫూర్తిగా తీసుకొని తాము ఎడారి దేశమైన కువైట్‌లో మొక్కలు నాటామని చెప్పారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు సురేశ్‌గౌడ్, రవి గన్నారపు, గంగాధర్ జీకే, రవి సూడగాని పాల్గొన్నారు.

## 'షైన్' నిందితులకు బెయిల్ తిరస్కరణ

- కఠిన సెక్షన్ కింద కేసు నమోదుకు కోర్టు ఆదేశం
- ఐపీసీ 304 పార్ట్-2కు మార్చిన పోలీసులు

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** ఎల్బీనగర్ షైన్ దవాఖాన దుర్ఘటన కేసులో బెయిల్ కోసం ఆ దవాఖాన మేనేజింగ్ డైరెక్టర్ సునీల్‌కుమార్‌రెడ్డితోపాటు డాక్టర్ హరికృష్ణ, నర్సులు స్రవంతి, శాంతిదీపిక, ఎలక్ట్రీషియన్ బషీర్ చేసుకున్న విజ్ఞప్తిని రంగారెడ్డి జిల్లా కోర్టు తిరస్కరించింది. ఈ నెల 21న ఆ దవాఖానలో అగ్నిప్రమాదం సంభవించి నాలుగు నెలల పసికందు మృతిచెందడం, మరో నలుగురు శిశువులు గాయపడటంతో ఎల్బీనగర్ పోలీసులు శుక్రవారం ఈ నలుగురు నిందితులను అరెస్టుచేసి రిమాండ్‌కు తరలించిన విషయం తెలిసిందే. బెయిల్ కోసం వీరు చేసుకున్న విజ్ఞప్తిపై శనివారం విచారణ జరిపిన రంగారెడ్డి జిల్లా కోర్టు.. ఆ పిటిషన్‌ను తిరస్కరించింది. షైన్ దవాఖాన యాజమాన్యం, సిబ్బంది నిర్లక్ష్యం వల్లనే ఈ ప్రమాదం జరిగిందని పోలీసులు నిర్ధారించడంతో నిందితులపై కఠిన సెక్షన్ కింద కేసు నమోదుచేయాలని కోర్టు ఆదేశించింది. దీంతో ఈ నలుగురిపై తొలుత ఐపీసీ 304/ఏ సెక్షన్ కింద కేసు నమోదు చేసిన పోలీసులు.. ఇప్పుడు ఆ కేసు సెక్షన్‌ను 304 పార్ట్-2 సెక్షన్ (కల్పబుల్ హోమిసైడ్ నాట్ ఎమౌంటింగ్ టు మర్డర్)కు మార్చారు. ఈ సెక్షన్ కింద నేరం రుజువైతే జీవితఖైదు లేదా 10 ఏండ్ల జైలు శిక్ష, జరిమానా విధించే అవకాశం ఉంటుందని పోలీసులు తెలిపారు.
















# మరుగుదొడ్ల నిర్వహణపై విద్యాశాఖ దృష్టి

- అవసరమైన పాఠశాలల్లో కొత్తవి
- విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా నిర్మాణాలు

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** రాష్ట్రంలోని దాదాపు అన్నిరకాల ప్రభుత్వ బడుల్లో మరుగుదొడ్ల నిర్వహణపై పాఠశాల విద్యాశాఖ ప్రత్యేక దృష్టి సారించింది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లోని ఆవాసాల్లో ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో మరుగుదొడ్ల నిర్వహణకు నీటి సదుపాయాన్ని కల్పించనున్నది. మిషన్ భగీరథ, బోరుబావుల నుంచి వచ్చే నీటిని సద్వినియోగం చేసుకొనేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని డీఈవోలకు పాఠశాల విద్యాశాఖ ఉన్నతాధికారులు ఆదేశాలు జారీచేశారు. కేంద్ర ప్రభుత్వం మార్గదర్శకాల ప్రకారం బాలురు, బాలికల సంఖ్యను దృష్టిలో పెట్టుకుని ఉన్నత పాఠశాలల్లో 100 శాతం మరుగుదొడ్ల నిర్మాణాలు పూర్తయ్యాయని విద్యాశాఖ లెక్కలు చెప్తుండగా, వాటిలో నిర్వహణ కూడా బాగానే ఉన్నది. స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల సంఖ్యనుబట్టి మరికొన్ని పాఠశాలల్లో కొత్తగా మరుగుదొడ్లను నిర్మించేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు. రాష్ట్రంలోని దాదాపు 90 శాతం ప్రాథమిక పాఠశాలల్లో మరుగుదొడ్ల నిర్మాణాలు పూర్తయ్యాయి. వాటిలో నీటి సదుపాయం, ఆయాలు లేకపోవడం వల్ల కొన్నింటిలో ఇబ్బందులు ఉన్నాయని, వాటిని సరిచేయడంపై దృష్టి సారించినట్టు పాఠశాల విద్యాశాఖ కమిషనర్ టీ విజయ్‌కుమార్ తెలిపారు. రాష్ట్రంలో 29,918 ప్రభుత్వ పాఠశాలలు ఉండగా.. వాటిలో 23,138 పాఠశాలల్లో మరుగుదొడ్ల నిర్మాణాలు పూర్తయినట్టు లెక్కలు చెప్తున్నాయి. మిగతా 6,780 పాఠశాలల్లో మరుగుదొడ్లు నిర్మించినప్పటికీ అవి ఉపయోగంలో లేకపోవడంతో మరుగుదొడ్ల నిర్మాణాలు జరుగలేదన్నట్టుగా టీచర్లు స్కూల్ నివేదికల్లో పేర్కొంటున్నారని అధికారులు తెలిపారు. ఆ వివరాలను మళ్లీ సేకరిస్తున్నట్టు చెప్పారు. దాదాపు 308 ప్రభుత్వ పాఠశాలల్లో ప్రస్తుతం మరుగుదొడ్ల నిర్మాణాలు కొనసాగుతున్నాయని విద్యాశాఖ ఇంజినీరింగ్ విభాగం అధికారులు తెలిపారు.

## ఎంపీ సంతోష్ పెద్దమనసు

గూడూరు బడిలో మూత్రశాలల నిర్మాణానికి సాయం




**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** మహబూబాబాద్ జిల్లా గూడూరు జెడ్పీహెచ్‌ఎస్ (బాలికలు)లో మూత్రశాలల నిర్మాణానికి అవసరమైన నిధులు కేటాయిస్తానని రాజ్యసభ సభ్యుడు సంతోష్‌కుమార్ తెలిపారు. ఆ పాఠశాలలో 130 మంది విద్యార్థినులు ఉన్నారు. ఒకే మూత్రశాల ఉండటంతో ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకున్న సంతోష్, ఎంపీ లాడ్స్ నుంచి నిధులు మంజూరు చేయనున్నట్టు తెలిపారు. దాంతో విద్యార్థినులు ఎంపీ సంతోష్‌కుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## మరో 12 మంది డీఎస్పీల బదిలీ

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** మరో 12 మంది డీఎస్పీలను బదిలీచేస్తూ డీజీపీ మహేందర్‌రెడ్డి శనివారం ఉత్తర్వులు జారీచేశారు. మహబూబ్‌నగర్ డీఎస్పీ ఎస్బీ జీ గిరిబాబు కల్వకుర్తి ఎస్డీపీవోగా, వెయిటింగ్ డీఎస్పీలు ఎంఏ రెహమాన్ బెల్లంపల్లి ఎస్డీపీవోగా, ఈ సత్యన్న ఇంటెలిజెన్స్ డీఎస్పీగా, ఇంటెలిజెన్స్ డీఎస్పీ ఏ సంజీవరావు వికారాబాద్ ఎస్డీపీవో గా, బీఎల్‌ఎన్ స్వామి కాగజ్‌నగర్, ఆసిఫాబాద్ ఎస్డీపీవోగా, రాచకొండ ఏసీపీ ఎస్బీ ఏ విశ్వప్రసాద్ ఆర్జీఐ ఎయిర్‌పోర్టు ట్రాఫిక్ ఏసీపీగా, డీఎస్పీ వీ జైపాల్‌రెడ్డి (అటాచ్డ్ టు సీపీ, సైబరాబాద్) బోధన్ ఏసీపీగా, డీఎస్పీ ఎస్ శ్రీనివాసరావు (అటాచ్డ్ టు సీపీ, హైదరాబాద్) నారాయణపేట ఎస్డీపీవోగా, డీఎస్పీ ఎన్‌ఎల్ నారాయణరాజు (అటాచ్డ్ టు సీఐడీ) మల్కాజిగిరి ట్రాఫిక్ ఏసీపీగా స్థానచలనం పొందగా.. బెల్లంపల్లి ఎస్డీపీవో వీ బాలుజాదవ్, ఆర్జీఐ ట్రాఫిక్ ఏసీపీ కే ప్రసాద్, మల్కాజిగిరి ట్రాఫిక్ ఏసీపీ ఏ శ్రీనివాసరావును హైదరాబాద్‌లోని చీఫ్ ఆఫీస్‌లో రిపోర్టు చేయాల్సిందిగా ఆదేశించారు.






# అక్టోబర్‌లో 63 శాతం అధిక వర్షం

- రాష్ట్రంలో రికార్డు వానలు
- సాధారణ వర్షం 84.1 మి.మీ. కాగా, 137.1 మి.మీ వర్షపాతం నమోదు
- నైరుతి రుతుపవనాల తిరోగమనం పూర్తి
- పీఐకే శాస్త్రవేత్తల అంచనా నిజమైంది
- ఈశాన్య రుతుపవనాల పురోగమనం
- రాష్ట్రంలో నేడు, రేపు ఓ మోస్తరు వానలు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేటలో కురుస్తున్న వర్షం

**ప్రత్యేక ప్రతినిధి, నమస్తే తెలంగాణ:** రాష్ట్రంలో అక్టోబర్ నెలలో రికార్డుస్థాయిలో వర్షాలు కురిశాయి. సాధారణం కంటే 63 శాతం అధికంగా వర్షాలు నమోదయ్యాయి. రాష్ట్రంలో ఆలస్యంగా జూన్ చివరివారంలో వచ్చిన నైరుతి రుతుపవనాలు.. ఈ నెల 21న పూర్తిస్థాయిలో తిరోగమనం చెందాయి. ఈశాన్య రుతుపవనాల ఆగమనం మొదలైందని, వీటి ప్రభావం తెలంగాణపై ఉండదని వాతావరణ కేంద్రం అధికారులు చెప్తున్నారు. అక్టోబర్‌లో నైరుతి రుతుపవనాలు చురుకుగా కదలడం.. అల్పపీడనం, ఉపరితల ఆవర్తనాలు, ద్రోణుల ప్రభావంతో రాష్ట్రంలో విస్తృతంగా వర్షాలు కురిశాయి. పలుచోట్ల భారీనుంచి అతిభారీ వర్షాలు పడ్డాయి. అక్టోబర్‌లో సగటు వర్షపాతం 84.1 మిల్లీమీటర్లు కాగా, ఇప్పటివరకు 137.1 మి.మీ. వర్షం కురిసి.. 63 శాతం అధిక వర్షపాతం రికార్డయింది. జూన్ నుంచి సెప్టెంబర్ 30 వరకు రాష్ట్రంలో సాధారణ వర్షపాతం 759.6 మి.మీ కురవాల్సి ఉండగా, 805.6 మి.మీ. వర్షం కురిసి.. సగటు కంటే 6 శాతం ఎక్కువ వర్షం పడింది. సెప్టెంబర్ నెలలో సగటు వర్షపాతం 163.9 మి.మీ. కాగా, 241.1 మి.మీ. వర్షం కురిసింది. ఇది సగటు కంటే 46 శాతం అధికం. జూన్‌లో సాధారణంగా 132 మి.మీ. వర్షం కురవాల్సి ఉండగా, 85.7 మి.మీ. వాన కురిసి.. 35 శాతం లోటు వర్షపాతం నమోదైంది. జులైలోనూ 7 శాతం లోటు వర్షం పడింది. ఆగస్టులో సాధారణ వర్షపాతం 227 మి.మీ. కాగా, 260 మి.మీ. వాన పడి.. సగటు కంటే 14 శాతం ఎక్కువ వర్షపాతం రికార్డయింది. అక్టోబర్‌లో ఆదిలాబాద్, జోగుళాంబ గద్వాల జిల్లాల్లో మినహా అన్ని జిల్లాల్లో అధిక వర్షపాతం నమోదైంది. జయశంకర్ భూపాలపల్లి, జనగామ, కరీంనగర్, రాజన్న సిరిసిల్ల, వరంగల్ రూరల్, వరంగల్ అర్బన్, సిద్దిపేట జిల్లాల్లో 100 నుంచి 220 శాతం అధిక వర్షపాతం నమోదైంది.

**మరోసారి నిజమైన పీఐకే శాస్త్రవేత్తల అంచనా**

ఇండో-జర్మన్‌కు చెందిన 'పోట్స్‌డామ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ క్లైమేట్ ఇంపాక్ట్ రిసెర్చ్ (పీఐకే)' శాస్త్రవేత్తలు వేసిన అంచనా మరోసారి నిజమైంది. అక్టోబర్ మూడోవారంలో నైరుతి రుతుపవనాల తిరోగమనం ఉంటుందని చెప్పారు. టిప్పింగ్ ఎలిమెంట్ విధానం ద్వారా ఈ సంస్థ నాలుగేండ్లుగా వేస్తున్న వాతావరణ అంచనాలు దాదాపుగా వాస్తవరూపం దాలుస్తున్నాయి. గత ఏడాది అక్టోబర్ 18న రుతుపవనాలు తిరోగమనం ఉంటుందని సంస్థ నాలుగునెలల ముందు అంటే జులై 30న వెల్లడించింది. అంచనాకు ఐదురోజులు అటు ఇటుగా 18 నుంచి 21 తేదీల మధ్యలో రుతుపవనాల తిరోగమనం పూర్తయింది. ఈ వర్షాకాలంలో అక్టోబర్ రెండు లేదా మూడోవారంలో రుతుపవనాల తిరోగమనం సమయంలో తుఫాన్ కానీ, అల్పపీడనం కానీ ఏర్పడే అవకాశం ఉన్నదని, అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాల్సిన అవసరముందని సంస్థ తెలంగాణ ప్రతినిధి, వేములవాడ ఎమ్మెల్యే చెన్నమనేని రమేశ్ ఇటీవల వెల్లడించారు.

**నేడు, రేపు ఉరుములు, మెరుపులతో వానలు**

పశ్చిమ అసోం పరిసర ప్రాంతాల్లో సముద్రమట్టానికి 2.1 కిలోమీటర్ల ఎత్తువరకు ఉపరితల ఆవర్తనం కొనసాగుతున్నది. ఉత్తర శ్రీలంక నుంచి ఆగ్నేయ బంగాళాఖాతం వరకు అల్పపీడన ద్రోణి ఏర్పడింది. రాష్ట్రంలో ఆది, సోమవారాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులతోపాటు తేలికపాటి నుంచి ఓ మోస్తరు వానలు కురిసే అవకాశం ఉన్నది. ఉత్తర తెలంగాణ, ఈశాన్య తెలంగాణ జిల్లాల్లో ఒకటి రెండుచోట్ల భారీ వర్షాలు కురువొచ్చు. రాష్ట్రంలో వానల జోరు తగ్గుతుందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారి రాజారావు తెలిపారు.

**24 గంటల్లో గ్రేటర్ హైదరాబాద్‌లో భారీ వాన**

హైదరాబాద్ సిటీబ్యూరో, నమస్తే తెలంగాణ: ఉపరితల ఆవర్తనం ప్రభావంతో రాగల 24 గంటల్లో గ్రేటర్ హైదరాబాద్‌లోని పలుచోట్ల ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నట్టు హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. శనివారం గ్రేటర్‌లో ఎండ తీవ్రత పెరిగింది. ఉదయం నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు గరిష్ఠ ఉష్ణోగ్రత 31.1 డిగ్రీలు, కనిష్ఠ ఉష్ణోగ్రత 23 డిగ్రీల సెల్సియస్, గాలిలో తేమ 65 శాతంగా నమోదైందని అధికారులు తెలిపారు.

## నాలుగు జిల్లాల్లో ఓ మోస్తరు వాన

**నమస్తే తెలంగాణ నెట్‌వర్క్:** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో శనివారం ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, కుమ్రంభీం ఆసిఫాబాద్, నారాయణపేట జిల్లాల్లో ఓ మోస్తరు వర్షం కురిసింది. ఖమ్మం జిల్లా సత్తుపల్లి, పెనుబల్లి, మధిర, ఎర్రుపాలెం, ఏన్కూరు, కొణిజర్ల, వైరాలో భారీ వర్షం కురిసింది. ఖమ్మం నగరంలో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షం కురువగా, ఆయా మండలాల్లో పత్తి, మక్కజొన్న పంటలకు స్వల్ప నష్టం వాటిల్లింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట, అన్నపురెడ్డిపల్లి, సారపాక, పాల్వంచ, బూర్గంపాడు, భద్రాచలం ఏజెన్సీలో జల్లులు పడగా, పత్తి, వరి పంటలకు నష్టం వాటిల్లింది. కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ పట్టణంలో శనివారం రాత్రి ఓ మోస్తరు వర్షం కురిసింది. నారాయణపేట జిల్లా మక్తల్ మండలంలో శుక్రవారం కురిసిన వర్షానికి వందల ఎకరాల్లో వరి పంటకు నష్టం ఏర్పడింది.




నమస్తే తెలంగాణ
జిందగీ
ఆదివారం 27 అక్టోబర్ 2019 WWW. NTNEWS.COM /nt.zindagi



‘పెళ్లిచూపులు’, ‘ఈ నగరానికి ఏమైంది’ చిత్రాలతో సృజనశీలియైన దర్శకుడిగా పేరు తెచ్చుకున్నారు తరుణ్ భాస్కర్. ఓవైపు నిర్దేశకుడిగా సత్తాచాటుతూనే మరోవైపు నటుడిగా రాణిస్తున్నారు. ఆయన కథానాయకుడిగా పరిచయమవుతున్న చిత్రం ‘మీకు మాత్రమే చెప్తా’ నవంబర్ 1న ప్రేక్షకుల ముందుకు రానుంది. షమ్మీర్ సుల్తాన్ దర్శకుడు. ఈ సందర్భంగా తరుణ్‌భాస్కర్ ‘నమస్తే తెలంగాణ’తో ముచ్చటించారు. ఆ విశేషాలివి..

# విలన్ పాత్ర చేయాలనుంది

**దర్శకుడి నుంచి హీరోగా టర్న్ అయ్యారు. ఊహించిన మలుపేనా ఇది?**
హీరో అవుతానని అనుకోలేదు. కాకతాళీయంగా జరిగిపోయింది. నేను దర్శకత్వం వహించిన ‘పెళ్లిచూపులు’ పెద్ద విజయాన్ని సాధిస్తుందని ముందుగా ఊహించలేదు. అలాగే హీరోను అయ్యాను. ఒకే మూసకు పరిమితం కాకుండా ప్రయోగాలతో కూడిన విభిన్నమైన పనులు చేయడం ఇష్టం.

**హీరోగా సినిమా చేయడం ఎలాంటి అనుభూతిని పంచింది?**
హీరోగా నటించడం కంటే దర్శకత్వమే ఉత్తమమని నా అభిప్రాయం. మన మనసులో ఆవిర్భవించిన ఆలోచనను ఆచరణలోకి తీసుకురావడంలో ఉన్న వినోదం, ఉత్సుకత దీనిలో లభించదు.

***భవిష్యత్తులో నటుడిగా ఎలాంటి పాత్రలు చేయాలని అనుకుంటున్నారు?***
*ఎలాంటి పాత్రలోనైనా నటించడానికి సిద్ధమే. ముఖ్యంగా విలన్ పాత్ర చేయాలనుంది. అలాగే సీరియస్ రోల్స్ చేసి నా ప్రతిభను పరీక్షించుకోవాలని ఉంది. బిచ్చగాడి పాత్రలోనైనా నటిస్తా.*

**మీ పాత్ర కోసం మిమ్మల్ని ఎంచుకోవాలనే ఆలోచన విజయ్ దేవరకొండదా? దర్శకుడిదా?**
రాకేష్ అనే పాత్ర కోసం నన్ను తీసుకోవాలనే ఆలోచన దర్శకుడిదే. విజయ్ దేవరకొండ అతడికి చాలా అప్షన్ ఇచ్చారు. ఈ పాత్ర కోసం అన్వేషిస్తూ షమీర్ సుల్తాన్ నా దగ్గరకొచ్చారు. ‘మహానటి’లో నా నటన చూసిన తర్వాత వ్యక్తిగతంగా నన్ను కలిసి మాట్లాడారు. ఆ తర్వాతే క్యారెక్టర్‌కు నేను సరిపోతానని ఎంపిక చేశారు. అయోమయం, ఆందోళనా మనస్తత్వమున్న యువకుడిగా ఈ సినిమాలో కనిపిస్తాను.

**ఈ సినిమాలో మీ పాత్ర ఎలా ఉంటుంది? ఈ సినిమా నేపథ్యమేమిటి?**
ఫోన్ అనేది ప్రతి ఒక్కరికీ పర్సనల్ డైరీలా మారిపోయింది. ప్రైవసీ నెపంతో ఫోన్ ఇతరులకు ఇవ్వం. ప్రైవసీ అనేది పెద్ద ఇష్యూగా మారింది. ఓ యువకుడి జీవితంలో ముఖ్యమైన వేడుక ముందు ఈ ప్రైవసీ సమస్య ఎలాంటి గందరగోళాన్ని సృష్టించిందనేది వినోదాత్మక పంథాలో ఈ సినిమాలో చూపించాం. ఫోన్ కారణంగా ఎలాంటి సమస్యలు ఉత్పన్నమవుతాయనే ఆలోచన సినిమా చూసిన తర్వాత ప్రతి ఒక్కరిలో మొదలవుతుంది. హీరో పాత్ర ఎదుర్కొనే సమస్యలు తమకు రావద్దనే భావన అందరిలో కలుగుతుంది.

**‘పెళ్ళిచూపులు’ సినిమాతో వచ్చిన పేరు, గుర్తింపును తరుణ్ భాస్కర్ సరిగా వాడుకోలేదనే విమర్శలున్నాయి?**
మానసిక ప్రశాంతతకు కంటే విలువైంది ఏదీ లేదని నా అభిప్రాయం. పెద్ద సినిమాలకు దర్శకత్వం వహించే అవకాశం కొందరికి వస్తుంది. కానీ దాని కోసం నచ్చనివాళ్లతో పనిచేయాల్సి ఉంటుంది. డబ్బు కంటే నాకు మానసిక ప్రశాంతతే ముఖ్యం. కుటుంబ మనుగడ కోసం డబ్బు సంపాదించడం అవసరమే. కానీ, మూడు, నాలుగు వందల కోట్లు సంపాదించుకోవాలనే డబ్బు పిచ్చి మాత్రం నాకు లేదు.


**‘పెళ్లిచూపులు’ సినిమాతో విజయ్ దేవరకొండకు హీరోగా మంచి గుర్తింపు వచ్చింది. ఆ కృతజ్ఞతతోనే మిమ్మల్ని హీరోగా పరిచయం చేస్తున్నారని అనుకోవచ్చా?**
మా ఇద్దరి మధ్య బలమైన స్నేహం ఉంది. నేను మంచిగా నటిస్తాను, స్నేహితుణ్ణి కాబట్టే నన్ను ఈ సినిమాలో విజయ్ తీసుకున్నాడని అప్పుడప్పుడు అనిపిస్తుంది. కానీ షమీర్‌సుల్తాన్‌కు విజయ్ దేవరకొండకు ఎలాంటి సంబంధం లేదు. మంచికథతో విజయ్‌ని అతడు వెతుక్కుంటూ వచ్చాడు. ఆ తర్వాత నన్ను హీరోగా తీసుకోవాలని అనుకున్నాడు. అలా నేను హీరోనయ్యానంతే. డబ్బులు పోతాయనే భయం కంటే దర్శకుడిగా నా ఇమేజ్‌కు ఏమైపోతుందనే భయంతోనే విజయ్ ఈ సినిమా విషయంలో ఎక్కువ టెన్షన్‌పడ్డాడు. తరుణ్‌ను ప్రొటెక్ట్ చేయమని ఎప్పుడూ చెబుతుండేవాడు. నా పట్ల విజయ్‌లో సోదరభావం కనిపిస్తుంది. ఆ మాట నాతో ఎప్పుడూ చెప్పలేదు.నా కోసమే ఈ సినిమా చేశాడనేది కనిపిస్తుంది.


**స్వతహాగా మీరు ఓ దర్శకుడు. ఓ సినిమా రూపకల్పనలో దర్శకుడి పనితీరులో మీ జోక్యం ఎంత ఉంది? అవసరమైన సలహాలు సూచనలు ఇచ్చారా?**
తొలి షెడ్యూల్ చిత్రీకరణ సమయంలో దర్శకుడికి సలహాలు ఇవ్వాలనే ఆలోచనలు చాలా ఉండేవి. కానీ ఆ ఈగోను చంపుకోవడం నాకో పెద్ద డెవలప్‌మెంట్‌గా అనిపించింది. పూర్తిగా నటనపై మాత్రమే దృష్టిపెట్టాను. దర్శకుడి పనిలో నేను ఎలాంటి జోక్యం చేసుకోలేదు. సినిమా హిట్టయితే క్రెడిట్ మొత్తం దర్శకుడు షమీర్ సుల్తాన్‌దే. అతడి నుంచి నేను చాలా విషయాల్ని నేర్చుకున్నాను.

**నటనలోని కిక్ మీరు ఎంతవరకు ఆస్వాదించారు?**
నటుడిగా చాలా ఎంజాయ్ చేస్తూ సినిమాను పూర్తిచేశాను. ఆ క్యారెక్టర్‌లో మనల్ని మనం చూసుకోవడం, పాత్రకు పరిపూర్ణంగా న్యాయం చేశామనే భావనలో చాలా సంతృప్తి ఇమిడి ఉంటుంది.

**విజయ్ దేవరకొండ కోసం కొత్త కథలు సిద్ధం చేసే ఆలోచన ఉందా?**
విజయ్ కోసం కొన్ని ఆసక్తికరమైన కథలు సిద్ధం చేస్తున్నాను. సమయం దొరికినప్పుడు వాటి గురించి అతడితో చర్చిస్తుంటాను. విజయ్ కోసమే కాకుండా చాలామంది హీరోలను దృష్టిలో పెట్టుకొని కథలు రాస్తున్నాను. వెంకటేష్‌తో సినిమా చేయనున్నాను. వినూత్నమైన పాయింట్‌తో ఈ సినిమా రూపొందనున్నది. అలాగే నెట్‌ఫ్లిక్స్ కోసం ఓ కథ రాస్తున్నాను.

...సినిమా డెస్క్
సీఎం ప్రవీణ్‌కుమార్











'సరిలేరు నీకెవ్వరు' చిత్రంలో విజయశాంతి

'సైరా' చిత్రం విషయంలో వాణిజ్య సమీకరణాల్ని పట్టించుకోలేదు. నాన్నకు ఈ సినిమా రూపంలో అపురూపమైన బహుమతిని అందించాలనుకున్నా. డబ్బు కంటే ఈ సినిమా ద్వారా వచ్చే కీర్తిప్రతిష్టలు ముఖ్యమనుకున్నా' అని అన్నారు రామ్‌చరణ్. ఆయన నిర్మాతగా వ్యవహరించిన 'సైరా' చిత్రం ఇటీవలే ప్రేక్షకులముందుకొచ్చింది. ఈ సందర్భంగా రామ్‌చరణ్ 'నమస్తే తెలంగాణ'తో ప్రత్యేకంగా సంభాషించారు. ఆయన చెప్పిన సంగతులివి..


రామ్‌చరణ్

# ఆ కీర్తిప్రతిష్ఠలు వెలకట్టలేనివి

**మాలధారణలో కనిపిస్తున్నారు..క్రమం తప్పకుండా ప్రతి ఏడాది ఈ ఆనవాయితీని కొనసాగిస్తున్నారా?**

• వీలును బట్టి ప్రతి ఏడాది రెండుసార్లు మాలధారణ చేస్తాను. మన నిత్యజీవితంలో ఉండే ఒత్తిళ్లు, షూటింగ్‌ల హడావుడి నుంచి ఉపశమనం పొంది ఆధ్యాత్మికంగా ప్రశాంతచిత్తాన్ని సాధించే సాధనంగా మాలధారణను భావిస్తాను. అందుకే క్రమం తప్పకుండా ఈ సంప్రదాయాన్ని పాటిస్తున్నాను.

**సాధారణంగా తమ వారసుల కెరీర్‌పై తండ్రులు శ్రద్ధ తీసుకుంటుంటారు. కానీ మీరు నాన్నగారి సినిమా వ్యవహారాల్లో తీరిక లేకుండా గడుపుతున్నారు?**

• అమితాబ్‌బచ్చన్, నాన్నగారి వంటి లెజెండ్స్‌ను ప్రజలు ఎప్పుడూ మర్చిపోరు. కొన్ని దశాబ్దాలుగా ప్రజలతో భావోద్వేగమైన సంబంధాలు ఉన్న వారు కాబట్టి వృత్తిపరంగా అనుకోకుండా తీసుకున్న విరామం వారి కెరీర్ మీద ఎలాంటి ప్రభావం చూపదు. సీనియర్స్ ఎవరైనా సరే ఒక్కసారి గట్టిగా పిడికిలి బిగిస్తే జూనియర్స్ ఎవరూ పనికిరారు (నవ్వుతూ).

**'సైరా' సినిమా విషయంలో మీరు పెట్టుకున్న అంచనాలన్నీ నిజమయ్యాయని భావిస్తున్నారా?**

• స్వచ్ఛమైన హృదయంతో కథను ఎంతగానో విశ్వసించి ఈ సినిమాను తెరకెక్కించాం. చరిత్రను కళ్లముందుంచే ప్రయత్నం చేశాం. చిరంజీవిగారిని ఆ పాత్రలో ప్రేక్షకులు ఎలా చూడాలనుకుంటున్నారో అదే సంకల్పంతో తెరపై ఆవిష్కరించాం. 'సైరా' విజయం వందశాతం సంతృప్తినిచ్చింది. ఈ విజయాన్ని బిగ్గెస్ట్ అచీవ్‌మెంట్‌గా భావిస్తున్నా. కథల్లో కొత్తదనానికి, నిజాయితీకి పెద్దపీట వేస్తూ సినిమా చేస్తే ప్రేక్షకులు తప్పకుండా ఆదరిస్తారని ఈ ఈ చిత్ర విజయం నిరూపించింది.

**ప్రతి సినిమా విజయానికి కలెక్షన్లే కొలమానం. 'సైరా' విషయంలో మీరు అనుకున్న ఆర్థిక ఫలితాన్ని సాధించాననుకుంటున్నారా?**

• ఇప్పటికే 260కోట్ల వసూళ్లు సాధించింది. ఈ దీపావళి తర్వాత కూడా కలెక్షన్స్ ఉంటాయి. దేశభక్తి అనే ఉద్వేగపూరిత, పవిత్రమైన అంశం చుట్టూ సినిమా కథ నడిపించాం. మరే ఇతర విషయాన్ని పట్టించుకోలేదు. వాణిజ్యపరంగా ఈ సినిమా ఎంతో సంతృప్తినిచ్చింది. అన్నింటికంటే ముఖ్యంగా నాన్నగారు తొలిసారి చేసిన చారిత్రక సినిమా ఇది. నటుడిగా ఆయన కలను సాఫల్యం చేసే ప్రక్రియలో మేమందరం భాగస్వామ్యం కావడం ఎంతో సంతోషాన్నిచ్చింది. ఇక ఈ సినిమా ద్వారా ఆర్జించిన కీర్తిప్రతిష్ఠలు వెలకట్టలేనివిగా భావిస్తున్నా. ఓ కొడుకు తండ్రికి ఇంతకంటే ఏం ఇచ్చినా తక్కువే అనుకుంటున్నా.

**ఇతర భాషల్లో సినిమాకు ఎలాంటి స్పందన లభిస్తున్నది?**

• ఇతర రాష్ర్టాల నుంచి అనుకున్నంత ఫలితం రాబట్టుకోలేకపోయాం. 'సైరా'తో పాటే విడుదలైన 'వార్' సినిమా 22 వరోజు మూడువందలకోట్ల కలెక్షన్స్ సాధించింది. 'సైరా' దాదాపు 270 కోట్ల వసూళ్లు రాబట్టింది. కేవలం నాలుగు రాష్ర్టాల్లోనే మేము ఆ స్థాయిలో కలెక్షన్స్ సాధించాం. 'వార్' ఫక్తు కమర్షియల్ చిత్రం. కానీ 'సైరా' దేశభక్తి ప్రధానంగా తెరకెక్కింది. అలాంటిది వసూళ్ల పరంగా ఆ సినిమాకు చేరువలో ఉండటం బిగ్గెస్ట్ సక్సెస్‌గా భావిస్తున్నా. 'వార్' సినిమా అదే సమయంలో విడుదలకాకుండా ఉంటే 'సైరా' 400కోట్లకుపైగా వసూళ్లు సాధించేది కావొచ్చు. 'బాహుబలి' 'కేజీఎఫ్' మాదిరిగా సోలో రిలీజ్ అయి వుంటే మేము ఇంకా మంచి నంబర్స్ సాధించేవాళ్లం. అయితే ప్రతి సందర్భం మనకు అనుకూలంగా ఉండాలని కోరుకోవడం అత్యాశ అవుతుంది. త్వరలో జపాన్, చైనాలో కూడా 'సైరా'ను విడుదల చేయబోతున్నాం.

**సినిమా రిలీజ్‌కు కొన్ని రోజుల ముందు నిద్రలో ఉలిక్కిపడి లేచేవాణ్ణని ఓ సందర్భంగా చెప్పారు?**

• నిజం చెప్పాలంటే ఆర్థికంగా మా స్థాయికి మించి చేసిన సబ్జెక్ట్ ఇది. 63ఏళ్ల వయసులో నాన్నగారు ఈ సినిమా కోసం ఎంతో శ్రమించారు. కొన్నిసార్లు షూటింగ్స్‌లో 5000 మంది వరకు పాల్గొన్న సందర్భాలున్నాయి. ప్రతిరోజు 600మంది యూనిట్ సభ్యులుండేవారు. జార్జియాలో 3000మందితో కొన్ని సీన్స్ చేశాం. ప్రతిభావంతులైన నటీనటులు, సాంకేతిక బృందంతో సినిమా చేసినా విడుదల ముందుఎక్కడో టెన్షన్ ఉంటుంది. ఫలితం ఎలా ఉంటుందో అని ఆత్రుతగా ఎదురుచూస్తాం.

**ఒక నిర్మాతగా ఈ సినిమా మీకు ఎలాంటి సంతృప్తినిచ్చింది?**

• మా సినిమా లైబ్రరీలో ఇదొక ఉత్తమ చిత్రంగా మిగిలిపోతుంది. నాన్నగారి కెరీర్‌లో ఈ సినిమా ఓ మైలురాయిగా చెప్పవచ్చు. హీరో, దర్శకుడి కంటే సినిమా విషయంలో నిర్మాతకు మరింత బాధ్యత ఉంటుందనే విషయం ఈ సినిమాతో అర్థమైంది.

**అగ్రహీరోల్లో ఒకరు అయివుండి కూడా రెమ్యునరేషన్ విషయంలో మీరు పట్టింపులు లేకుండా ఉంటారని చెబుతుంటారు?**

• నేనెప్పుడు మొత్తం రెమ్యునరేషన్‌ను ఒకేసారి తీసుకోను. సినిమా షూటింగ్ జరిగే నెలల్లో ఓ సాలరీలా రెమ్యునరేషన్ తీసుకుంటా. సాధారణంగా సినిమా రిలీజ్‌కు మూడురోజుల ముందే నిర్మాతకు డబ్బుల విషయంలో ఓ స్పష్టత వస్తుంది. నిర్మాతలు అధిక వడ్డీలకు డబ్బులు తీసుకొని ముందస్తుగా పారితోషికాల్ని చెల్లిస్తుంటారు. ఆ కారణాలతోనే నేను రెమ్యునరేషన్‌ను బల్క్‌గా స్వీకరించను. మరో విషయం ఏమిటంటే నాకు ఇష్టమైన నిర్మాతలతోనే నేను సినిమాలు చేస్తుంటాను. పారిపోయే వాళ్లతో చేయను (నవ్వుతూ). పరస్పరం గౌరవమర్యాదలు ఉన్న నిర్మాతలతో నేను ప్రయాణం సాగిస్తాను.

**నాన్నగారు ఇప్పుడు ఎలాంటి కథల్ని ఎంచుకుంటే బాగుంటుందనుకుంటున్నారు? ఆయన ఇమేజ్‌కు తగిన ఇతివృత్తాల్ని ఎంచుకోవడం కాస్త కష్టమనే భావన ఏమైనా ఉందా?**

• అలాంటిదేమి లేదు. మాలాంటి యంగ్ హీరోల కంటే నాన్నగారి దగ్గరికే ఇప్పుడు కథలు ఎక్కువగా వస్తున్నాయి. అగ్ర దర్శకులందరూ కథలు సిద్ధం చేసుకొని ఎదురుచూస్తున్నారు. మరో నాలుగేళ్లు నాన్న బిజీగా ఉండబోతున్నారు.

**'ఆర్‌ఆర్‌ఆర్' తర్వాత ఏ సినిమా చేయబోతున్నారు?**

• ప్రస్తుతం నా దృష్టంతా 'ఆర్‌ఆర్‌ఆర్' మీదే ఉంది. వందశాతం అంకితభావంతో ఆ సినిమా కోసం కృషి చేస్తున్నా. అది పూర్తయిన తర్వాతే మరో సినిమా గురించి ఆలోచిస్తా.

> • నేను స్నేహానికి ఎక్కువగా ప్రాధాన్యతనిస్తాను. సినిమా వరకే అవసరాన్ని కొనసాగించడం నాకు నచ్చదు. మానవ సంబంధాలు సినిమాను మించి గొప్పవని నా అభిప్రాయం. నా మిత్రబృందంలో ప్రతి ఒక్కరితో కలివిడిగా ఉండే ప్రయత్నం చేస్తాను. అందరి మధ్య వారధిగా వ్యవహరిస్తాను. నాన్నగారి నుంచి నాకు ఈ లక్షణం అలవడింది.



> నాన్నగారు జీవితంలో శిఖరాల్ని చూశారు. ఎవో కొన్ని కలలు మిగిలిపోయి ఉంటాయి. వాటిని 'సైరా' సినిమా ద్వారా మేము నెరవేర్చగలిగాం. ఓ తనయుడిగా నాకు అంతకుమించిన ఆనందం మరోటి లేదు.

## 'ఖైదీ' ఈ దీపావళికి కల్ట్ బ్లాక్‌బస్టర్‌గా నిలిచింది!


రాధామోహన్

'దీపావళి కానుకగా విడుదలైన 'ఖైదీ' చిత్రానికి ప్రేక్షకుల నుంచి చక్కని స్పందన వస్తోంది. ఇలాంటి ఓ విభిన్నమైన చిత్రాన్ని ప్రేక్షకులకు అందించే అవకాశం రావడం ఆనందంగా వుంది' అని తెలిపారు నిర్మాత రాధామోహన్. కార్తీ కథానాయకుడిగా డ్రీమ్ వారియర్ పతాకంపై లోకేష్ కనకరాజ్ దర్శకత్వంలో ఎస్.ఆర్.ప్రకాష్‌బాబు, ఎస్.ఆర్.ప్రభు, తిరుప్పూర్ వివేక్ నిర్మించిన చిత్రానికి ఆయన సమర్పకుడు. ఇటీవల విడుదలైన 'ఖైదీ' చిత్రానికి వస్తున్న స్పందన గురించి ఆయన మాట్లాడుతూ 'బెంగాల్ టైగర్' తర్వాత ప్రేక్షకులు నాకు ఇచ్చిన దీపావళి గిఫ్ట్ ఇది. సినిమాలో హీరోయిన్, పాటలు లేకపోయినా రెండు గంటల ఇరవై నిమిషాలు ప్రేక్షకుల్ని ఎంగేజ్ చేసిన దర్శకుడు కనకరాజ్ అభినందనీయుడు. మౌత్ టాక్‌తో హౌస్‌ఫుల్ కలెక్షన్లతో చిత్రం విజయవంతంగా ప్రదర్శింపబడుతున్నది. ఊహించిన దానికన్నా టాక్ ఎక్స్‌ట్రార్డనరీగా వుంది. మల్టీప్లెక్స్‌ల్లోనూ ప్రేక్షకులు విజిల్స్ వేస్తూ ఎంజాయ్ చేస్తున్నారు. మంచి కంటెంట్‌తో సినిమాలు వస్తే ప్రేక్షకులు తప్పకుండా ఆదరిస్తారని ఈ చిత్రం మరోసారి రుజువు చేసింది. ఇంత గొప్ప చిత్రాన్ని తెలుగు, రాష్ర్టాల్లో విడుదల చేయడం గర్వంగా వుంది. ఇలాంటి మంచి సినిమాలు మా సంస్థలో మరిన్ని అందించడానికి ఈ విజయం మరింత ఎనర్జీని ఇచ్చింది. డిస్ట్రిబ్యూటర్స్ ఫోన్ చేసి అభినందిస్తున్నారు. 'ఖైదీ'ని ప్రేక్షకులు ఈ దీపావళికి మాకు ఇచ్చిన కల్ట్ బ్లాక్‌బస్టర్‌గా భావిస్తున్నాం' అని తెలిపారు.


బిత్తిరి సత్తి, ప్రియ, రసమయి బాలకిషన్, టి.ప్రభాకర్

## లక్ష్యం నెరవేరింది!

'తుపాకి రాముడు' చిత్రానికి విడుదలైన అన్ని కేంద్రాల నుంచి అద్భుతమైన స్పందన లభిస్తున్నది. హృదయాల్ని స్పృశించిన సినిమా తీశారని ప్రశంసిస్తున్నారు' అని అన్నారు ఎమ్మెల్యే రసమయి బాలకిషన్. ఆయన నిర్మాతగా బిత్తిరి సత్తి కథానాయకుడిగా టి. ప్రభాకర్ దర్శకత్వంలో రూపొందించిన 'తుపాకి రాముడు' చిత్రం శుక్రవారం ప్రేక్షకులముందుకొచ్చింది. శనివారం సక్సెస్‌మీట్‌ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రసమయి బాలకిషన్ మాట్లాడుతూ 'గ్రామీణ వాతావరణాన్ని, అక్కడి ప్రేమలను గొప్పగా ఆవిష్కరిస్తూ అంతర్లీనంగా చక్కటి సందేశంతో ఈ చిత్రాన్ని తెరకెక్కించాం. పల్లెటూరి అనుబంధాలు, ఆప్యాయతలకు ప్రతి ఒక్కరూ కనెక్ట్ అవుతున్నారు. థియేటర్లలో ప్రేక్షకులు సినిమాను ఆదరిస్తున్న తీరును చూసి కళ్లలో నీళ్లు తిరిగాయి. ఈ సినిమా విషయంలో మా లక్ష్యం నెరవేరింది' అన్నారు. 'నాది కామెడీ కులం. బ్రహ్మానందంగారు ఫోన్ చేసి నన్ను అభినందించడం గొప్ప ఆనందాన్నిచ్చింది' అని బిత్తిరి సత్తి చెప్పారు. సినిమాలోని సంభాషణలు, పాటలకు అద్భుతమైన స్పందన లభిస్తున్నదని దర్శకుడు టి. ప్రభాకర్ తెలిపారు.

## వర్మ రాజకీయాస్త్రం


'కమ్మరాజ్యంలో కడప రెడ్లు' చిత్రంలో ఓ దృశ్యం

రామ్‌గోపాల్‌వర్మ దర్శకత్వంలో రూపొందుతున్న తాజా చిత్రం 'కమ్మ రాజ్యంలో కడప రెడ్లు'. చిత్రీకరణ పూర్తయింది. ప్రస్తుతం నిర్మాణానంతర కార్యక్రమాలు జరుగుతున్నాయి. నవంబర్ నెలలో విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. 'టైటిల్‌ను బట్టి చూస్తే రెండు సామాజిక వర్గాల మధ్య నడిచే కథ ఇదని అనుకుంటారు. అందులో నిజం లేదు. ఫ్యాక్షనిజం, రౌడీయిజమ్, రాజకీయ నేపథ్యంలో కథ సాగుతుంది. మొత్తం ఏడు పాటలుంటాయి. నేడు ఈ చిత్ర ట్రైలర్‌ను విడుదల చేయబోతున్నాం. త్వరలో విడుదల తేదీని ప్రకటిస్తాం' అన్నారు. అయితే సినిమాకు సంబంధించిన స్టిల్స్‌ను చూస్తే ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో చోటుచేసుకున్న వివాదాస్పద అంశాల్ని స్పృశిస్తూ రామ్‌గోపాల్‌వర్మ ఈ చిత్రాన్ని రూపొందించారని అర్థమవుతున్నది.


రిజ్వాన్, నిక్కి తంబోలి, శ్రీవిష్ణు తదితరులు

## శత్రువుపై మీసం తిప్పితే..

శ్రీవిష్ణు కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం 'తిప్పరా మీసం'. విజయ్‌కృష్ణ ఎల్ దర్శకుడు. రిజ్వాన్ నిర్మాత. నిక్కి తంబోలి కథానాయిక. నవంబర్ 8న ప్రపంచవ్యాప్తంగా విడుదలకానుంది. ఈ సందర్భంగా శనివారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో దర్శకుడు చిత్ర విశేషాలు తెలియజేస్తూ 'ఇటీవల విడుదలైన టీజర్, ట్రైలర్‌కు అద్భుతమైన స్పందన లభిస్తున్నది. సురేష్ బొబ్బిలి కథానుగుణంగా చక్కటి స్వరాలిచ్చారు. శ్రీవిష్ణుని కొత్త పంథాలో ఆవిష్కరించే చిత్రమిది. ఓ యువకుడు జీవన ప్రయాణంలోని భావోద్వేగాలకు దర్పణంలా ఈ సినిమా సాగుతుంది. శత్రువుపై మీసం తిప్పే యువకుడిగా శ్రీవిష్ణు పాత్ర చిత్రణ శక్తివంతంగా ఉంటుంది' అని చెప్పారు. కాన్సెప్ట్ ఓరియెంటెడ్ సినిమా ఇదని హీరో శ్రీవిష్ణు తెలిపారు. నిర్మాత రిజ్వాన్ మాట్లాడుతూ 'సినిమాలో తన పాత్రకు శ్రీవిష్ణు ప్రాణం పోశాడు. దర్శకుడు విజయ్ వినూత్న ఇతివృత్తాన్ని ఎంచుకొని సృజనాత్మకంగా తెరకెక్కించాడు. కొత్తదనాన్ని కోరుకునే ప్రేక్షకుల్ని మెప్పించే చిత్రమిది' అన్నారు. తమ నిర్మాణ సంస్థ తరపున ఫిల్మ్ క్రిటిక్స్ అసోసియేషన్‌కు రెండు లక్షల విరాళం ఇస్తామని సహ నిర్మాత అచ్యుత రామారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో చిత్ర యూనిట్ సభ్యులందరూ పాల్గొన్నారు.

# నిపుణ — విద్య ఉద్యోగ సమాచారం —

దేశవ్యాప్తంగా ఉన్న నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ టెక్నాలజీ (నిఫ్ట్) సంస్థల్లో 2020 విద్యాసంవత్సరానికి డిగ్రీ, పీజీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నోటిఫికేషన్ విడుదలైంది.

### హైదరాబాద్ సీడాక్‌లో

హైదరాబాద్‌లోని సెంటర్ ఫర్ డెవలప్‌మెంట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ కంప్యూటింగ్ (సీడాక్)లో కింది ఖాళీల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **పోస్టులు:** ప్రాజెక్టు మేనేజర్-1, ప్రాజెక్టు ఇంజినీర్-14, ప్రాజెక్టు అసోసియేట్-1 ఖాళీ ఉన్నాయి.
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** నవంబర్ 11
- **వెబ్‌సైట్:** https://cdac.in

### ఐహెచ్‌ఎంహెచ్‌లో

హైదరాబాద్‌లోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్, క్యాటరింగ్ టెక్నాలజీ & అప్లయిడ్ న్యూట్రిషన్ (ఐహెచ్‌ఎంహెచ్)లో లెక్చరర్ పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.


- **పోస్టులు:** లెక్చరర్ కమ్ ఇన్‌స్ట్రక్టర్-1, అసిస్టెంట్ లెక్చరర్ కమ్ అసిస్టెంట్ ఇన్‌స్ట్రక్టర్-3, ఎల్‌డీసీ-2
- **దరఖాస్తు:** వెబ్‌సైట్‌లో
- **చివరితేదీ:** డిసెంబర్ 16
- **వెబ్‌సైట్:** http://ihmhyd.org

### నిఫ్ట్‌లో ప్రవేశాలు

- **ప్రోగ్రామ్స్:** బ్యాచిలర్ డిగ్రీ (బీ.డిజైన్, బీ.ఫ్యాషన్ టెక్నాలజీ), పీజీ ప్రోగ్రాములు (ఎం.డిజైన్, ఎం.ఫ్యాషన్ మేనేజ్‌మెంట్, ఎం.ఫ్యాషన్ టెక్నాలజీ).
- **అర్హతలు:** బ్యాచిలర్ డిగ్రీ ప్రోగ్రాములకు ఇంటర్మీడియట్/ డిప్లొమా ఉత్తీర్ణత, పీజీ ప్రోగ్రాములకు బీ.ఎఫ్‌టెక్/ బీ.టెక్ ఉత్తీర్ణతతోపాటు శాట్, జీమ్యాట్, జీఆర్ఈ స్కోర్.
- **ఎంపిక విధానం:** ప్రవేశ పరీక్ష (క్యాట్, గ్యాట్), సిట్యుయేషన్ టెస్ట్, గ్రూప్ డిస్కషన్, పర్సనల్ ఇంటర్వ్యూ ఆధారంగా.
- **పరీక్షతేదీ:** 2020, జనవరి 19
- **రాష్ట్రంలో పరీక్ష కేంద్రం:** హైదరాబాద్
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **ఫీజు:** ఎస్సీ/ ఎస్టీ/ వికలాంగులకు-రూ.1000/-,
- జనరల్ అభ్యర్థులకు-రూ.2000/-
- **చివరితేదీ:** 2019, డిసెంబర్ 31
- **వెబ్‌సైట్:** https://nift.ac.in

### ఈఎస్ఐలో 98 పోస్టులు

ఎంప్లాయీస్ స్టేట్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఈఎస్ఐసీ) ఫ్యాకల్టీ/రెసిడెంట్ పోస్టుల భర్తీకి ప్రకటన విడుదల చేసింది.




- **పోస్టులు:** ప్రొఫెసర్-11, అసోసియేట్ ప్రొఫెసర్-16, అసిస్టెంట్ ప్రొఫెసర్-11, సీనియర్ రెసిడెంట్ (మెడికల్ కాలేజీ హాస్పిటల్&సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్)-46, సూపర్ స్పెషలిస్ట్ (నాన్ టీచింగ్)-7, స్పెషలిస్ట్ (నాన్ టీచింగ్)-3, జూనియర్ రెసిడెంట్-4 ఖాళీలు ఉన్నాయి.
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** అక్టోబర్ 29
- **వెబ్‌సైట్:** https://www.esic.nic.in

### ఐవోసీఎల్‌లో అప్రెంటిస్

ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఐవోసీఎల్) రిఫైనరీ డివిజన్‌లో అప్రెంటిస్ పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.


- **మొత్తం ఖాళీలు:** 1574
- ట్రేడ్ అప్రెంటిస్
- **విభాగాలవారీగా ఖాళీలు:** అటెండెంట్ ఆపరేటర్-407, ఫిట్టర్-154, బాయిలర్-88, కెమికల్-271, మెకానికల్-164, ఎలక్ట్రికల్-215, ఇన్‌స్ట్రుమెంటేషన్-96, సెక్రటేరియల్ అసిస్టెంట్-75, అకౌంటెంట్-26, డీటీపీ-42, డీటీపీ (స్కిల్డ్ సర్టిఫికెట్)-36.
- **అర్హతలు:** ఇంటర్/డిగ్రీ లేదా డిప్లొమాలో కనీసం 50 శాతం మార్కులతో ఉత్తీర్ణత. సంబంధిత ఐటీఐ ట్రేడ్‌లో ఉత్తీర్ణత.
- **వయస్సు:** అక్టోబర్ 31 నాటికి 18-24 ఏండ్ల మధ్య ఉండాలి.
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** నవంబర్ 15
- **రాతపరీక్ష తేదీ:** నవంబర్ 24
- **వెబ్‌సైట్:** www.iocl.com



దీపావళి సందర్భంగా అసోం రాజధాని గువాహటిలో భారీ దీపాన్ని ఏర్పాటుచేశారు. ఈ దీపం ఎత్తు రెండు అడుగులు. చుట్టుకొలత ఎనిమిది అడుగులు. ఇందులో 200 లీటర్ల నూనెను పోసి శనివారం వెలిగించారు. ఇది ప్రపంచంలోనే అతిపెద్ద దీపాల్లో ఒకటని నిర్వాహకులు తెలిపారు.



దీపావళి సందర్భంగా శనివారం ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్యలో నిర్వహించిన వేడుకల్లో సీఎం యోగి ఆదిత్యనాథ్ పాల్గొన్నారు. శ్రీరాముడు, సీత వేషధారణలో ఉన్న కళాకారులకు నమస్కరించారు.



దీపావళి సందర్భంగా రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లోని మార్కెట్లు కొనుగోలుదారులతో నిండిపోయాయి. బంతిపూలు, గుమ్మడికాయలు, పటాకులు కొనుగోలు చేసేందుకు ప్రజలు రావడంతో కొన్నిచోట్ల ట్రాఫిక్ జాం ఏర్పడింది.



# ఎన్నికలేవైనా టీఆర్‌ఎస్‌దే విజయం

- మున్సిపాలిటీల్లో టీఆర్‌ఎస్ జెండా ఎగురడం ఖాయం
- మీడియాతో నాగర్‌కర్నూల్ ఎంపీ రాములు

**గద్వాల, నమస్తే తెలంగాణ:** రాష్ట్రంలో ఏ ఎన్నికలు వచ్చిన టీఆర్‌ఎస్‌దే విజయమని, వచ్చే పురపాలక ఎన్నికల్లో అన్ని పురపాలక సంఘాలు, కార్పొరేషన్‌లలో టీఆర్‌ఎస్ విజయం సాధిస్తుందని నాగర్‌కర్నూల్ ఎంపీ రాములు ధీమా వ్యక్తం చేశారు. శనివారం జోగుళాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని హరితహోటల్‌లో అలంపూర్ ఎమ్మెల్యే అబ్రహం తోకలిసి మీడియాతో మాట్లాడారు. ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు టీఆర్‌ఎస్ కృషిచేస్తున్నదని చెప్పారు. నాగర్‌కర్నూల్ పార్లమెంట్ పరిధిలో ఉన్న రైల్వే, ఇతర సమస్యలపై పార్లమెంట్‌లో నాలుగుసార్లు మాట్లాడినట్టు చెప్పారు. విద్యలేకపోవడమే దళితుల వెనుకబాటుతనానికి కారణమని చెప్పారు. కాంగ్రెస్, బీజేపీ ప్రభుత్వాలు దళితులను కేవలం ఓటు బ్యాంక్‌గానే చూశాయని.. ఏనాడు వారి సమస్యలను పరిష్కరించలేదని చెప్పారు. టీఆర్‌ఎస్ అధికారంలోకి వచ్చాక ఎస్సీ, ఎస్టీ సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక కమిషన్ ఏర్పాటుచేసి ఎస్సీ,ఎస్టీ కేసుల పురోగతి వేగవంతం చేశాయని చెప్పారు. ఇక నుంచి ప్రతి నెల గ్రామాల్లో సివిల్‌రైట్స్‌డేలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. పెండింగ్ కేసుల పరిష్కారం కోసం ఫాస్ట్‌ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేసి సమస్యలు త్వరిగతిన పరిష్కరించడానికి కృషి చేస్తామని చెప్పారు. దేవరకద్ర, మునీరాబాద్, మాచర్ల రైల్వేలైన్‌లు త్వరితగతిన పూర్తయ్యేలా చూడాలని రైల్వే శాఖ కేంద్రమంత్రిని కోరినట్టు చెప్పారు. జోగుళాంబ గద్వాల జిల్లాలో ఉన్న రెండు రైల్వేస్టేషన్లలో ఉన్న సమస్యలపై కేంద్ర రైల్వేశాఖ మంత్రికి నివేదిక ఇచ్చినట్టు తెలిపారు. గద్వాల, అలంపూర్ మద్యన రైల్వే కోచ్ సెంటర్ ను ఏర్పాటు చేయాలని మంత్రికి సూచించినట్టు చెప్పారు. ఇక్కడ రైల్వే కోచ్ పరిశ్రమ ఏర్పాటైతే నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు లభించే వీలు ఉందన్నారు. జోగుళాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని 1,2 ప్లాట్ ఫాంలను విస్తరిస్తామన్నారు. ఆలంపూర్ జోగుళాంబ హాల్ట్ దగ్గర ఆర్‌యూబీ నిర్మాణం 2020 నాటికి పూర్తి చేస్తామని కేంద్రమంత్రి హామీ ఇచ్చినట్టు తెలిపారు. దీంతో పాటు జోగుళాంబ హాల్ట్ దగ్గర ప్రత్యేక రిజర్వేషన్ కౌంటర్ ఏర్పాటు చేయాలని కోరినట్లు చెప్పారు. ఈ సమావేశంలో ఉమ్మడి పాలమూరు జిల్లా ఎస్సీ, ఎస్టీ ప్రత్యేక పీపీ రఘుపతి,జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖఅధికారి రాములు తదితరులు పాల్గొన్నారు.



శనివారం గద్వాలలో మీడియాతో మాట్లాడుతున్న నాగర్‌కర్నూల్ ఎంపీ రాములు. చిత్రంలో అలంపూర్ ఎమ్మెల్యే అబ్రహం ఉన్నారు.



సంగారెడ్డి ప్రభుత్వ దవాఖాన డయాలసిస్ యూనిట్‌లో చికిత్స పొందుతున్న రోగులు

## కిడ్నీ వ్యాధిగ్రస్థులకు
# సర్కారు చేయూత

- 40 దవాఖానల్లో 268 డయాలసిస్ మిషన్లు
- ఏడాదిలో 28,275 మందికి సేవలు

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** ప్రైవేటు వైద్యశాలల దోపిడీ నుంచి నిరుపేదలకు విముక్తి కల్పించేందుకు సర్కారు దవాఖానల్లో రాష్ట్ర ప్రభుత్వం డయాలసిస్ కేంద్రాలను ఏర్పాటు చేసింది. వేలమంది కిడ్నీ వ్యాధిగ్రస్థులు ఈ కేంద్రాల్లో సేవలు పొందుతున్నరు. మూత్రపిండ సమస్యలున్నవారికి వారానికి రెండు, మూడుసార్లు డయాలసిస్ చేయాల్సి ఉంటుంది. ఇలాంటివారికి ఉమ్మడి ఏపీలో కేవలం ఒకట్రెండు డయాలసిస్ కేంద్రాలు మాత్రమే ఉండేవి. ఇప్పుడా పరిస్థితి లేకుండా బాధితులకు ప్రభుత్వం సమీపంలోని దవాఖానల్లోనే ఉచితంగా డయాలసిస్ సేవలందించి దూరప్రాంతాలకు వెళ్లే అవస్థ నుంచి తప్పిస్తున్నది. ప్రస్తుతం రాష్ట్రంలోని 40 సర్కారు దవాఖానల్లో 268 డయాలసిస్ మిషన్లను ఉన్నాయి. వీటిద్వారా ఏడాదిలో 28,275 మందికి సింగిల్ యూజ్డ్ డయాలసిస్ సేవలందిస్తున్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ ప్రభుత్వం సర్కారు దవానల్లోని డయాలసిస్ కేంద్రాల్లో సింగిల్ యూజ్డ్ డయాలసిస్ యూనిట్లను ఏర్పాటుచేసింది. పీపీపీ పద్ధతిన ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో ఏర్పాటుచేసిన ఈ డయాలసిస్ కేంద్రాలకు అవసరమైన నీరు, విద్యుత్, రూము వంటి వసతులను ప్రభుత్వం కల్పించింది. ఇందుకు అధికమొత్తంలో నిధులు ఖర్చవుతున్నప్పటికీ నాణ్యమైన వైద్యసేవలను అందించేందుకు ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నది. సింగిల్ యూజ్డ్ ఫిల్టర్ పద్ధతి వల్ల రోగులు సురక్షితంగా ఉండగలుగుతారు. వారికి ఎలాంటి ఇన్‌ఫెక్షన్‌లు రావు.

# గొర్రెల వృద్ధిలో తెలంగాణ టాప్

- 2012తో పోలిస్తే ప్రస్తుతం 48.74 శాతం పెరుగుదల
- ప్రస్తుతం రాష్ట్రంలో 191 లక్షల గొర్రెలు



**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** సబ్సిడీ గొర్రెల పంపిణీ పథకంతో రాష్ట్రంలో వాటి సంఖ్య 2012తో పోలిస్తే రికార్డుస్థాయిలో 48.74 శాతం పెరిగింది. కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన 20వ అఖిలభారత పశుగణన నివేదిక ప్రకారం 2012 నాటికి తెలంగాణలో 128 లక్షల గొర్రెలు ఉండగా.. ప్రస్తుతం వాటి సంఖ్య 191 లక్షలకు చేరింది. గొర్రెల సంతతి అభివృద్ధిలో తెలంగాణ దేశంలోనే మొదటిస్థానంలో నిలువడం గర్వకారణమని పశుసంవర్ధకశాఖ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. దేశంలోని అన్ని రాష్ట్రాల్లో 2013 అక్టోబర్ 1 నుంచి 2019 జులై 31 వరకు 20వ అఖిలభారత పశుగణన కార్యక్రమం జరిగింది. తొలిసారి పూర్తిస్థాయి సాంకేతికతతో ఆన్‌లైన్ విధానంలో ఈ గణాంకాలు సేకరించారు. వీటి ప్రకారం 2012 నాటికి తెలంగాణలో 267 లక్షలుగా ఉన్న పశుసంపద 22.21 శాతం పెరిగి 326 లక్షలకు పెరిగింది. గొర్రెల సంఖ్య 128 లక్షల నుంచి 191 లక్షలకు, మేకల సంఖ్య 45.75 లక్షల నుంచి 49.40 లక్షలకు (7.98 శాతం వృద్ధి), బర్రెల సంఖ్య 41.60 లక్షల నుంచి 42.34 లక్షలకు (1.78 శాతం వృద్ధి)చేరింది. అయితే రాష్ట్రంలో ఆవుల సంఖ్య 13.28 శాతం తగ్గి 48.8 లక్షల నుంచి 42.36 లక్షలకు, కోళ్ల సంఖ్య 0.93 శాతం తగ్గి 808 లక్షల నుంచి 800 లక్షలకు చేరింది. రాష్ట్రంలో సబ్సిడీపై పంపిణీచేసిన ప్రతి గొర్రెకు బీమా చేయడంతో ఇప్పటివరకు 59,301 గొర్రెలకు పరిహారం చెల్లించినట్లు రాష్ట్ర పశుసంవర్ధకశాఖ అధికారులు తెలిపారు. వీటిలో చనిపోయిన గొర్రెలు 36,559 ఉన్నాయని, గొర్రెకు బదులుగా గొర్రెను అందించడంతో వాటి సంఖ్య పెరిగిందని వివరించారు.

# డీసీఎం బోల్తా.. ఇద్దరి దుర్మరణం

మృతులు తూర్పుగోదావరి జిల్లావాసులు



నల్లగొండజిల్లా కేతేపల్లి మండల పరిధిలోని చీకటిగూడెం వద్ద బోల్తాపడిన డీసీఎం

**కేతేపల్లి:** నల్లగొండజిల్లా కేతేపల్లి మండల పరిధిలోని చీకటిగూడెం గ్రామశివారు 65వ నెంబరు జాతీయ రహదారిపై డీసీఎం లారీ బోల్తాపడి ఇద్దరు మృతిచెందారు. ఈ ఘటన శనివారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. స్థానిక ఎస్సై బీ రామకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం.. తూర్పుగోదావరి జిల్లా కడియం మండల కేంద్రానికి చెందిన వనుము రాముడు(58), పెదపూడి మండలం వ్యాంద్ర గ్రామానికి చెందిన అంబటి కామేశ్వరరావు(34)లు కూలిపనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. కూలిపనుల్లో భాగంగా కడియం మండలం నుంచి హైదరాబాద్‌కు వెళ్తున్న పూలమొక్కల డీసీఎం లోడ్‌ను దింపేందుకు వీరిద్దరూ శుక్రవారం బయలుదేరారు. డీసీఎం లోపల ఖాళీ స్థలం లేకపోవడంతో ట్రాలీలో పూలమొక్కలపై కూర్చున్నారు. చీకటిగూడెం శివారుకు రాగానే డ్రైవర్ నిద్రమత్తులోకి జారుకోవడంతో వాహనం ఒక్కసారిగా ఎడమవైపు దూసుకుపోయి బోల్తాకొట్టింది. రాముడు, కామేశ్వరరావుపై పూలమొక్కలుపడి ఊపిరాడక అక్కడికక్కడే మృతిచెందారు. వాహనం బోల్తా పడగానే డ్రైవర్ పరారయ్యాడు. సమాచారం తెలుసుకున్న పోలీసులు ప్రమాదస్థలానికి చేరుకొని మృతదేహాలను బయటకుతీశారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం నకిరేకల్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతుడు రాముడికి భార్య, ముగ్గురు కుమార్తెలు, కామేశ్వరరావు భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. మృతుల కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.



దండారి బృందానికి చెక్కు పంపిణీ చేస్తున్న కుమ్రంభీం ఆసిఫాబాద్ జెడ్పీ అధ్యక్షురాలు కోవ లక్ష్మి, ఎమ్మెల్యే ఆత్రం సక్కు, కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు

# దండారికి ప్రత్యేక గుర్తింపు

- ఆసిఫాబాద్ జెడ్పీ చైర్‌పర్సన్ కోవ లక్ష్మి
- శేకుగూడలో దండారి ఉత్సవాలు

**జైనూర్:** రాష్ట్ర ప్రభుత్వం దండారి ఉత్సవాలకు కోటి నిధులు మంజూరు చేసి ప్రత్యేక గుర్తింపునిచ్చిందని కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా పరిషత్ అధ్యక్షురాలు కోవ లక్ష్మి పేర్కొన్నారు. శనివారం కుమ్రంభీంఆసిఫాబాద్ జిల్లా జైనూర్ మండలం శేకుగూడలో జరిగిన వేడుకల్లో ఎమ్మెల్యే ఆత్రం సక్కు, కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతుతో కలిసి పాల్గొని మాట్లాడారు. సంస్కృతి, సంప్రదాయాలు భావితరాలకు చేరేలా చూడాల్సిన బాధ్యత నేటి యువతపై ఉన్నదని చెప్పారు. ప్రభుత్వం ఆదివాసులకు ప్రత్యేక గౌరవం ఇస్తున్నదని, అందులో భాగంగానే దండారీ ఉత్సవాల్లో ప్రతి బృందానికి రూ.10 వేల నిధులు మంజూరు చేసినట్టు చెప్పారు. జైనూర్‌లో డిగ్రీ కళాశాల ఏర్పాటుకు కృషిచేస్తామని హామీ ఇచ్చారు. కలెక్టర్ మాట్లాడుతూ ఇప్పటికే వ్యవసాయ భూములకు పట్టాలిచ్చామని, త్వరలో వివాదాస్పద భూములకు కూడా పట్టాలు అందజేస్తామని తెలిపారు. నీటి నిల్వకోసం లేండిగూడ ప్రాంతంలో ప్రాజెక్టుకోసం సర్వేలు చేయిస్తామని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దండారి ఉత్సవాలకు నిధులు కేటాయించినందుకు ఎమ్మెల్యే సక్కు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం శేకుగూడ, సోనాపూర్ బృందాలకు చెక్కులు పంపిణీచేశారు. అంతకుముందు జడ్పీ అధ్యక్షురాలు, కలెక్టర్, ఎమ్మెల్యేకు గ్రామస్థులు ఘనంగా స్వాగతం పలికి సన్మానించారు.

# కాలిఫోర్నియా అడవిలో కార్చిచ్చు

- నాలుగు వేల ఎకరాల్లో అగ్నికీలలు
- మంటలు ఆర్పేందుకు శ్రమిస్తున్న 1325 మంది ఫైర్‌ఫైటర్స్
- ఎరుపురంగు హెచ్చరిక జెండా ఎగురవేసిన అధికారులు



**లాస్ ఏంజిల్స్, అక్టోబర్ 25:** దక్షిణ కాలిఫోర్నియాలోని అడవిలో కార్చిచ్చు రగులుకున్నది. శుక్రవారం సాయంత్రం పెద్ద ఎత్తున మంటలు చెలరేగడంతో పలు ఇండ్లు ధ్వంసమయ్యాయి. స్థానికులను బలవంతంగా సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. దాదాపు నాలుగు వేల ఎకరాల్లో భారీగా ఎగిసిపడుతున్న మంటలను ఆర్పేందుకు 1,325 మంది అగ్నిమాపక సిబ్బంది శ్రమిస్తున్నారు. గంటకు 105 కిలీమీటర్ల వేగంతో వీస్తున్న గాలులతో అగ్నికీలలు మరింతగా విస్తరిస్తున్నాయి. మంటలను ఆర్పేందుకు హెలీకాప్టర్లు, ఎయిర్ ట్యాంకర్ల ద్వారా నీటిని చల్లుతున్నారు. ఇప్పటివరకు అందిన సమాచారం మేరకు ఆరు ఇండ్లు, పలు వాహనాలు అగ్నికి ఆహుతికాగా, మరిన్ని ఇండ్లకు కూడా మంటలు వ్యాపించే అవకాశాలు ఉన్నాయని లాస్ ఏంజిల్స్ అగ్నిమాపక అధికారులు తెలిపారు. ఈ వారంరోజుల్లో దక్షిణ కాలిఫోర్నియాలో నాలుగు అగ్నిప్రమాదాలు సంభవించాయి. అడవిలో కార్చిచ్చు పరిస్థితి ప్రమాదకరంగా ఉన్నందున అధికారులు ఎరుపురంగు హెచ్చరిక జెండా ఎగురవేసి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు. పెద్ద ఎత్తున మంటలు చెలరేగడంతో పలు ప్రాంతాల్లోని ప్రజలు శ్వాస సమస్యలు ఎదుర్కొన్నారు. పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం కారణంగా ప్రజలు చాలా ఇబ్బందులకు గురయ్యారు. దావానలం కారణంగా విద్యాసంస్థలకు సెలవు ప్రకటించారు. కొన్ని రహదారులను మూసివేయడంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. గత ఏడాది సంభవించిన కార్చిచ్చుకు దాదాపు 86 మంది మృత్యువాత పడ్డారు.

మెక్సికోలో 35 వేల ఎకరాల్లో దావానలం

మెక్సికో వాయవ్య ప్రాంతంలోని బాజా కాలిఫోర్నియా రాష్ట్ర సరిహద్దులో కూడా శుక్రవారం తీవ్రమైన మంటలు చెలరేగాయి. దాదాపు 35వేల ఎకరాల్లో చెలరేగిన మంటల్లో చిక్కుకొని ముగ్గురు ప్రాణాలు కోల్పోగా, 150 ఇండ్లు ధ్వంసమయ్యాయి. టిజువానా సమీపంలో, తీరప్రాంత పట్టణాలైన రోసారిటో, ఎన్సెనాడ మధ్య మంటలు తీవ్రంగా ఉన్నాయి. 1,645 మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు. మంటల నుంచి వెలువడుతున్న పొగ కారణంగా టిజువానా, టెకేట్, రోసారిటో పట్టణాల్లో విద్యాసంస్థలను మూసివేసినట్టు అధికారులు ప్రకటించారు.

## యూపీలో ప్రియుడిపై ప్రియురాలి యాసిడ్ దాడి

**అలీగఢ్, అక్టోబర్ 26:** ఉత్తరప్రదేశ్‌లోని అలీఘడ్ నగరంలో దారుణం జరిగింది. ప్రేమించిన యువకుడు పెండ్లి చేసుకునేందుకు నిరాకరించాడనే కోపంతో ఓ ప్రియురాలు యాసిడ్ దాడి చేసింది. నగరంలోని జీవన్‌గఢ్ ప్రాంతానికి చెందిన ఫైజాద్ స్థానిక యువతి ప్రేమించుకుంటున్నారు. నెల రోజుల నుంచి ఫైజాద్ ఆమెకు దూరంగా ఉంటున్నాడు. దీనిపై ఫైజాద్‌కు యువతి ఫోన్ చేసి పెండ్లి చేసుకొమ్మని అడగ్గా దానికి నిరాకరించాడు. గురువారం ఫైజాద్‌కు యువతి ఫోన్ చేసినప్పటికీ, స్పందన రాలేదు. దీంతో తన ఇంటి దగ్గర దుకాణం ముందు నిల్చున్న ఫైజాద్‌పై యువతి యాసిడ్‌పోసి పరారైంది. గాయపడిన ఫైజాద్‌ను జవహర్‌లాల్ నెహ్రూ మెడికల్ కాలేజీ దవాఖానకు తరలించారు. ఫైజాద్ కండ్లకు గాయాలవడంతో చికిత్స చేస్తున్నారు. యువతిపై ఐపీసీ సెక్షన్ 326 ఏ కింద కేసు నమోదైంది. ఫైజాద్ పెండ్లి చేసుకోవాలని వేధిస్తున్నాడని,ఒప్పుకోకపోతే ఏకాంత సమయంలోని ఫొటోలను సోషల్ మీడియాలో పెడుతానని బెదిరించాడని యువతి ఆరోపించడం గమనార్హం.

# డ్యాష్‌బోర్డుపై పాఠశాలల వివరాలు

- ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌ను రూపొందించిన విద్యాశాఖ
- ఆన్‌లైన్ ద్వారా పర్యవేక్షణకు వీలు

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** ఆధునిక టెక్నాలజీని వినియోగించుకోవడంపై పాఠశాల విద్యాశాఖ దృష్టి సారించింది. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల పనితీరు, విద్యార్థులు, ఉపాధ్యాయుల సమగ్ర సమాచారాన్ని డ్యాష్‌బోర్డు మీదకు తీసుకొచ్చేందుకు ఉన్నతాధికారులు కృషిచేస్తున్నారు. ఎప్పటికప్పుడు పర్యవేక్షించడానికి వీలుగా ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌ను రూపొందించారు. ఇందులో అన్ని ప్రభుత్వ పాఠశాలలు, విద్యార్థులు, ఉపాధ్యాయుల వివరాలు ఆన్‌లైన్ ద్వారా అప్‌లోడ్‌చేసి.. పర్యవేక్షించేందుకు వీలుగా ఈ సాఫ్ట్‌వేర్‌ను ప్రయోగాత్మకంగా వాడుతున్నారు. ఎన్ని ప్రభుత్వ స్కూళ్లు ఉన్నాయి? వాటిలో ఏయే విద్యార్థులు ఏయే తరగతులు చదువుతున్నారు? అనే వివరాలను అప్‌లోడ్ చేశారు. అలాగే ఏయే స్కూళ్లలో ఎంత మంది టీచర్లు ఉన్నారు? వారు బోధించే సబ్జెక్టులు ఏవి? వీరిలో స్కూల్ అసిస్టెంట్లు, ఎస్జీటీలు, భాషా పండితులు, పీఈటీలు, హెడ్‌మాస్టర్ల వివరాలను కూడా అప్‌లోడ్‌చేశారు. టీసీ తీసుకొనిపోతున్న విద్యార్థులు, వారు ఏ స్కూల్‌లో చేరుతున్నది, అలాగే టీచర్ల సర్వీస్ రికార్డులు, సీనియారిటీ జాబితా, తదితరాలను తయారుచేసి భవిష్యత్‌లో బదిలీలు, పదోన్నతులు, సెలవులు వంటి రికార్డులను నిర్వహిస్తారు. తెలంగాణ స్టేట్ ఇన్ఫర్మేషన్ స్కూల్ మేనేజ్‌మెంట్ సిస్టం (టీఎస్ఐఎస్ఎంఎస్) పేరుతో ఈ సాఫ్ట్‌వేర్‌ను www.schooledu.telangana.gov.in వెబ్‌సైట్ ద్వారా కార్యకలాపాలను ప్రయోగాత్మకంగా కొనసాగిస్తున్నామని పాఠశాల విద్యాశాఖ కమిషనర్ టీ విజయ్‌కుమార్ తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఆదేశాల ప్రకారం తాము ఈ మేరకు చర్యలు తీసుకొంటున్నామని, ప్రభుత్వం తుది అమోదం తెలుపగానే పూర్తిస్థాయిలో అమలులోకి తీసుకొస్తామని విజయ్‌కుమార్ పేర్కొన్నారు.



ఎస్సారెస్పీ నుంచి దిగువకు నీటిని వదలడంతో జగిత్యాల జిల్లాలో గోదావరి ఉధృతంగా ప్రవహిస్తున్నది. మల్లాపూర్ మండలం వాల్గొండ, పాతదాంరాజ్‌పల్లి, కొత్తదాంరాజ్‌పల్లి, ఓబులాపూర్ శివారులో ప్రవాహం నిండుగా కనిపిస్తున్నది. బీర్‌పూర్ మండలం కమ్మునూర్, ధర్మపురి మీదుగా పెద్దపల్లి జిల్లాలోని ఎల్లంపల్లి ప్రాజెక్టు దాకా ఉరకలెత్తుతున్నది. ఆయా చోట్ల గోదావరి పరవళ్లను చూసేందుకు సందర్శకుల తాకిడి పెరిగింది. - మల్లాపూర్

# పిల్లలపై ప్రతి రోజు 350 నేరాలు

2017లో నమోదు.. 'క్రై' వెల్లడి

**న్యూఢిల్లీ, అక్టోబర్ 26:** చిన్న పిల్లలపై 2017లో విపరీతమైన నేరాలు జరిగాయని బాలల హక్కుల సంస్థ 'చిల్డ్రన్ రైట్స్ అండ్ యూ' (క్రై) వెల్లడించింది. ఈ ఏడాదిలో ప్రతి రోజు 350 నేరాలు జరిగాయని తెలిపింది. అత్యధిక నేరాలు నమోదైన రాష్ట్రాల్లో ఉత్తరప్రదేశ్ తొలిస్థానంలో ఉందని, తర్వాత స్థానంలో మధ్యప్రదేశ్ నిలిచిందని పేర్కొంది. ఇలాంటి కేసులు 2016లో 1,06,958 నమోదవగా.. 2017 నాటికి ఈ కేసులు 1,29,032కు పెరిగినట్లు వెల్లడించింది. అలాగే 2007-2017 మధ్య చిన్న పిల్లలపై నేరాలు 1.8 శాతం నుంచి 28.9 శాతానికి పెరిగినట్లు నేషనల్ క్రైం రికార్డ్స్ బ్యూరో (ఎన్సీఆర్‌బీ) పేర్కొన్నదని తెలిపింది. 2017 కేసుల్లో 42 శాతం (54,163) పిల్లల కిడ్నాప్‌వని పేర్కొన్నది. ఇలాంటి నేరాల్లో మహారాష్ట్ర తొలిస్థానంలో ఉన్నదని సీఆర్‌వై వెల్లడించింది. ప్రధానంగా పిల్లలపై లైంగికదాడులు/వేధింపుల కేసులు రోజురోజుకు పెరిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేసింది. 2016లో లైంగికదాడుల కేసులు 36,022 నమోదవ్వగా.. 2017 నాటికి 32,608కి పెరిగాయని తెలిపింది.



భద్రాద్రి జిల్లా ఏజెన్సీలో జ్వరాలు ప్రబలకుండా ప్రభుత్వం పటిష్టచర్యలు తీసుకుంటున్నది. వైద్యారోగ్యశాఖ ఆదేశాల మేరకు వైద్యాధికారులు, సిబ్బంది గిరిజన గ్రామాలకు వెళ్లి మరీ వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నారు. వైద్యపరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేస్తున్నారు. శనివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండల పరిధిలోని గుమ్మడవల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది శనివారం మారుమూల గిరిజన గ్రామాలైన చెన్నాపురం, రేగళ్లలో వైద్య సేవలు అందించారు. ఐదు కిలోమీటర్లు కాలిబాటన వెళ్లి, మార్గమధ్యంలో స్థానికుల సాయంతో కంట్లం వాగును దాటి గిరిజన గ్రామాలకు వెళ్లారు. పరిసరాలు పరిశుభ్రతతో పాటు విషజ్వరాలపై గిరిజనులకు అవగాహన కల్పించారు. - అశ్వారావుపేట రూరల్


Anusha Cinema
Posham Matta Reddy Presents
దీపావళి శుభాకాంక్షలతో
నవంబర్ 8 విడుదల
K.B. Krizhna (Balu)
కోనాపురంలో జరిగినకథ
Macha Venkat Reddy Battu Anji Reddy Palle Vinay Kumar
DOP: Srikanth Erupula MUSIC: Satya Kashyap EDITOR: Nadamuri Hari LYRICS: "Premam" Purna Chary
Posham Srinivas Reddy
Bhasker Ads


4:04 pm
RELEASING ON 1st NOV 2019
a VIJAY DEVERAKONDA production
HAPPY DIWALI
మీకు మాత్రమే చెప్తా
my best friend's SECRET
GLOBAL CINEMAS
ADITYA MUSIC
WRITER & DIRECTOR SHAMMEER SULTAN
PRODUCERS VARDHAN DEVERAKONDA & VIJAY DEVERAKONDA


RIZWAN ENTERTAINMENT
KALYAAN DHEV
సూపర్ మచ్చి
HAPPY DIWALI
PULI VASU
RIZWAN THAMAN S KUSHI
SUMMER 2020 RELEASE
ADITYA MUSIC


ASIAN CINEMAS
book my show
Skip the queue.
Book your tickets now!
a VIJAY DEVERAKONDA production
RELEASING ON 1st NOV 2019
మీకు మాత్రమే చెప్తా
ADITYA MUSIC
GLOBAL CINEMAS


MIC MOVIES
sillymonks STUDIOS
ABHISHEK PICTURES
GEORGE REDDY
A MAN OF ACTION
దీపావళి శుభాకాంక్షలు
STORY OF A FORGOTTEN LEADER
A FILM BY JEEVAN REDDY
PRODUCER APPI REDDY ASSOCIATE PRODUCER DAMU REDDY, SUDHAKAR YAKKANTI
CO PRODUCER SANJAY REDDY DOP SUDHAKAR YAKKANTI
SURESH BOBBILI GANDHI NADIKUDIKAR SANJANA SRINIVAS J.PRATHAP KUMAR
VIKAS SEEGU KALISHA K.GANESH - R.K. HARSHAVARDHAN RAMESHWAR GSK MEDIA